# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్








ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 303, | పేజీలు -12 | సోమవారం - 08 - సెప్టెంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


ట్రంప్ దుందుడుకు చర్యలు...

## ఐటీ సంస్థలకు కేంద్రం భరోసా



అమెరికా ఔట్‌సోర్సింగ్‌పై ట్రంప్ విధానాలతో ఐటీ రంగంలో ఆందోళన

రంగంలోకి దిగిన కేంద్రం.. విదేశీ కంపెనీలతో, ప్రభుత్వాలతో చర్చలు

## బీజేపీ ఎంపీల వర్క్‌షాప్‌లో చివరి వరుసలో కూర్చున్న ప్రధాని మోదీ



ప్రభుత్వం చేపట్టిన కీలక జీఎస్టీ సంస్కరణలపై సమావేశం

సాధారణ ఎంపీలా సమావేశానికి హాజరైన ప్రధాని

## జపాన్ ప్రధాని ఇషిబా రాజీనామా

ఇటీవల ఎన్నికల్లో పార్లమెంటు ఎగువసభలో మెజారిటీ కోల్పోయిన అధికార పార్టీ



పార్టీలోని కొన్ని వర్గాల నుంచి తీవ్ర ఒత్తిడి

2024 అక్టోబరులో ప్రధానిగా బాధ్యతల స్వీకరణ




## 15న కామారెడ్డిలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

హైదరాబాద్: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, బీసీ ఓటు బ్యాంకును తమ వైపు తిప్పుకోవడానికి అధికార కాంగ్రెస్ పార్టీ భారీ ప్రణాళిక రచించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ఈ నెల 15న కామారెడ్డిలో 'బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ'ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సభ ద్వారానే స్థానిక ఎన్నికల ప్రచారానికి శంఖారావం పూరించాలని భావిస్తోంది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యలను ముఖ్య అతిథులుగా ఆహ్వానించనున్నారు. లక్ష మందికి పైగా జనసమీకరణ చేసి, ఈ సభను విజయవంతం చేయాలని మిగతా..2లో

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై విజయోత్సవ వేడుక
- హాజరుకానున్న రాహుల్ గాంధీ, ఖర్గే, సీఎం సిద్దరామయ్య
- స్థానిక ఎన్నికలే లక్ష్యంగా బీసీ వర్గాలను ఆకట్టుకునే వ్యూహం
- లక్ష మందికి పైగా జనసమీకరణకు పార్టీ ప్రణాళిక
- గతంలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన చోటే సభ నిర్వహణ




## హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ ఫ్యాక్టరీ.. మందుల మాటున రూ.12 వేల కోట్ల దందా!

- చర్లపల్లి పారిశ్రామిక వాడలో భారీ డ్రగ్స్ తయారీ కేంద్రం గుర్తింపు
- అత్యవసర మందుల మాటున మెఫెడ్రోన్ ఉత్పత్తి చేస్తున్న ఫ్యాక్టరీ
- మహారాష్ట్ర పోలీసులు, ఎన్‌సీబీ అధికారుల సంయుక్త ఆపరేషన్
- బంగ్లాదేశ్ యువతి సహా మొత్తం 12 మంది నిందితుల అరెస్ట్
- మహారాష్ట్రలో చిన్న క్లూతో బయటపడిన దేశవ్యాప్త నెట్‌వర్క్

## గురుకులాలను నరక కూపాలుగా మార్చారు

- రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్
- కాంగ్రెస్ పాలనలో గురుకులాల పరిస్థితి దయనీయం అంటూ హరీశ్ రావు ఫైర్
- సీఎం రేవంత్ రెడ్డి హామీలు నీటిమూటలయ్యాయని విమర్శ
- కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శమని వ్యాఖ్య
- సిబ్బంది జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్



హైదరాబాద్: రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల పరిస్థితిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గురుకులాలు నరక కూపాలుగా మారాయని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్, మిగతా..2లో

## ఒవైసీకి థాంక్స్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి

- పరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం మద్దతు
- మద్దతు ప్రకటించిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ
- ఒవైసీకి ఫోన్ చేసి మద్దతు కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సోషల్ మీడియా వేదికగా ఒవైసీకి ధన్యవాదాలు తెలిపిన సీఎం
- ఇంకా ఏ నిర్ణయం తీసుకోని బీఆర్ఎస్ పార్టీ

హైదరాబాద్: ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇండియా కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదివారం ప్రకటించారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఫోన్ చేసి చేసిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ పరిణామంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఒవైసీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. "జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారికి మిగతా..2లో



## ఏసీ గదుల్లో కూర్చొని అమరావతిపై కొందరి దుష్ప్రచారం

- "అమరావతి మునిగిపోయిందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు
- అబద్ధాలు మాట్లాడితే ప్రజలే ఛీకొడతారు.

పనుల పురోగతిపై సీఆర్‌డీఏ ఇంజినీర్లు,

- గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో భేటీ

## నిండుకుండలా నాగార్జునసాగర్ జలాశయం.. 14 గేట్లు ఎత్తి నీటి విడుదల



హైదరాబాద్: నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను మరోసారి తెరిచారు. 14 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో 1,67,702 క్యూసెక్కులు వస్తుండగా, అంతే మొత్తంలో ఔట్‌ఫ్లోగా వదులుతున్నారు. కుడి కాల్వకు 9,500 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 8,454 క్యూసెక్కులు, పవర్‌హౌస్‌కు 33,942 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 589.80 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 311.44 టీఎంసీలుగా నమోదైంది.




## 12 ఏళ్ల తర్వాత మళ్లీ ఎగ్జిబిషన్ ఆరంభం

విజయవాడ ఉత్సవ్!

దసరా సందర్భంగా 22 నుంచి వేడుకలు

సినీ, సంగీత, సాంస్కృతిక, క్రీడోత్సవాలు

పెద్దఎత్తున వేడుకలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు

## ఇదేనా పాలనంటే?..

## చంద్రబాబు సర్కార్‌పై బొత్స ఫైర్

కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసింది

మెడికల్ కాలేజీలను చంద్రబాబు సర్కార్ ప్రైవేట్‌పరం చేయడం దుర్మార్గం

మెడికల్ సీట్లు వద్దని కేంద్రానికి చంద్రబాబు లేఖ రాయడం దురదృష్టకరం



విశాఖపట్నం: కూటమి ప్రభుత్వ పాలనపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శనాస్త్రాలు సంధించారు. మెడికల్ కాలేజీలను చంద్రబాబు సర్కార్ ప్రైవేట్‌పరం చేయడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. వైఎస్ జగన్ హయాంలో కోవిడ్ సమయంలో కూడా రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. మెడికల్ సీట్లు వద్దని కేంద్రానికి చంద్రబాబు లేఖ రాయడం దురదృష్టకరమంటూ బొత్స దుయ్యబట్టారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం దివంగత మహానేత వైఎస్సార్ ఆరోగ్యశ్రీని తీసుకొచ్చారని.. కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసిందంటూ బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలను వైఎస్సార్‌పీ ప్రభుత్వం చెల్లించిందని ఆయన గుర్తు చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆలోచనను చంద్రబాబు సర్కార్ విరమించుకోవాలన్నారు. మిగతా..2లో

## సమాజానికి సంపద సృష్టించి సేవలందించండి ..

యువ పారిశ్రామిక వేత్తలతో ఏపీ సీఎం చంద్రబాబు మాటా మంతి

- అంతర్జాతీయ బ్రాండ్‌గా మన ఉత్పత్తులు తయారు కావాలన్న సీఎం చంద్రబాబు
- ఏ పరిశ్రమకైనా.. వ్యాపారానికైనా విశ్వసనీయతే ముఖ్యమన్న చంద్రబాబు
- సమీప భవిష్యత్తులో అమరావతి-హైదరాబాద్-బెంగుళూరు- చెన్నై అతిపెద్ద కారిడార్‌గా మారుతుందన్న సీఎం చంద్రబాబు
- యువ పారిశ్రామిక వేత్తలు కొత్త రంగాల్లోకి అడుగుపెట్టి సత్తా చాటాలని పిలుపు



అమరావతి: పరిశ్రమల ద్వారా సంపద సృష్టించి సమాజానికి సేవలందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువ పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. భారత్‌లోని ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సూచించారు. నిన్న తన క్యాంపు కార్యాలయంలో ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆర్గనైజేషన్‌కు చెందిన యువ పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం స్పష్టం చేశారు. అగ్రి ప్రాసెసింగ్, పర్యాటకం, డిఫెన్స్, స్పేస్, ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్ ఇలా వేర్వేరు రంగాల్లో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. విశాఖ-చెన్నై మధ్య నాలుగు లేన్ల రైల్వే లైన్ ప్రాజెక్టుతో ఈ ప్రాంత పరిస్థితి పూర్తిగా మారుతుందని అన్నారు. సమీప భవిష్యత్తులో అమరావతి-హైదరాబాద్-బెంగళూరు-చెన్నై అతిపెద్ద కారిడార్‌గా మారుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఏపీలో గ్రీన్ ఎనర్జీ ట్రాన్స్‌మిషన్ కారిడార్ ఏర్పాటు కానుందని, అలాగే విశాఖలో గూగుల్ సంస్థ అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని సీఎం తెలిపారు. వివిధ రంగాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు వీలుగా మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్టు తెలిపారు. మిగతా..2లో

# బీజేపీ ఎంపీల వర్క్‌షాప్‌లో చివరి వరుసలో కూర్చున్న ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నిరాడంబరతను మరోసారి చాటుకున్నారు. పార్లమెంట్ ప్రాంగణంలోని జీఎంసీ బాలయోగి ఆడిటోరియంలో జరిగిన బీజేపీ వర్క్‌షాప్‌లో ఆయన తోటి పార్లమెంట్ సభ్యులతో పాటు చివరి వరుసలో కూర్చొని అందరినీ ఆశ్చర్యపరిచారు. దేశంలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో ప్రభుత్వం చేపట్టిన కీలక సంస్కరణలపై జరిగిన ఈ సమావేశంలో ఆయన ఒక సాధారణ ఎంపీలా పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో జీఎస్టీ సంస్కరణలకు మద్దతుగా బీజేపీ ఎంపీలందరూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు. సెప్టెంబర్ 3న జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాలతో దేశ పరోక్ష పన్నుల విధానంలో సరికొత్త శకం మొదలైంది. ఈ మార్పుల ప్రకారం, దేశవ్యాప్తంగా ఇకపై 5 శాతం, 18 శాతం అనే రెండు ప్రధాన పన్ను శ్లాబులు మాత్రమే ఉంటాయి. అయితే, సిన్ గూడ్స్ (హానికర ఉత్పత్తులు)పై 40 శాతం అధిక పన్ను వర్తిస్తుంది. ఈ సంస్కరణల ఫలితంగా పలు నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి. కిరాణా సరుకులు, బట్టలు, పాదరక్షలు, ఎరువులు, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తులు వంటివి చౌకగా లభించనున్నాయి. గతంలో 12 శాతం, 28 శాతం పన్ను శ్లాబుల్లో ఉన్న అనేక వస్తువులను ఈ రెండు కొత్త శ్లాబుల్లోకి మార్చడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని అధికారులు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ, మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ కింద ఉపశమనం కల్పిస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. ఆ హామీకి అనుగుణంగానే ఈ సంస్కరణలు చేపట్టినట్టు తెలుస్తోంది. ఈ మార్పుల వల్ల ప్రజల చేతిలో డబ్బు మిగిలి, కొనుగోలు శక్తి పెరుగుతుందని, తద్వారా వినియోగం పెరిగి దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

### ట్రంప్ దుందుడుకు చర్యలు...

# ఐటీ సంస్థలకు కేంద్రం భరోసా

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఔట్‌సోర్సింగ్‌పై కఠిన వైఖరి అవలంబించవచ్చనే భయాలు పెరుగుతున్న నేపథ్యంలో భారత్ కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సుమారు 300 బిలియన్ డాలర్ల విలువైన దేశీయ టెక్నాలజీ పరిశ్రమను, దానిపై ఆధారపడిన లక్షలాది ఉద్యోగాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం పక్కా వ్యూహంతో ముందుకు వెళుతున్నట్లు కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. ఐటీ ఉద్యోగుల భవిష్యత్తుకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా చూసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన భరోసా ఇచ్చారు. అమెరికాలోని ట్రంప్ మద్దతుదారులు 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ ' నినాదంతో అవుట్‌సోర్సింగ్‌కు వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు. దీనిపై ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్విని వైష్ణవ్ స్పందించారు. "భారత్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు), భారీ సేవా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బహుళజాతి సంస్థలతో మేం నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. అదే సమయంలో అమెరికా, యూరప్, జపాన్, ఆగ్నేయాసియా దేశాల ప్రభుత్వాలతోనూ చర్చిస్తున్నాం. అత్యున్నత నాణ్యతతో కూడిన ఉపాధిని అందిస్తున్న ఈ కీలక పరిశ్రమ చెక్కుచెదరకుండా, మరింత వృద్ధి చెందేలా చూడటమే మా లక్ష్యం" అని ఆయన వివరించారు. ఇటీవల, ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో చేసిన వ్యాఖ్యలు ఈ ఆందోళనలకు మరింత ఆజ్యం పోశాయి. విదేశీ రిమోట్ వర్కర్లపై టారిఫ్‌లు (పన్నులు) విధించాలని, అమెరికాకు రిమోట్‌గా సేవలు అందించే దేశాలు కూడా వస్తువుల మాదిరిగానే పన్నులు చెల్లించాలని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఇది నేరుగా భారతదేశ విదేశీ మారకద్రవ్య ఆర్జనపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. భారత ఐటీ సేవల రంగంలో ప్రస్తుతం 56 లక్షల మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. దేశ ఎగుమతి ఆదాయంలో ఈ రంగం వాటా చాలా కీలకం. అయితే, కేవలం సేవల ఎగుమతులపైనే ఆధారపడకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను కూడా బలోపేతం చేస్తోందని మంత్రి వైష్ణవ్ తెలిపారు. "దేశీయంగా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాన్ని శక్తిమంతం చేస్తున్నాం. స్మార్ట్‌ఫోన్ల తయారీలో మన వాటా గణనీయంగా పెరిగింది. ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించిన అన్ని పరికరాలను ఒక్కొక్కటిగా దేశంలోనే తయారు చేసేలా సరఫరా గొలుసును స్థానికీకరిస్తున్నాం" అని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న ఐటీ ఉద్యోగాలను కాపాడుకుంటూనే, దేశంలోని నైపుణ్యం కలిగిన యువతకు తయారీ రంగంలో కొత్త అవకాశాలు సృష్టించడమే తమ ద్వంద్వ వ్యూహమని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ ఐటీ పరిశ్రమల సంస్థ నాస్కామ్ అంచనాల ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరంలో భారత టెక్నాలజీ రంగం 5.1 శాతం వృద్ధితో 282.6 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించనుంది. 2026 ఆర్థిక సంవత్సరం నాటికి ఇది 300 బిలియన్ డాలర్ల మైలురాయిని దాటుతుందని అంచనా. ఈ రంగంలో కొత్తగా 1,26,000 ఉద్యోగాలు కూడా రానున్నాయని నాస్కామ్ తన నివేదికలో పేర్కొంది.

# హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ ఫ్యాక్టరీ.. మందుల మాటున రూ.12 వేల కోట్ల దందా!

హైదరాబాద్: నగర శివారులోని చర్లపల్లి పారిశ్రామికవాడ కేంద్రంగా నడుస్తున్న వేల కోట్ల రూపాయల విలువైన భారీ డ్రగ్స్ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. అత్యవసర మందుల తయారీ ముసుగులో ప్రమాదకరమైన మెఫెడ్రోన్ (మ్యావ్ మ్యావ్) అనే మత్తుమందును రహస్యంగా ఉత్పత్తి చేస్తున్న ఓ ఫ్యాక్టరీపై మహారాష్ట్ర పోలీసులు, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) అధికారులు సంయుక్తంగా దాడి చేసి ఒక బంగ్లాదేశ్ యువతి సహా మొత్తం 12 మందిని అరెస్ట్ చేశారు. ఈ భారీ నెట్‌వర్క్‌కు సంబంధించిన మూలాలు మహారాష్ట్రలో బయటపడ్డాయి. గత నెల 8వ తేదీన కాశీమీరా ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న బంగ్లాదేశ్‌కు చెందిన ఫాతిమా మురాద్ షేక్ అనే 23 ఏళ్ల యువతిని పోలీసులు అరెస్ట్ చేయడంతో ఈ దందా వెలుగులోకి వచ్చింది. ఆమె వద్ద నుంచి 105 గ్రాముల మెఫెడ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఫాతిమాను విచారించగా రెహ్మాన్ షేక్ అనే వ్యక్తి డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు తేలింది. అతడిని అరెస్ట్ చేయడంతో ఇది దేశవ్యాప్త నెట్‌వర్క్ అని గుర్తించిన మహారాష్ట్ర పోలీసులు 'డెకాయ్ ఆపరేషన్' ప్రారంభించారు. నిందితుల ముఠాలోకి తమ సిబ్బందిని ప్రవేశపెట్టి మహారాష్ట్ర వ్యాప్తంగా 60 ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో పలువురు కీలక నిందితులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి కూడా మెఫెడ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దర్యాప్తులోనే డ్రగ్స్ తయారీ కేంద్రం హైదరాబాద్‌లోని చర్లపల్లిలో ఉన్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో శుక్రవారం స్థానిక నవోదయ కాలనీలోని 'వాగ్దేవి ల్యాబ్స్' అనే కంపెనీపై ఎన్‌సీబీ అధికారులతో కలిసి మెరుపుదాడి చేశారు. కంపెనీ యజమాని, ఐటీ నిపుణుడైన శ్రీనివాస్ విజయ్ ఒలేటితో పాటు తానాజీ పండరీనాథ్ పట్వారీని అరెస్ట్ చేశారు. ఫ్యాక్టరీలో డ్రగ్స్ తయారీకి వినియోగిస్తున్న అత్యాధునిక యంత్ర పరికరాలను గుర్తించారు. ఈ కేసులో మొత్తం 12 మందిని అరెస్ట్ చేసినట్లు మీరా భయాందర్-వసాయి విరార్ (ఎంబీవీవీ) పోలీసులు ఓ ప్రకటనలో తెలిపారు. చర్లపల్లి ఫ్యాక్టరీలో లభించిన ముడిసరుకుతో సుమారు రూ.12 వేల కోట్ల విలువైన డ్రగ్స్‌ను తయారు చేసే అవకాశం ఉందని సమాచారం.

# 9న పంజాబ్‌కు ప్రధాని మోదీ.. వరద ప్రభావిత ప్రాంతాల సందర్శన

చండీగఢ్: పంజాబ్‌ను ఇటీవల వరదలు చుట్టుముట్టాయి. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 9న ప్రధాని నరేంద్ర మోదీ పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌ను సందర్శించి, వరద పరిస్థితిని, సహాయక చర్యలను సమీక్షించనున్నారు. ఈ పర్యటనలో ఆయన వరద బాధితులతో, రైతులతో నేరుగా మాట్లాడతారని బీజేపీ పంజాబ్ యూనిట్ 'ఎక్స్' (ట్విట్టర్)లో తెలిపింది.



ప్రధాని మోదీ గురుదాస్‌పూర్ పర్యటన 'ఎక్స్' పోస్ట్‌లో బీజేపీ.. 'ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబర్ 9న పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌కు వస్తున్నారు. వరద బాధిత రైతులతో ఆయన నేరుగా సమావేశమై వారి కష్టసుఖాలను తెలుసుకుంటారు. వారికి సహాయం చేయడానికి సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటారు' అని పేర్కొంది. ఈ పర్యటన ద్వారా బీజేపీ ప్రభుత్వం పంజాబ్ ప్రజలకు అండగా ఉంటుందని, ఈ క్లిష్ట సమయంలో సహాయాన్ని అందిస్తుందని పోస్ట్‌లో వివరించారు.

**పంజాబ్‌లో వరదలు**

ప్రభుత్వ వర్షాల సమాచారం ప్రకారం ఇటీవల ఉత్తర భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో 500 మందికి పైగా జనం ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిస్థితిని సమీక్షించేందుకు ప్రధాని మోదీ పంజాబ్‌తో పాటు జమ్ముకశ్మీర్, గుజరాత్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ ఉత్తరాఖండ్‌లను సందర్శించనున్నారు. పంజాబ్‌లోని 23 జిల్లాల్లో సుమారు 1,650 గ్రామాలు నీట మునిగాయి. దాదాపు 1.75 లక్షల ఎకరాల వ్యవసాయ భూములు, ముఖ్యంగా వరి పంట దెబ్బతింది. బియాస్, సట్లెజ్, రావి, ఘగ్గర్ నదులు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. భాక్రా, పాంగ్, రంజిత్ సాగర్ వంటి ప్రధాన ఆనకట్టల నుంచి నీటిని నియంత్రించి విడుదల చేయడం వల్ల సంక్షోభం మరింత తీవ్రమైంది. గురుదాస్‌పూర్ జిల్లాలో అత్యధికంగా 1.45 లక్షల మంది ప్రజలు వరదలకు ప్రభావితమయ్యారు. అలాగే అమృత్‌సర్, ఫిరోజ్‌పూర్, ఫాజిల్కా జిల్లాలు కూడా ప్రభావితమయ్యాయి. పంజాబ్‌లో ఇప్పటివరకు 37 మంది మరణించగా, ముగ్గురు గల్లంతయ్యారు. సైన్యం, వైమానిక దళం, బీఎస్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ దళాలు సహాయక చర్యలను వేగవంతం చేశాయి. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, సెప్టెంబర్ 7 వరకు అన్ని విద్యా సంస్థలను మూసివేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. గత కొన్ని రోజులుగా పంజాబ్‌లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వేలాది ఇళ్లలోకి నీరు చేరింది. రవాణా వ్యవస్థను స్తంభింపజేసింది. గత నెల రోజులుగా సంభవిస్తున్న వరదల కారణంగా 46 మంది ప్రాణాలు కోల్పోయారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం ఈరోజు (ఆదివారం), రాబోయే రెండు రోజులలో పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# సమాజానికి సంపద సృష్టించి సేవలందించండి ..

మొదటి పేజి తరువాయి

ప్రతీ జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో క్రీడలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అలాగే పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం ఉన్న యువతను తయారు చేసేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 33 శాతం పచ్చదనాన్ని 50 శాతానికి పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆయా దేశాల పేర్లను సూచించేలా పార్కులతో సుందరీకరణ చేపడుతున్నట్టు వెల్లడించారు.

ఆంధ్రాప్రెన్యూర్స్ పేరు నిలబెట్టండి

యువ పారిశ్రామికవేత్తలు కొత్త రంగాల్లోకి అడుగుపెట్టి సత్తా చాటాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రస్తుతం నడుపుతున్న సంస్థలను మరింత వృద్ధిలోకి తేవాలని.. ఆంధ్రా ప్రెన్యూర్స్ అనే పేరు నిలబెట్టాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రభుత్వం రూపొందిస్తున్న పాలసీలను వినియోగించుకుని అంతర్జాతీయ స్థాయికి తమ సంస్థలను తీసుకెళ్లాలని సీఎం అన్నారు. ఏ పరిశ్రమకైనా, వ్యాపారానికైనా విశ్వసనీయతే ముఖ్యమని దానిని నిలబెట్టుకునేందుకు నిరంతరం శ్రమించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047కు అనుగుణంగా రాష్ట్రంలో పారిశ్రామిక ఎకో సిస్టంను కూడా సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ భరత్‌తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన యువ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# ఇదేనా పాలనంటే?.. చంద్రబాబు సర్కార్‌పై బొత్స ఫైర్

మొదటి పేజి తరువాయి

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆలోచనను చంద్రబాబు సర్కార్ విరమించుకోవాలన్నారు. మెడికల్ కాలేజీలప్రైవేటీకరణను వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోందని బొత్స అన్నారు. కూటమి పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టీడీపీ బెదిరింపులకు వైఎస్సార్‌సీపీ భయపడదు. కూటమి పాలనలో పంటల సాగు తగ్గిపోయింది. వైఎస్సార్‌సీపీ హయాంలో ఎప్పుడూ యూరియా సమస్య రాలేదు. కూటమి పాలనలో యూరియా కోసం రైతులు అవస్థలుపడుతున్నారు" అని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. "దోపిడీ కోసం ప్రభుత్వ వైద్యాన్ని ప్రైవేటు వారికి కట్టబెట్టడం దుర్మార్గం. చంద్రబాబు ఎప్పుడూ ప్రైవేట్ మనిషే.. గతంలో కూడా ఇలాంటి నిర్ణయాలు చేశారు. కట్టిన కాలేజీలను కూడా ప్రైవేట్‌కు ఇవ్వడం.. మెడికల్ సీట్లు తిరస్కరించిన ప్రభుత్వం ఇదే. పేద ప్రజల కోసం కార్పొరేట్ వైద్యం ఉండాలని ఆరోగ్యశ్రీ తీసుకొచ్చిన మహానుభావుడు వైఎస్సార్.. ఈ ప్రభుత్వం వచ్చాక ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. చంద్రబాబు ప్రభుత్వంలో మాటలు తప్ప చేతలు లేవు. నిధులు విడుదల చేయకపోవడంతో నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో పేద వాడికి వైద్యం అందడం లేదు. రూ. 2 లక్షల కోట్లు అప్పు చేశారు. అందులో రూ. 6 వేల కోట్లు ప్రజా ఆరోగ్యానికి వెచ్చించలేరా?. యూరియా సమస్య కోసం మాట్లాడుతుంటే చంద్రబాబు బెదిరిస్తున్నారు. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. యూరియా సమస్య ఎందుకు వచ్చిందని సీఎం ఆలోచన చేయాలి. అది మానేసి తిరిగి అడిగిన వారిపై చర్యలు తీసుంటారట. ఎవరి మీద చర్యలు తీసుకుంటావ్? మంత్రులు వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు. యూరియా కోసం లైన్‌లో నిలబడితే బఫే భోజనంతో పోల్చుతున్నారు. మీ మాటలు ప్రజలు గమనిస్తున్నారు. యూరియా సమస్యకు పరిష్కారం చూపించండి. 9న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆర్డీఓ కార్యాలయాల వద్ద నిరసన తెలిపి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించాం. ఇప్పటికే నెల రోజులుగా సమస్య చూస్తున్నాం. యూరియా వినియోగం, డిమాండ్, అందుబాటులో ఉన్న లెక్కలపై స్పష్టత ఇవ్వండి. రైతులకు భరోసా ఇవ్వండి. అది మానేసి ఎదురుదాడి చేయడం ఏంటి..? అడిగితే జైల్లో పెడతాం అంటున్నారు.. రేపనే రోజు ఉండదా..?. తప్పు చేసిన వారిని క్షమించాల్సిన పనిలేదు. రుషికొండ భవనాల్లో నిజంగా పెచ్చులు ఊడిపోతే కాంట్రాక్టర్ మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు. రుషికొండ కాంట్రాక్టర్‌కు డబ్బులు ఎవరు ఇచ్చారు?. సంపద సృష్టి అంటే మెడికల్ కాలేజీలు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడమా..?. ఏ కాలేజీ ఎవరికీ ఇవ్వాలని అనుకున్నారో పేర్లతో సహా త్వరలో చెప్తా. దేశంలోని బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎక్కడైనా యూరియా సమస్య ఉందా?. ఇక్కడే ఎందుకు వస్తుంది..?. ఏపీలో కూడా బీజేపీ భాగస్వామ్య ప్రభుత్వమే కదా ఇక్కడి ప్రజలు ఏం పాపం చేశారు. ఎందుకు యూరియా అందుబాటులో లేదు.. ..స్టీల్ ప్లాంట్‌పై ప్రభుత్వం నిర్వాకం వలన పోరాటం తప్పడం లేదు. ప్లాంట్ రక్షణ కోసం గత్యంతరం లేక ప్రజా సంఘాలతో పోరాటం చేస్తున్నాం. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేదని ప్రధాని, లేదా ఉక్కు మంత్రితో చెప్పించండి. మీకు జై కొడతాం.. పార్లమెంట్‌లో అయినా చెప్పించండి. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ అందరి సమస్య. ఈనెల 12న రౌండ్ టేబుల్ సమావేశం పెట్టారు.. నేను వెళ్తున్నా.. టీడీపీ వాళ్ళు అక్కడికి వచ్చి ప్రైవేటీకరణ జరగదని చెప్పాలి. ప్రభుత్వ నియంత నిర్ణయాలపై శాసన మండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తా" అని బొత్స చెప్పారు.

అశోక్ గజపతి వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ..

రుషికొండ భవనాలపై అశోక్ గజపతి వ్యాఖ్యలకు బొత్స కౌంటర్ ఇస్తూ.. రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్ చేయాలని అన్నారంటే.. అశోక్ గజపతి రాజు మానసిక పరిస్థితి ఏమిటో అర్థమవుతుందన్నారు. అలాంటి వాళ్లను మెంటల్ హాస్పటల్ లో పెట్టాలన్న బొత్స.. ఆయనకు అహంకారం పుట్టుకతో వచ్చిందన్నారు.

### స్థానిక సమరమే లక్ష్యం..

# 15న కామారెడ్డిలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

మొదటి పేజి తరువాయి

లక్ష మందికి పైగా జనసమీకరణ చేసి, ఈ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సభా నిర్వహణ ఏర్పాట్లపై చర్చించేందుకు శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నివాసంలో ముఖ్య నేతలు సమావేశమయ్యారు. ఈ భేటీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క పాల్గొని జన సమీకరణ, సభా ఏర్పాట్లపై చర్చించారు. దీనికి కొనసాగింపుగా ఆదివారం కామారెడ్డి పట్టణంలో మరో ముఖ్యమైన సన్నాహక సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు సమీపంలోని కరీంనగర్, మెదక్, సిద్దిపేట జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొంటారు. అనంతరం పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించనున్నారు.

కామారెడ్డి వేదికనే ఎందుకు ఎంచుకున్నారంటే?

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కామారెడ్డి నుంచి రేవంత్ రెడ్డి పోటీ చేశారు. ఆ సమయంలో కామారెడ్డిలో జరిగిన కాంగ్రెస్ సభలోనే కర్ణాటక సీఎం సిద్ధరామయ్య 'బీసీ డిక్లరేషన్' ప్రకటించారు. అధికారంలోకి వస్తే కులగణన చేపట్టి, బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. ఆ హామీకి అనుగుణంగానే, రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదానికి పంపింది. ఏ వేదికపై అయితే హామీ ఇచ్చారో, అదే వేదికపై నుంచి విజయోత్సవ సభ జరపడం ద్వారా బీసీ వర్గాలకు బలమైన సందేశం పంపవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది.

# ఒవైసీకి థాంక్స్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

"జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారికి మద్దతుగా ముందుకు వచ్చినందుకు అసదుద్దీన్ ఒవైసీ భాయ్‌కి ధన్యవాదాలు" అని రేవంత్ రెడ్డి తన పోస్టులో పేర్కొన్నారు. అంతకుముందు, ముఖ్యమంత్రి తనతో ఫోన్‌లో మాట్లాడి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని కోరినట్లు ఒవైసీ వెల్లడించారు. హైదరాబాదీ అయిన సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. తాను జస్టిస్ రెడ్డితో కూడా మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఒవైసీ పేర్కొన్నారు. వాస్తవానికి, ఎంఐఎం పార్టీ ఇండియా కూటమిలో భాగస్వామి కానప్పటికీ ఈ మద్దతు ప్రకటించడం గమనార్హం. మరోవైపు, "తెలుగు ఆత్మగౌరవం" నినాదంతో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని రాజకీయ పార్టీలను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అయితే, తెలంగాణలోని ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ ఇంకా ఏ అభ్యర్థికి మద్దతిచ్చేది ప్రకటించలేదు. రాష్ట్రానికి యూరియా కొరతను తీరుస్తామని హామీ ఇచ్చిన వారికే తమ మద్దతు ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గతంలో వ్యాఖ్యానించారు. రాజ్యసభలో బీఆర్ఎస్‌కు నలుగురు సభ్యులు ఉన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి భిన్నంగా ఉంది. అధికార టీడీపీ, జనసేన పార్టీలు ఎన్డీయేలో భాగస్వాములు కావడంతో తమ కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతు ప్రకటించాయి. అదేవిధంగా, ఏ కూటమిలోనూ లేని వైసీపీ కూడా ఎన్డీయే అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు తెలిపింది. మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఆ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి, ఈ ఎన్నికల్లో ఓటు వేసేందుకు మధ్యంతర బెయిల్ మీద శనివారం జైలు నుంచి విడుదలయ్యారు. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుండగా, తెలుగు రాష్ట్రాల్లోని పార్టీలు భిన్న వైఖరులతో ముందుకు సాగుతున్నాయి.

# ఏసీ గదుల్లో కూర్చొని అమరావతిపై కొందరి దుష్ప్రచారం

అమరావతి: కొందరు ఏసీ గదుల్లో కూర్చొని అమరావతిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ విమర్శించారు. రాజధాని పరిధిలోని నేలపాడులో గెజిటెడ్ అధికారుల ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. పనుల పురోగతిపై సీఆర్‌డీఏ ఇంజినీర్లు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేయాలని సూచించారు. "అమరావతి మునిగిపోయిందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. అబద్ధాలు మాట్లాడితే ప్రజలే ఛీకొడతారు. రాజధాని నిర్మాణానికి మిగతా భూమిని భూసేకరణ ద్వారా తీసుకునేందుకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. భూసేకరణ కంటే భూసమీకరణ వల్ల రైతులకు ఎక్కువ లాభం. గెజిటెడ్ అధికారులకు 14 టవర్స్‌లో 1,440 ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. టైప్-1లో 384 ఇళ్లు, టైప్-2లో 336 ఇళ్లు నిర్మిస్తున్నాం. గ్రూప్-డి అధికారుల కోసం 720 ఇళ్లు నిర్మిస్తున్నాం. డిసెంబర్ 31 లోగా అన్ని టవర్లు పూర్తి చేస్తాం. అమరావతిలో రోడ్లు, డ్రెయిన్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. ఫిబ్రవరి నాటికి నిర్మాణం పూర్తి చేసి అధికారులకు అప్పగిస్తాం. ఐఏఎస్ అధికారుల టవర్ల నిర్మాణం దాదాపు పూర్తయింది. ట్రంక్ రోడ్డు, లేఅవుట్ రోడ్లు, ఐకానిక్ టవర్ల పనులు జరుగుతున్నాయి" అని నారాయణ వివరించారు.

# 12 ఏళ్ల తర్వాత మళ్లీ ఎగ్జిబిషన్ ఆరంభం

అమరావతి: దసరా సందర్భంగా విజయవాడ ఉత్సవ్ పేరుతో సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకు విజయవాడ నగరంలో పెద్దఎత్తున వేడుకలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. పర్యాటకానికి జవసత్వాలు అందించేలా.. ఈ వేడుకలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు. ప్రముఖ సినీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ శ్రేయాస్ మీడియా ఆధ్వర్యంలో విజయవాడలోని కృష్ణానదీ తీర ప్రాంతం, తుమ్మలపల్లి కళాక్షేత్రం, గొల్లపూడిలోని ఎగ్జిబిషన్ మైదానం, ఘంటసాల సంగీత కళాశాల, ఇందిరాగాంధీ మైదానాల్లో సినీ, సంగీత, సాంస్కృతిక, క్రీడలకు సంబంధించిన కార్యక్రమాలను నిరంతరాయంగా 11రోజులు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా కృష్ణా నదిలో పడవల పోటీలు ఉంటాయి. జలక్రీడలు, డ్రోన్ షో, కిడ్స్ జోన్స్, అమ్యూజ్‌మెంట్ పార్క్, దుకాణ సముదాయాలు ఏర్పాటు చేయనున్నారు. పున్నమిఘాట్ వద్ద నిత్యం దేశంలోని ప్రముఖ మ్యూజిక్ బ్యాండ్ల ప్రదర్శనలు, ప్రముఖ సినీ నేపథ్య గాయకులు, జానపద కళాకారుల ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. రోజూ ప్రకాశం బ్యారేజీపై బాణసంచా వెలుగులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సాంస్కృతిక నృత్య, కళా ప్రదర్శనలు, నాటకాలు, బుర్రకథలు, ప్రవచనాలు కొనసాగనున్నాయి. 12 ఏళ్ల తర్వాత మళ్లీ విజయవాడ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. గొల్లపూడిలోని ఎగ్జిబిషన్ మైదానంలో స్టాళ్లతోపాటు వేదికపై ప్రతిరోజూ ఒక్కో సినీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు. సెప్టెంబరు 22న ఓజీతో ఆరంభించనున్నారు. ఆ తర్వాత అఖండ-02, మన శంకరవరప్రసాద్‌గారు సినిమాల ప్రత్యేక పాటల విడుదల కార్యక్రమాలు, మ్యూజికల్ కాన్సర్ట్‌లు, లోకల్ డ్యాన్సర్లు, బ్యాండ్ల ప్రదర్శనలు జరగనున్నాయి. రోజూ ప్రముఖ సినీ నటులు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

మిస్ విజయవాడ, మారథాన్..

ఉత్సవాల్లో భాగంగా మిస్ విజయవాడ, యువ గాయకులకు విజయవాడ ఐడల్ పోటీలు నిర్వహించనున్నారు. నగరంలో 2కే, 5కే, 20కే మారథాన్ రన్‌లు, హెలికాప్టర్, హాట్ ఎయిర్ బెలూన్ రైడ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. అగ్ని అవార్డుల పేరుతో.. సినీ పురస్కారాలతోపాటు సోషల్ మీడియా అవార్డులు ఇవ్వనున్నారు. దసరా ఉత్సవాల్లో విజయవాడకు ఏటా 10-15 లక్షల మంది భక్తులు వస్తుంటారు. దుర్గమ్మను దర్శించుకుని వెళ్లిపోవడమే తప్ప, వారికి మరే ఆకర్షణాలేదు. మైసూరు దసరా ఉత్సవాల తరహాలో విజయవాడలోనూ ఇకపై ఏటా అంగరంగ వైభవంగా ఉత్సవ్ నిర్వహించబోతున్నామని.. ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. అమ్మవారి దర్శనానికి వచ్చేవారు కనీసం రెండు రోజులు ఉండి.. విజయవాడ ఉత్సవ్ తిలకించి వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు.

# గురుకులాలను నరక కూపాలుగా మార్చారు

మొదటి పేజి తరువాయి

విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్, పాముకాట్లు, విష జ్వరాల బారిన పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు స్పందిస్తూ.. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయి. కల్తీ ఆహారం పెడితే జైలుకేనని చేసిన హెచ్చరికలు గాలి మాటలయ్యాయి" అని ఎద్దేవా చేశారు. గురుకులాల్లో పనిచేస్తున్న దాదాపు 2500 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి గత రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దారుణమని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఆడంబరపు ప్రకటనలు ఇచ్చే బదులు, వారికి సకాలంలో జీతాలు చెల్లించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రస్తుత పరిస్థితిని పోలుస్తూ, కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని హరీశ్ రావు గుర్తుచేశారు. "నాడు కేసీఆర్ గురుకులాల సంఖ్యను 294 నుంచి 1024కి, విద్యార్థుల సంఖ్యను లక్షా 90 వేల నుంచి ఆరున్నర లక్షలకు పెంచి నాణ్యమైన విద్యను అందించారు. విద్యపై పెట్టే ఖర్చును ఆయన పెట్టుబడిగా భావించారు. కానీ, కాంగ్రెస్ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి పడిపోయింది" అని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి గాడితప్పిన గురుకుల వ్యవస్థను చక్కదిద్దాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సిబ్బంది జీతాలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# జపాన్ ప్రధాని ఇషిబా రాజీనామా

జపాన్ :జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీలో అంతర్గత విభేదాలకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జులైలో జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో పార్టీ పరాజయానికి బాధ్యత వహించాలంటూ సొంత పార్టీ నేతల నుంచి ఒత్తిడి పెరిగిన నేపథ్యంలో ఇషిబా నుంచి ఈ ప్రకటన వెలువడింది. గతేడాది ఫుమియో కిషిద రాజీనామా తర్వాత అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (%ాణూ%) అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన షిగెరు ఇషిబా.. అక్టోబర్‌లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ఈ జులైలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంట్ ఎగువ సభలో అధికార సంకీర్ణ ప్రభుత్వం మెజార్టీని సాధించలేకపోయింది. అంతకుముందు దిగువ సభలోనూ మెజార్టీ కోల్పోయింది. దీంతో స్వపక్ష సభ్యుల నుంచి ప్రధానిపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో పార్టీ నాయకత్వ మార్పు కోసం ముందస్తు ఎన్నికల నిర్వహించాలా? వద్దా? అనే అంశంపై చర్చించేందుకు లిబరల్ డెమోక్రటిక్ పార్టీ సెప్టెంబర్ 8న నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది. దీనికి ఆమోదం పొందితే ప్రధానిపై వర్చువల్ అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే మీడియా సమావేశం నిర్వహించిన ఇషిబా. ప్రధాని పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీకి ప్రత్యామ్నాయ నేతను ఎన్నుకునేందుకుగాను ఎన్నికలు నిర్వహించే ప్రక్రియను మొదలు పెడుతున్నట్లు చెప్పారు.

### కర్ణాటకలోని శ్రీ ఆదిచుంచనగిరి క్షేత్రాన్ని

# సందర్శించిన మంత్రి నారా లోకేశ్

అమరావతి: ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు కర్ణాటక రాష్ట్రం మాండ్య జిల్లా నాగమంగల తాలూకాలోని ప్రముఖ సామాజిక, ఆధ్యాత్మిక కేంద్రం శ్రీ ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠాన్ని సందర్శించారు. 18 వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ మఠం జ్ఞానానికి, భక్తికి, సేవకు చిహ్నం. ఈ సందర్భంగా క్షేత్రంలోని శ్రీ కాలభైరవేశ్వర స్వామివారిని దర్శించుకుని మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠం చేపడుతున్న వివిధ సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా, మఠం 72వ పీఠాధిపతి జగద్గురు శ్రీ నిర్మలానందనాథ మహాస్వామిజీ ఆశీర్వాదం పొందారు. మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, మెడికల్ కాలేజ్, హాస్పిటల్, యూనివర్సిటీని మంత్రి నారా లోకేశ్ సందర్శించారు. అనంతరం మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంవిత్ పాఠశాలల గురించి ప్రత్యేకంగా అడిగితెలుసుకున్నారు. పేద విద్యార్థులకు ఎటువంటి ఖర్చు లేకుండా 6వ తరగతి నుండి ఇంటర్ వరకూ అన్ని వసతులతో కూడిన విద్యను అందిస్తున్నాం అని మఠం నిర్వాహకులు తెలిపారు. అంతేకాకుండా ఇంటర్ పూర్తయిన తరువాత ఏ రాష్ట్రంలో డిగ్రీ చదవాలి అనుకున్నా మఠం ఆర్థిక సహాయం అందిస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో పేద విద్యార్థులకు ఉపయోగపడేలా సంవిత్ పాఠశాల ప్రారంభించాలని మంత్రి నారా లోకేశ్ కోరగా పీఠాధిపతి జగద్గురు శ్రీ నిర్మలానందనాథ మహాస్వామిజీ అందుకు అంగీకరించారు.

# విశాఖలో ఈస్ట్ ఇండియా పెట్రోల్ కంపెనీపై పిడుగు

విశాఖపట్నం: విశాఖపట్నం నగరంలో శనివారం భారీ వర్షాల నడుమ ఓ పెట్రోలియం కంపెనీలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుని కలకలం సృష్టించింది. ఈస్ట్ ఇండియా పెట్రోలియం కంపెనీ ప్రాంగణంలోని పెట్రోల్ ఫిల్టర్ ట్యాంక్‌పై పిడుగు నేరుగా పడటంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో సమీప ప్రాంతాల్లో కాసేపు ఆందోళనకర వాతావరణం నెలకొంది. ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన పలు ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే మంటలను అదుపులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టారు. కొద్దిసేపటికే మంటలను పూర్తిగా నియంత్రించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత స్పందించారు. అగ్నిమాపక శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారని ఆమె తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హోం మంత్రి భరోసా ఇచ్చారు. ఉన్నతాధికారులు ప్రమాద స్థలంలోనే ఉండి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని ఆమె వెల్లడించారు.

# ఏ క్షణంలో అయినా వెనుజువెలాపై అమెరికా దాడి!

అమెరికా: కరేబియన్ సముద్రంలో ఒక్కసారిగా యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలున్న వెనుజువెలాను లక్ష్యంగా చేసుకుని అమెరికా తన సైనిక బలగాలను భారీ ఎత్తున మోహరించింది. అత్యాధునిక యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, ఫైటర్ జెట్‌లతో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టడంతో ఏ క్షణంలోనైనా వెనుజువెలాపై దాడి జరగవచ్చనే ఆందోళనలు అంతర్జాతీయంగా వ్యక్తమవుతున్నాయి. తన హయాంలో ఏడు యుద్ధాలను ఆపానని గొప్పగా చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇప్పుడు మరో దేశంపైకి సైన్యాన్ని నడిపిస్తుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వెనుజువెలా నుంచి మాదకద్రవ్యాల ముఠాలు అమెరికాలోకి ప్రవేశిస్తున్నాయని, వాటిని అణిచివేసేందుకే ఈ సైనిక చర్య అని ట్రంప్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ డ్రగ్స్ మాఫియాతో వెనుజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోకు ప్రత్యక్ష సంబంధాలున్నాయని తీవ్ర ఆరోపణలు చేసింది. అంతటితో ఆగకుండా, మదురో ఆచూకీ తెలిపిన వారికి 50 మిలియన్ డాలర్ల (సుమారు రూ.430 కోట్లు) భారీ నజరానాను కూడా ప్రకటించింది. ఇటీవలే అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియా వేదికగా "మదురో ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి" అని నేరుగా హెచ్చరించడం గమనార్హం. మదురో ఎన్నికను తాము గుర్తించడం లేదని వైట్ హౌస్ స్పష్టం చేయడంతో, అమెరికా చర్యల వెనుక అసలు ఉద్దేశం వేరే ఉందన్న అనుమానాలు బలపడుతున్నాయి. అయితే, అమెరికా వాదనలను అంతర్జాతీయ విశ్లేషకులు కొట్టిపారేస్తున్నారు. ఇది కేవలం డ్రగ్స్ మాఫియాపై పోరాటం కాదని, వెనుజువెలాలో ఉన్న అపారమైన చమురు నిక్షేపాలపై ఆధిపత్యం కోసమే అమెరికా ఈ వ్యూహం పన్నిందని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం వెనుజువెలా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుని, రాజకీయంగా అస్థిరంగా ఉంది. ఇదే అదునుగా భావించి, ఆ దేశాన్ని ఆక్రమించుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని వారు ఆరోపిస్తున్నారు. సైనిక బలగాలను చూపించి బెదిరించే (గన్‌బోట్ డిప్లమసీ) ధోరణి ట్రంప్‌కు కొత్త కాకపోయినా, ఈసారి క్షేత్రస్థాయిలో సైన్యాన్ని మోహరించడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్న ప్రపంచ దేశాలు, సంయమనం పాటించాలని అమెరికాకు సూచిస్తున్నాయి. ఈ ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే కరేబియన్ ప్రాంతంలో తీవ్ర పరిణామాలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## 12న ఏచూరి ప్రథమ వర్ధంతి సభ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్ ). సిపిఎం అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సెప్టెంబర్ 12న నల్గొండ పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు. ఆదివారం సిపిఎం నల్గొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సిపిఎం జాతీయ కార్యదర్శిగా, ఉత్తమ పార్లమెంటేరియన్ గా ప్రపంచ కమ్యూనిస్టులను ఏకం చేయడం కోసం అనేక సమావేశాల్లో పాల్గొన్న కామ్రేడ్ ఏచూరి చరిత్ర నేటి యువతరానికి ఎంతో ఆదర్శనీయమని అన్నారు. వారిని స్మరించుకుంటూ వారి పోరాటాలు త్యాగాల స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలు నిర్మించడానికి వారి వర్ధంతి సందర్భంగా కామ్రేడ్ సీతారాం ఏచూరి – సమకాలిన రాజకీయాలు అనే అంశంపై సెప్టెంబర్ 12న నల్గొండ పట్టణంలో సెమినార్ నిర్వహించడం జరుగుతుందని ఈ సెమినార్లో నల్లగొండ నియోజకవర్గం స్థాయి పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, ప్రజాతంత్ర లౌకికవాదులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకట రమణారెడ్డి, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, నల్లగొండ తిప్పర్తి మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మన్నెం బిక్షం, మాడుగులపల్లి మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల ఒక వెయ్యి రూపాయలకు పలికిన గల్లీ గణేష్ లడ్డు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని కొండాపూర్ శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్ గల్లీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రుల సందర్భంగా లడ్డూ వేలం జరిగింది. ఈ వేలంలో పులి సమ్మయ్య రూ.2 లక్షల వేయి రూపాయలకు పెద్ద లడ్డూను కైవసం చేసుకున్నారు. చిన్న



లడ్డూను గణేష్ ఫోటో స్టూడియో యజమాని గణేష్ యాదవ్ రూ.80 వేల 116లకు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, మాజీ అధ్యక్షులు బలరాం యాదవ్ మాట్లాడుతూ..లడ్డు వేలం పాటలో గెలిచిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. భక్తులపై విఘ్నేశ్వరుని కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురా రోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రతిసారి కంటే ఈ సంవత్సరం ఉత్సవాలు మరింత వైభవంగా జరిగాయని, వచ్చే ఏడాది ఇంకా ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## రైతు సంక్షేమమే బీజేపీ లక్ష్యం

### -కేంద్రం భరించే భారీ ఎరువుల సబ్సిడీ

### -ఎమ్మెల్సీ అంజిరెడ్డి, గోదావరి




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): రైతు భారం తగ్గించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఎరువులపై కోట్లాది రూపాయల సబ్సిడీ భరిస్తోంది. సాధారణ రైతు మార్కెట్ ధరలు చెల్లిస్తే సాగు అసాధ్యమయ్యే పరిస్థితి. కానీ బీజేపీ ప్రభుత్వం వల్ల రైతు తక్కువ ధరకు ఎరువులు అందుకుంటున్నా రు.యూరియా 45 కేజీలు బస్తా, అసలు ధర: రూ.2503. రైతు చెల్లించేది రూ.267. మాత్రమే, కేంద్రం సబ్సిడీ: 2236 రూపాయలు.డిఏపీ 50 కేజీలు, అసలు ధర: రూ.3771. రైతు చెల్లించేది: రూ.1311 మాత్రమే. కేంద్రం సబ్సిడీ: 2422 రూపాయలు.ఒక ఎకరానికి ఒక పంట వేసేందుకు 2 యూరియా, 2 డిఏపి బస్తాలు అవసరం. అంటే ఒక్క పంటకు కేంద్రం సబ్సిడీ రూ.9316. రూపాయలు. ఏడాదికి రెండు పంటలకు కలిసి18,632. రూపాయలు సబ్సిడీ రైతు లాభం పొందుతారు. అదనంగా ప్రతి రైతుకు కిసాన్ సమ్మాన్ నిధి కింద సంవత్సరానికి రూ.6 వేలు జమ అవుతోంది. అందువల్ల ఒక ఎకరానికి సంవత్సరానికి రైతుకు లభించే కేంద్ర సహాయం మొత్తం 24,632 రూపాయలు. రైతు సంక్షేమమే దేశ సంక్షేమం, దేశ సంక్షేమమే బిజెపి సంకల్పం. "భారత్ మాతా కీ జై

### భరత్ నగర్ వినాయక మండపం

## లడ్డూ 55 వేలకే సొంతం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో వినాయక చవితి నవరాత్రు లు పురస్కరించుకొని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక



మండపం వద్ద శనివారం రాత్రి నిమజ్జనం సందర్భంగా లడ్డూ వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మనువడు రిధవ్ రెడ్డి పాల్గొని రూ.55 వేలకు లడ్డూను సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ అవగాహన, ఆరోగ్యకరమైన వృద్ధాప్యం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా కిమ్స్ సవీరా హాస్పిటల్ కన్సల్టెంట్ ఫిజియోథెరపిస్ట్ డా. తమ్మినేని శ్రీలత మాట్లాడుతూ. .ఫిజియోథెరపీ ఒక సహాయక సేవ మాత్రమే కాదు, ఆధునిక వైద్యసేవలో మూలస్తంభం. వృద్ధులలో చలనం, స్వతంత్రత, జీవన నాణ్యత పెంపొందించడంలో ఇది కీలకంగా పనిచేస్తుంది. ఆస్టియోఆర్థ్రైటిస్, స్ట్రోక్, శస్త్రచికిత్సల తర్వాత కోలుకోవడంలో, వృద్ధులలో పడిపోవడాన్ని నివారించడం లో ఫిజియోథెరపీ ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఆసుపత్రి చేరికలు తగ్గించి దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది అని తెలిపారు.

## మౌలిక సదుపాయాలు కల్పిస్తా మంచిగా చదువుకోండి

### కస్తూరిబా విద్యార్థినులకు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి భరోసా.

### 62 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన.

### రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల మౌలిక వసతుల అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదు.

### కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ( లోకల్ గైడ్ ). యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపురం మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలలో 62 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం పాఠశాల మొత్తం పరిశీలించారు. విద్యార్థినుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు, డార్మెటరీ హాల్స్, బాత్రూంలు, టాయిలెట్లు, ప్లే గ్రౌండ్ లాంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయా అని ఆరా తీశారు... పాఠశాలలో ఎటువంటి సమస్యలు ఉన్నాయని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు... ప్రతి తరగతి గది, డార్మెటరీ హాల్ లను పరిశీలించి... విద్యార్థినుల సంఖ్యాకు సరిపడా అదనపు తరగతి గదుల నిర్మాణం, నూతన డార్మెటరీ హాల్స్ తో పాటు 12 మంది విద్యార్థినులకు ఒక్కో టాయిలెట్, బాత్రూమ్స్ చొప్పున ఉండేలా సరిపడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు . కస్తూరిబా బాలికల పాఠశాల పరిసరాలని కలియ తిరుగుతూ ప్లే గ్రౌండ్ ఎలా ఉండాలి, ఎటువైపు డార్మెటరీ హాల్స్ , అదనపు తరగతి గదులు ఉండాలనే అంశం పై సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.ప్రభుత్వ విభాగానికి చెందిన ఇంజనీర్లు వేసిన ఇంజనీర్ ప్లానను పరిశీలించి.. విద్యార్థునుల భవిష్యత్తు కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రెడీ చేయించి పనులు మొదలు పెడతామన్నారు.ఇప్పటికే తన వ్యక్తిగత ఇంజనీరింగ్ బృందంతో ఎటువంటి మౌలిక సదుపాయాలు అవసరం అనే విషయాలను స్వయంగా తెప్పించుకున్న ఎమ్మెల్యే ఆ వైపుగా అభివృద్ధి చేయడానికి ముందుకు వెళు _న్నామన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల మౌలిక వ సతుల అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తి లేదన్నా ఆయన ఇప్పటికే మర్రిగూడెం కస్తూరిబాలో 1 కోటి 25 లక్షల రూపాయల సొంత నిధులతో 9 అదనపు తరగతి గదులు, 30 కి పైగా బాత్రూంలు, టాయిలెట్స్ నిర్మాణం తో పాటు సరిపడా ఆట స్థలాన్ని కూడా తయారు చేసి ఇస్తున్నామని గుర్తు చేశారు. మునుగోడు



నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడానికి సాయ శక్తుల కృషి చేస్తున్నామన్నారు.ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులతో పాటు కస్తూర్బా సిబ్బంది, సంబంధిత శాఖ ఇంజనీర్ లు పాల్గొన్నారు.

## విజయవంతంగా గణేశ్ నిమజ్జనం

### -సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో గణేశ్ నిమజ్జనాలు శాంతియుతం గా పూర్తయ్యాయి. మొత్తం 88,182 విగ్రహాలు నిమజ్జనం కాగా, వీటిలో దాదాపు 28,000 విగ్రహాలు మూడు అడుగుల కంటే ఎత్తులో ఉన్నాయి. నిమజ్జన



బందోబస్తులో 5,785 మంది సిబ్బంది, ప్రత్యేక షిటీంలు పనిచేశారు. 65 క్రేన్లు, సీసీటీవీ పర్యవేక్షణ, ఆంటీ సాబటాజ్ తనిఖీలు ఏర్పాటు చేశారు. నిమజ్జన ప్రక్రియను గచ్చిబౌలిలోని పిఎస్ఐఓసి కేంద్రం నుండి పర్యవేక్షించారు.విజయవంత మైన నిమజ్జనానికి సహకరించిన అన్ని శాఖలకు, ప్రజలకు, మీడియాకు సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి కృతజ్ఞతలు తెలిపారు.

## రాయిగూడెంలో బీఆర్ఎస్ గల్లంతు



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి : లోకల్ గైడ్:ఖమ్మం : నేలకొండపల్లి మండలంలోని రాయిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. పదిరోజుల వ్యవధిలో మూడోసారి వరుసగా పెద్ద ఎత్తున చేరికలు జరగడంతో గ్రామంలో బీఆర్ఎస్ ప్రభావం గల్లంతైపోయింది.ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పార్టీలో చేరటం విశేషం. దీంతో ఆ గ్రామంలో బీఆర్ఎస్‌కి జాడ మిగల్లేదని నేతలు వ్యాఖ్యానించారు.అభివృద్ధి, సంక్షేమమే ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవ్వడానికి ప్రధాన కారణమని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, కోసూరి పానకాలు, కుక్కల హనుమంతరావు, ఎనికె జానకిరామయ్య, కోసూరి రాజాబాబు, లక్క రాముడు, వెన్నబోయిన కమలాకర్, ఇరగదిండ్ల నాగరాజు, కోసూరి రమేష్, యడవల్లి సైదులు, వెన్నబోయిన ప్రసాద్, కోసూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



వరంగల్ (లోకల్ గైడ్ ) : వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని 2వ వార్డులో ఇటీవల కురిసిన వర్షాలకు తాండ్ర పద్మ కొమురయ్య ఇల్లు వర్షాలకు నాని కూలిపోవడం తో ఆట్టి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించి ఎల్లవేళలా కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో



మండల పార్టీ అధ్యక్షులు తూల్ల.కుమార స్వామి, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి,గ్రామ పార్టీ అధ్యక్షులు అంబటి.ఏళ్ల స్వామి, మాజీ ఎంపీటీసీ గొడిశాల. శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పెంచాల.కుమారస్వామి, ఏరుకొండ. వేణుగోపాల్ రావు, బొచ్చు.జ్యోతి యాదగిరి, పెద్దగోని. కవిరాజు, దుప్పెల్లి.బాబు,మల్లెపాక. రాజు, సత్తుపల్లి.ఎల్లయ్య, తాండ్ర.ప్రభాకర్,బోడ్డుపెల్లి.శ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## త్రివేణి లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే




ఖమ్మం : లోకల్ గైడ్:త్రివేణి ప్రైమరీ విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ ను స్కూల్ కి పిలిపించి వారి విశిష్టతను మరియు ఉమ్మడి కుటుంబం గొప్పతనాన్ని పిల్లలకు తెలియజేస్తూ పిల్లల ముందు వారి గ్రాండ్ పేరెంట్స్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రివేణి సంస్థల అధిపతి గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ తాతలు, అమ్మమ్మలు, నానమ్మలకు.. పిల్లలకు ఉండే బాండింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వారి మధ్య ఉండే అనుబంధం ముచ్చట గొలుపుతుంది. మనవళ్లు, మనవరాళ్లను వారు చూసుకునే విధానం ముచ్చటేస్తుంది.వారు అల్లరి చేస్తే చాలా ఆనందపడతారు. వారితో కబుర్లు చెబుతారు. వారు చెప్పేది మొత్తం వింటారు. వారికి చిన్న గాయమైనా వారికే తగిలినంత బాధ పడిపోతుంటారు. పిల్లలు ఉన్న ప్రతి ఇంట్లో గ్రాండ్ పేరెంట్స్ తప్పక ఉండాలని తెలియజేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ గ్రాండ్ పేరెంట్స్ అలాగే పిల్లల మధ్య ఎమోషనల్ బంధం ఉంటుందని చాలా అధ్యయనాలు వెల్లడించాయిని చెప్పారు. ఇది పిల్లలు అన్ని రకాలుగా ఎదగడానికి ఉపకరిస్తుందని తేల్చాయని వారి మధ్య ఉండే బాండింగ్ వల్ల ఇద్దరికీ ఎంతో ప్రయోజనం ఉంటుందని, చిన్న పిల్లలతో కబుర్లు చెప్పుకుంటూ, ఆడుకునే వృద్ధుల్లో వృద్ధాప్యం వల్ల వచ్చే కొన్ని సమస్యలు ఆలస్యంగా కనిపిస్తాయని పిల్లలు కొత్త విషయాలను నేర్చుకునేందుకు వృద్ధులు ఎంతో సాయం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురలీకృష్ణ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మట్టి మనుషులు చేసిన పోరాటమే సాయుధ పోరాటం

### ఈనెల 11నుండి జిల్లా వ్యాప్తంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు.

### సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్ ఎల్ సి నెల్లికంటి సత్యం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్) . భూమికోసం,భుక్తి కోసం దొరలు, భూసాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మట్టి మనుషులు చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా బిజెపి చరిత్రను వక్రీకరించే ప్రయత్నాన్ని ప్రజలు తిప్పికొట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్ ఎల్ సి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు.ఆదివారం సిపిఐ కార్యాలయంలో మాగ్దుమ్ భవనంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ఎమ్ ఎల్ సి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నైజాం కు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటం తెలంగాణ అగ్ని కణంగా మారిందని అన్నారు. ఈపోరాటంలో నాలుగువేల అమరవీరుల రక్త తర్పణంతో చేయడం జరిగిందన్నారు.అదేవిదంగా దొరలు,భూస్వాముల లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంపిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ కె దక్కిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మట్టి మనుషులు చేసిన మహోత్తరమైన పోరాటాన్ని అవమానపరిచి సాయుధ పోరాట యోధులకు రావలసిన పింఛన్లను ఎత్తివేసిన హీనమైన చరిత్ర ఉందని విమర్శించారు. సెప్టెంబర్ 17 పేరుతో బిజెపి అమరవీరులను స్మరించుకోవడం సిగ్గుచేటని దీని తీవ్రంగా ఖండించారు.తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వారోత్సవాలను ఈనెల 11 నుంచి 17 వరకు సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అందులో భాగంగా సాయుధ పోరాట చరిత్ర గలిగిన చిట్యాల మండలం గుండ్రా%శీ%పల్లి గ్రామంలో 11వ తేదిన అమరవీరుల స్థూపం వద్ద సాయుధ పోరాటం వారోత్సవాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో యూరియా కొరత అత్యధికంగా ఉన్నదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పై కక్షగట్టి రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటాను ఇవ్వకుండా మోసం చేస్తుందని ఆరోపించారు. దీని మూలాన వ్యాపారస్తులు కూడా యూరియాను కృత్రిమ కొత్తగా సృష్టించి బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతుల వ్యవసాయానికి సరిపడా యూరియాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు

### 10న సురవరం సంస్మరణ సభ.

.సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర రెడ్డి సంస్మరణ సభ ఈనెల 10న నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్ లోగలజి ఎల్ గార్డెన్ లోనిర్వహించడంజరుగుతుందన్నారు.ఈ సంస్మర సభలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శిలు పల్లా దేవేందర్ రెడ్డి, లోడింగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరాస్వామి,గురిజ రామచంద్రం,బంటు వెంకటేశ్వర్లు బోల్లురినరసింహ,తిర్పారి వెంకటేశ్వర్లు, ఆర్ అంజ చారి, తూము బుచ్చి రెడ్డి లు పాల్గొన్నారు.

## పార్లమెంటు లోకి తొలి అడుగు వేసిన ఘనత రావి నారాయణరెడ్డి దే.

### ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్) .:భూమికోసం, భుక్తి కోసం, సాగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన రావి నారాయణ రెడ్డి ప్రజలు గర్వించదగ్గ నాయకుడు అని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్. ఎల్ . సి నెల్లికంటి సత్యం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట సేనాని రావినారాయణరెడ్డి 34 వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం మగ్దూం భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగిన పోరాటంలో గాంధీ చేస్తున్న ఉద్యమానికి ప్రభావితుడైన రావి నారాయణరెడ్డి కాకినాడలో జరిగిన సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొనడం జరిగింది. తన రాజకీయ ప్రస్తావాన్ని ప్రారంభించిన రావినారాయణ నిజం రాచరికానికి వ్యతిరేకంగా భూస్వాముల పీడనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో ఆంధ్ర మహాసభ పేరుతో అయ్యారు. ఆంధ్ర మహాసభకు రెండుసార్లు అధ్యక్షునిగా ఎన్నికైన రావి నారాయణ రెడ్డి దొరల భూస్వాముల ఎదిరించాలంటే సాయిధ పోరాటమే పరిష్కారమని మగ్దూం,బద్దం ఎల్లారెడ్డి లతో కలిసి సాయుధ పోరాటానికి పిలుపునివ్వడం జరిగిందని గుర్తు చేశారు.స్వయంగా తనకు వారసత్వంగా వచ్చిన వందలాది ఎకరాల భూమిని పేదలకు పంచి భూదాన్ ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.దేశంలో తొలిసారిగా జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో నెహ్రూ కంటే అత్యధిక ఓట్లు సంపాదించి పార్లమెంటు లోకి తొలి అడుగు వేసిన ఘనత రావి నారాయణరెడ్డి కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గం సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి ,జిల్లా సహాయ కార్యదర్శిలు పల్లా దేవేందర్ రెడ్డి,లోడింగి శ్రవణ్ కుమార్,కార్యవర్గ సభ్యులు పబ్బు వీరాస్వామి,గురిజ రామచంద్రం,బంటు వెంకటేశ్వర్లు బోల్లురినరసింహ,తిర్పారి వెంకటేశ్వర్లు, ఆర్ అంజ చారి, తూము బుచ్చి రెడ్డి. పట్టణ కార్యదర్శి కె ఎస్ రెడ్డి,లెనిన్, మదర్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ బట్ల గ్రామంలో తిరుమల మారయ్య మృతి.

### పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల. భూపాల్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) నల్గొండ మండలం నర్సింగ్ బట్ల ఉమ్మడి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు తిరుమల సైదులు తండ్రి తిరుమల మారయ్య మరణించడంతో, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నర్సింగ్ బట్లలో వారి పార్థివ దేహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్య వచనాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు. దేప వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ, నారబోయిన బిక్షం, తిప్పర్తి బిఆర్ఎస్ అధ్యక్షుడు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి బడుపుల శంకర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుండెబోయిన సైదులు, బొల్లెపల్లి శంకర్ గౌడ్ పుట్ట చంద్రయ్య చామకూరి లింగస్వామి చింతకింది సైదులు పుట్టా సుభాష్, ప్రైమ్ న్యూస్ శంకర్ నకిరేకంటి లింగస్వామి తిరుమల శంకర్ మాతగోని సత్తయ్య గడగోటి పెద లింగయ్య తదితరులు వెంట ఉన్నారు

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయం

### - మాజీ ఎమ్మెల్యే, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్



వరంగల్ ( లోకల్ గైడ్ ) : వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల, చెన్నారం, ఇల్లందలోని రెండు ఎంపీటీసీ స్థానాల ఎన్నికల సన్నాహక సమావేశాలు ఎంపీటీసీ ఎన్నికల మండల కన్వీనర్ రాయపురపు కుమారస్వామి అధ్యక్షతన ఆదివారం రోజున నిర్వహించారు. ఈ సమావేశాలకు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, ఎంపీటీసీ ఎన్నికల మండల ప్రభరి జలగం రంజిత్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని, దేశం కోసం ధర్మం కోసం నిలబడే పార్టీ భారతీయ జనతా పార్టీ అని, బూతు స్థాయి నుండి ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూపరి పరిపాలనను వివరించాలని సూచించారు. ఆరు గారంటీలు, 66 మోసాలతో ఈ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల్లో మెజార్టీ స్థానాలను బిజెపి పార్టీ గెలుచుకొని పార్టీ సత్తా చాటుదామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షురాలు కొండేటి అనిత, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, జిల్లా కార్యదర్శి జడ సతీష్, జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్, ఎంపీటీసీ ఎన్నికల కో కన్వీనర్ మైస రాము, మండల ప్రధాన కార్యదర్శి సిద్ధం శ్రీనివాస్, ప్రాబారీలు పెద్దూరి రాజ్ కుమార్, బోయినపల్లి దేవేందర్ రావు, అయిత రవి, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, ఇల్లంద ఒకటవ ఎంపీటీసీ కన్వీనర్ నాంపల్లి యాకయ్య, ఇల్లంద రెండవ ఎంపిటిసి కన్వీనర్ చీపురు వెంకటస్వామి, కంట్రియాల ఎంపీటీసీ కన్వీనర్ సంపత్ రెడ్డి, శక్తి కేంద్రం ఇన్చార్జీలు సట్ల అనిల్ గౌడ్, నాంపల్లి కుమార్ రాజా, బూత్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పదిరోజుల్లో 3వ సారి కాంగ్రెస్ పార్టీ గూటికి పయణం

### తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో 50 కుటుంబాలకు చేరిక



ఖమ్మం : లోకల్ గైడ్:నేలకొండపల్లి మండలంలోని రాయిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. 10 రోజుల వ్యవధిలో 3వ సారి వరుసగా పెద్ద ఎత్తున చేరికలు జరగడంతో గ్రామంలో బీఆర్ఎస్ ప్రభావం గల్లంతు అయిపోయింది. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు బీఆర్ఎస్ కి రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పార్టీలో చేరటం విశేషం. దీంతో ఆ గ్రామంలో బీఆర్ఎస్ కి జాడ మిగల్లేదని నేతలు వ్యాఖ్యానించారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవ్వడానికి ప్రధాన కారణమని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, కోసూరి పానకాలు, కుక్కల హనుమంతరావు, ఎనికే జానకిరామయ్య, కోసూరి రాజాబాబు, లక్క రాముడు, వెన్నబోయిన కమలాకర్, ఇరగదిండ్ల నాగరాజు, కోసూరి రమేష్, యడవల్లి సైదులు, వెన్నబోయిన ప్రసాద్, కోసూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటడం ఖాయం

### - స్థానిక సంస్థల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయి
### - తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది
### - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





వరంగల్ ( లోకల్ గైడ్ ) : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని ఎంపీటీసీ 1 2 పరిధిలోగల కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు తుల కుమారస్వామి ఆధ్వర్యంలో ఆదివారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఒక పెద్ద బ్లాక్ మెయిలర్ చేతిలో ప్రభుత్వం నడవడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. పార్టీ కష్టకాలంలో మన వెంబడి ఉన్నవారే మన కార్యకర్తలని, ఈ సమయంలో అధికార పార్టీ నుండి మన పార్టీలో చేరుతున్నారు అంటేనే ఈ ప్రభుత్వం పనితీరును మనం అర్థం చేసుకోవాలని తెలిపారు. గతంలో నేను ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశాను అది మీ అందరికీ తెలుసు. రాష్ట్రంలో యూరియా కొరత వచ్చింది అంటే ఈ అసమర్థ ప్రభుత్వ పాలన మనకు అర్థమవుతుంది. కెసిఆర్ ప్రభుత్వంలో రాజుగా బ్రతికిన రైతులు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పస్తులు ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని ప్రతి కార్యకర్తను కలుపుకొని పనిచేయాలని, పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్ట పడవలసిన అవసరం ఉందని సూచించారు. గ్రామాలలో గడపగడపకు మన కార్యకర్తలు తిరిగి ఈ బోగస్ ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయవలసిన అవసరం ఉందని అన్నారు.కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని, తొందరలోనే కమిటీలు వేసి ప్రతి కార్యకర్తకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయని, పార్టీ క్యాడర్,యూత్, సోషల్ మీడియా నాయకులు ఎన్నికల్లో కష్టపడి పనిచేసి మన సత్తా చాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నంనేని అప్పారావు, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫామాయిల్ ఫ్యాక్టరీ నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి తుమ్మల



అశ్వరావుపేట : లోకల్ గైడ్ :ఫామాయిల్ ఫ్యాక్టరీని మంత్రి తుమ్మల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీ అనంతరం ప్రెస్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. తెలంగాణ



వ్యాప్తంగా 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు, 31 జిల్లాల్లో 20 లక్షల ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూల వాతావరణం ఉందని, ఒక్కో ఉమ్మడి జిల్లాకు లక్ష ఎకరాలు చొప్పున 10 లక్షల ఎకరాల్లో ఫామ్ ఆయిల్ సాగు టార్గెట్ ఉందన్నారు.సిద్దిపేట పామాయిల్ ఫ్యాక్టరీ త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. పామాయిల్ గెలలు టన్ను 25 వేలు ఉండేలా ప్రోత్సహించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి స్వయంగా కలిసి వివరించారని అన్నారు. ఆత్మ గౌరవంతో ఆరోగ్యంగా ఉండేది ఒక్క వ్యవసాయ రంగమే నని, రానున్న రోజుల్లో రైతులకు మంచి భవిష్యత్ ఉందని, ఆయిల్ ఫామ్ సాగులో తెలంగాణ దేశానికి హబ్ గా మారనుందని, ఆయిల్ ఫామ్ అంతట పంటల సాగు రైతులకు అదనపు ఆదాయం ఉంటుదని తెలిపారు. ఆయిల్ ఫెడ్ తో పాటు ప్రైవేట్ రంగంలో పామాయిల్ రిఫైనరీ ఫ్యాక్టరీలు ఏర్పాటుతో ఆయిల్ ఫామ్ రైతులకు దీర్ఘకాలిక మేలు కలుగుతుందన్నారు.

## క్షణికావేశంలో తండ్రిని చంపిన కుమారుడు



వరంగల్ (లోకల్ గైడ్ ) : వర్ధన్నపేట మున్సిపాలిటీలోని గుబ్బడి తండాకు చెందిన సపవత్ సురేష్ మౌనికలకు ఏడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు సంతానం. వీరి కుటుంబంలో తరచుగా గొడవలు జరుగుతుండేవి,ఈ క్రమంలో శనివారం రాత్రి భార్యాభర్తలకు గొడవ జరిగి సురేష్ భార్యని కొడుతుండగా సురేష్ తండ్రి రాజు ( 60 )ఆపే క్రమంలో క్షణికావేశంలో సురేష్ తండ్రి పై దాడి చేయగా అక్కడికక్కడే తండ్రి (రాజు )మృతి చెందిన సంఘటన గుబ్బట్టి తండాలో చోటుచేసుకుంది. మృతుని కూతురు స్వప్న ఫిర్యాదు మేరకు వర్ధన్నపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సాయిబాబు తెలిపారు.

## ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహా




నాగర్ కర్నూల్ జిల్లా( లోకల్ గైడ్).నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్లో సిపిఐ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సమావేశాలు ఇందిరమ్మ అధ్యక్షతన జరిగాయి ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రభుత్వంపై ప్రజా పోరాటాలు చేయడానికి సిపిఐ శ్రేణులు ప్రజా సంఘాలు సిద్ధం కావాలని ఆయన అన్నారు అదేవిధంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని వాటిని సరి చేయకపోతే సిపిఐ పక్షాన కొల్లాపూర్ నియోజకవర్గ లో త్వరలోనే అన్ని మండల కేంద్రాలను సిపిఐ పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఒకవైపు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కమ్యూనిస్టులు ముందుంటారని సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే చెప్తున్న దానికి భిన్నంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతుందని కమ్యూనిస్టులు ఎన్నికల అప్పుడు మాత్రమే అవసరం తర్వాత వారి అవసరం లేదనే విధంగా మంత్రి ప్రవర్తిస్తున్న తీరు సరైనది కాదని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందాలని లేకపోతే విడతలవారీగా ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటం చేయడానికి వెనకడుగు వేసేది లేదని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా పార్టీ బలం ఉన్న ప్రతి చోట పోటీ చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ, విజయుడు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కృష్ణాజి, మర్యాద వెంకటయ్య, శంకర్ గౌడ్, బిజ్జా శ్రీను, బండి లక్ష్మీపతి, శివశంకర్, రవీందర్, తుమ్మల శివుడు, మల్లేష్, పరశురాములు, గడ్డం శ్రీను, గోపాల్, మధు గౌడ్, నరేష్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు

## విద్యాబుద్ధులతో భావి పౌరులుగా ఎదగాలి

### - విశ్వ మానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మస్తాన్ రావు పెసల్ల



గట్టు, లోకల్ గైడ్:గట్టు మండల కేంద్రంలో ఆదివారం ఉచిత ట్యూషన్ సెంటర్ ను విశ్వ మానవ సంక్షేమ సంఘం మరియు తెలంగాణ బాలోత్సవం కమిటి ఆధ్వర్యంలో ఉచిత ట్యూషన్ సెంటర్ ను విశ్వ మానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మస్తాన్ రావు పెసల, తెలంగాణ బాలోత్సవము రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్ దుర్గే ప్రారంభించారు. ఈ సందర్భంగా మస్తాన్ రావు పెసల మాట్లాడుతూ ప్రపంచంలోనే మానవులు సంక్షేమంగా ఉండాలని భావం వ్యక్తం చేశారు. పేద, నిరుపేద పిల్లలకు చదువు నేర్పించి వాళ్లను ఉన్నతులుగా తయారు చేయాలని, అయితేనే దేశం అభివృద్ధి అవుతుందన్నారు. విశ్వ మానవ సంక్షేమ సంఘం ప్రధాన ఉద్దేశం మానవ సంక్షేమ ప్రపంచాన్ని సి ష్టించడమన్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలని గట్టు మండలం వెనకబడిన ప్రాంతం ఈ ప్రాంతంలో విద్య అభివృద్ధి చెందాలని, బాల బాలికలు మంచిగా చదువుకొని ఉన్నత పౌరులుగా ఎదగాలని అన్నారు. మంచి లక్షణాలను అవలంబించుకొని మేధావులుగా ఎదగాలని ఆక్షించారు. రాబోయే భవిష్యత్తులో ఈ ఉచిత ట్యూషన్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్యూషన్ సెంటర్ ఉపాధ్యాయురాలు నర్మద మాట్లాడుతూ దేశంలోనే అత్యంత వెనుకబడిన మండలం గట్టు మండలంలోని తెలిపారు. ఇక్కడ నేటికీ విద్య, వైద్యం అందుబాటులో లేదని వాపోయారు. బాలకార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు వంటి వ్యవస్థతో వెనకబడ్డారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల నుండి బయట పడాలంటే విద్యనందించడం ప్రధాన లక్ష్యంగా ఈ ట్యూషన్ ప్రారంభిస్తున్నామన్నారు. 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక విద్యార్థులు ఉపయోగించు కోవాలని పిలుపునిచ్చారు. గ్రామ, మండల పెద్దలు, అధికారులు సహకరించాలని కోరారు.

## ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహా




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్లో సిపిఐ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సమావేశాలు ఇందిరమ్మ అధ్యక్షతన జరిగాయి ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రభుత్వంపై ప్రజా పోరాటాలు చేయడానికి సిపిఐ శ్రేణులు ప్రజా సంఘాలు సిద్ధం కావాలని ఆయన అన్నారు అదేవిధంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని వాటిని సరి చేయకపోతే సిపిఐ పక్షాన కొల్లాపూర్ నియోజకవర్గ లో త్వరలోనే అన్ని మండల కేంద్రాలను సిపిఐ పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఒకవైపు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కమ్యూనిస్టులు ముందుంటారని సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే చెప్తున్న దానికి భిన్నంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతుందని కమ్యూనిస్టులు ఎన్నికల అప్పుడు మాత్రమే అవసరం తర్వాత వారి అవసరం లేదనే విధంగా మంత్రి ప్రవర్తిస్తున్న తీరు సరైనది కాదని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందాలని లేకపోతే విడతలవారీగా ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటం చేయడానికి వెనకడుగు వేసేది లేదని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా పార్టీ బలం ఉన్న ప్రతి చోట పోటీ చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ, విజయుడు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కృష్ణాజి, మర్యాద వెంకటయ్య, శంకర్ గౌడ్, బిజ్జా శ్రీను, బండి లక్ష్మీపతి, శివశంకర్, రవీందర్, తుమ్మల శివుడు, మల్లేష్, పరశురాములు, గడ్డం శ్రీను, గోపాల్, మధు గౌడ్, నరేష్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు

# నవభారత నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం..

## గురు పూజోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని..



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):ప్రైవేట్ టీచర్ల సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తాం..ఆదివారం,వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో నవభారత నిర్మాణానికి ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిపేర్కొన్నారు. ఆదివారం




రోజున నగరంలోని శ్రీ హర్ష కన్వెన్షన్ హాల్, శ్రీ రాఘవేంద్ర మినీ ఫంక్షన్ హాల్లో జరిగిన ప్రైవేట్ ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల నుంచి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన ఉపాధ్యాయులను సత్కరించి,అవార్డును అందజేశారు.కార్యక్రమ ఉద్దేశించిన ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ సగటు ఉపాధ్యాయుడికి గౌరవం ఇవ్వడం అంటే మన రాబోయే తరానికి సన్మానం చేసినట్టే..ప్రైవేట్ టీచర్లకు చాలా సమస్యలు ఉన్నాయని నా దృష్టికి తీసుకొచ్చారు..రాబోవు రోజుల్లో తప్ప కింద మీ సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాను.స్థానిక ఎమ్మెల్యేగా నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తాను.విద్యాబోధన అందిస్తూ పేదరికంలో ఉన్న ఉపాధ్యాయులకు తప్పకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధి చేకూరేలా చూస్తానని హామీ ఇచ్చారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రైవేట్ ఉపాధ్యాయులకి ప్రభుత్వ పరమైన సహాయ సహకారాలను అందించేందుకు తోడ్పడూతా..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి అనిల్ కుమార్, ఐ ఎన్ టి యు సి కూర వెంకట్,అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరునహరి శేషు ,కూరపాటి రమేష్,ముజీద్ కమిటీ సభ్యులు డోలి రాజు,ముకుందం,జిల్లా అధ్యక్షులు ప్రకష్,చంద్ర మోహన్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి రాపర్తి సుజాత,అస్మా బేగం ,అనిశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# స్నేహితురాలకు అండగా తోటి స్నేహితులు



మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్ 7(లోకల్ గైడ్):(జడ్చర్ల )నవాబుపేట్ మండల పరిధిలోని కొల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-20పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచారు.మండల పరిధిలోని దేపల్లి గ్రామానికి చెందిన అన్వర్ బేగం భర్త జావీద్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు.ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న పూర్వ విద్యార్థులు,ఆదివారం దేపల్లికి వెళ్లి అన్వర్ బేగంను పరామర్శించి,రూ.27వేలను సమీకరించి ఆమె కుటుంబానికి అందజేశారు.భవిష్యత్తులో స్నేహితురాలి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.మిత్రులందరూ విరాళం ఇచ్చినందుకు అన్వర్ బేగం కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్,సుధాకర్,పాపయ్య,మాధవ్,వెంకటేష్,సత్యం,కృష్ణయ్య,రవిచారి,జంగయ్య,జనార్ధన్,జ్యోతి,లక్ష్మి తదితర స్నేహితులు పాల్గొన్నారు

# ప్రాథమిక విద్యను బలోపేతం చెయ్యాలి

## రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని శ్రీనివాస పద్మావతి కాలేజీ లో జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ



కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథులు గా హాజరు అయినారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల ను బలోపేతం చెయ్యటానికి ప్రభుత్వం ఖాళీ పోస్ట్ లకు వెంటనే వాలంటీర్ లను మంజూరు చెయ్యాలని డిమాండ్ చేసారు.తరగతికి ఒక ఉపాధ్యాయున్ని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. నేటి కార్యక్రమం లో భాస్కర్ రెడ్డి మరియు జిల్లా కమిటీ ఇటీవల జిల్లా లో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం చెయ్యటం జరిగింది జిల్లా నూతనఅధ్యక్షులు గా రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ మరియు నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి రాజేష్ సతీష్ రాజేందర్ రెడ్డి వెంకటేష్ శెట్టి వనజ చేతన మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

## ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 08 (కల్వకుర్తి) తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి నీ హైదరాబాద్ లో నీ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆలయం నిర్మాణానికి సహకరించాలని కోరిన జేపల్లి గ్రామ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా గోలి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణం కోసం కృషి చేస్త అని ఆయన అన్నారు.వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

# ప్రగతి యువజన సంఘం గణపతి లడ్డూల వేలం 98 వేలు



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 08 (కల్వకుర్తి) కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు, వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి పద కొండు రోజులు ప్రత్యేక పూజలు చేశారు,అశేష భక్తకోటి పూజలు అందుకున్న వినాయకుడు గంగమ్మ ఒడికి చేరాడు. నామస్మరణ, భజనలు, కోలాటాలు, నృత్యాల మధ్య 'వెళ్లిరా.. గణేశా' అంటూ భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది.మొదటి లడ్డు కొన్ రెడ్డి శ్రీను 70,000 వేలకు దక్కించుకోగా,రెండవ లడ్డును గంజి యాదయ్య 28,000 వేలకు దక్కించుకున్నారు.వినాయకుడి ప్రసాదంగా ఉంచిన లడ్డూలకు జరిగే వేలం పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది,వేలంలో లడ్డును దక్కించుకున్న వారికి ప్రగతి యువజన సంఘం సభ్యులు సన్మానించారు.

# పెన్షన్లను పెంచడంలో సీఎం వైఖరిని నిరసిస్తూ రేపు 8వ తేదీన కలెక్టరేట్ ముందు మహా ధర్నా

## .జిల్లా ఇంచార్జి ఆడెపు నాగార్జున మాదిగ



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2023 ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు పెన్షన్ రూ 6000/-రూ' మరియు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికుల తో పాటు మొత్తం చేయూత పెన్షన్లను రూ 4000/- పెంచడంలో నిర్లక్ష్యం చేస్తున్నందుకుగాను నిరసనగా సెప్టెంబర్ 8వ తేదీన కలెక్టర్ కార్యాలయాల ముందు పెన్షన్ దారులతో పెద్ద ఎత్తున మహాధర్నాను చేపడుతామని ఎమ్మార్పీఎస్ ,యం ఎస్ పి అనుబంధ సంఘాల జిల్లా ఇంచార్జి ఆడెపు నాగార్జున మాదిగ మద్దిలేటి మాదిగలు తెలిపారు. నాగర్ కర్నూల్ పట్టణం మరియు నాగనూరు నెల్లికొండా దేశి ఇటిక్యాల ఉయ్యాలవాడ ఎండబెట్ల గగ్గలపల్లి శ్రీపురం నల్లవెల్లి మంతటి బందలపల్లి వనపట్ల గ్రామాలలో వికలాంగులు చేయూత పెన్షన్దారుల సమావేశాలు జరిగాయి ఈ సమావేశాలు ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు గుటా విజయ మాదిగ మండల అధ్యక్షులు భాస్కర్ మాదిగ జిల్లా సీనియర్ నాయకులు నాగయ్య మాదిగల అధ్యక్షతన సమావేశాలు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆడెపు నాగార్జున మాదిగ మద్దిలేటి మాదిగలు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరొక మాట మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వైఖరి ఊసరవెల్లిని తలపిస్తుందని అన్నారు. ఎన్నికలకు ముందు మాకు ఓటు వేయండి వచ్చే నెలలోనే పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవిలో కూర్చొని 22 నెలలు గడిచిన పెన్షన్ రూపాయలు పెంచకుండా కొత్త పెన్షన్ లు ఇవ్వకుండా ఘోరంగా మోసం చేయడం జరిగింది.రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదని నిరూపించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల పైగా పెన్షన్ దారులు ఉన్నారని విషయం మర్చిపోవద్దని అన్నారు. వారి శక్తి ఏమిటో స్థానిక సంస్థ ఎన్నికల్లో నిరూపితం అవుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు పెన్షన్ పెంచితే తెలంగాణలో రేవంత్ రెడ్డి పెంచకపోవడం దుర్మార్గం అని అన్నారు. తక్షణమే రేవంత్ రెడ్డి పెన్షన్ల పెంపుపై ప్రకటన చేయాలని అలాగే ఎన్నో ఏళ్ల నుండి నూతన పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ల విషయంలో ప్రభుత్వంపై పోరాడడంలో ప్రతిపక్ష పార్టీలన్నీ విఫలమయ్యాయి అన్నారు. అందుకే మందకృష్ణ మాదిగ ముందుకు వచ్చి పెన్షన్ దారుల కోసం పోరాటం చేస్తున్నారని అన్నారు. ఆ పోరాటంలో భాగంగానే సెప్టెంబర్ 8న చలో కలెక్టరేట్, 12న ఎమ్మార్వో కార్యాలయాల ముందు ధర్నా, 20 న హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధం , 21 నుండి 26 వరకు గ్రామ పంచాయతీల ముందు ధర్నా, 27న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల దిగ్బంధం మొదలగు ఉద్యమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ పోరాటంలో వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత కార్మికులు గీత కార్మికులు బీడీ కార్మికులు కండరాల క్షీణత కలిగిన వారు మరియు అన్ని రకాల పెన్షన్ దారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు రాజు మాదిగ, కొల్లాపూర్ మండల ఇన్చార్జి నాయకులు వీరపాగ రాములు మాదిగ, పెంట్లవెల్లి మండల ఇన్చార్జి బంకల కురుమయ్య మాదిగ, సీనియర్ నాయకులు పరమేష్ మాదిగ, మరియువృద్ధులు, వితంతువుల, చేయూత పెన్షన్ల దారులు తదితరులు పాల్గొన్నారు

# బీఎస్పీతోనే బీసీలకు న్యాయం జరుగుతుంది.

## రాష్ట్ర కార్యదర్శి రవీందర్



లక్షెట్టిపేట లోకల్ గైడ్:లక్షెట్టిపేట,సెప్టెంబర్ 7: బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తోనే బీసీలకు ముఖ్యంగా బహుజనులైన అన్ని వర్గాల్లోని పేద, మధ్య తరగతి ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ లో నిర్వహిస్తున్న ముఖ్య కార్యకర్తల సమావేశానికి లక్షెట్టిపేట మీదుగా వెళ్తూ చౌరస్తాలోని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్స్ అంటూ రాజకీయం చేయడం వచ్చే స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమేనన్నారు.నిజానికి అసెంబ్లీలో ఎంతమంది బీసీ ఎమ్మెల్యే లు ఉన్నారని ప్రశ్నించారు.జనాభా అధిక శాతం ఉన్నటువంటి బీసీ లకు న్యాయం జరగడానికి ఇంకా ఎన్ని ఏండ్లు బీసీ లు ఎదురుచూడాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడే డాక్టర్ అంబేద్కర్ బీసీ లకు రాజ్యాంగంలో రిజర్వేషన్స్ అమలు చేయాలని రాస్తే నేటికీ ఆ రిజర్వేషన్స్ ఎందుకు అమలు కావడం లేదో బీసీ మేధావులు, ప్రజలు ఆలోచించాలన్నారు.మెజారిటీ వాళ్ళు ఓటు వేస్తే అధికారం అల్ప సంఖ్యాకుల చేతిలో ఎలా ఉంటుందన్నారు.బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరం ఉత్తరప్రదేశ్ లో బీసీ లను, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ తో పాటు అగ్రవర్ణ పేదలను ఏకం చేసి నాలుగుసార్లు ఆ రాష్ట్రానికి బెహన్ మాయావతిని ముఖ్యమంత్రిని చేసిన చరిత్ర రాజ్యాంగం ద్వారానే జరిగిందనే చరిత్రను బీసీ లు అర్థం చేసుకోవాలన్నారు.ఎప్పటికైనా బీఎస్పీ పార్టీనే బీసీ లకు న్యాయం చేస్తుందని పునరుద్ఘాటించారు. అనంతరం రాబోయే రోజుల్లో బీఎస్పీని అన్ని మండల కేంద్రాల్లో బలోపేతం చేసే దిశగా అవగాహన సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల రాజేంద్ర ప్రసాద్,ఉపాధ్యక్షుడు నాగుల కిరణ్ బాబు,బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాగం శ్రీనివాస్, నాయకులు రామిళ్ల మురళి, గాజుల శంకర్, మాతీన్ ఖాన్, కుమ్మరి కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ వ్యతిరేక పోరాటం

## మా భూమి మా హక్కు తొమ్మిదిరేకుల గ్రామ మార్గం గుండా వెళ్లకుండ రీ అలైన్మెంట్ చేయాలి

## మా ప్రాణాలైనా ఇస్తం కానీ భూములు మాత్రం ఇవ్వం



లోకల్ గైడ్ కేశంపేట:మండల పరిధిలోని తొమిదిరేకుల గ్రమ రైతులు అందరు వ్యవసాయం పై పాడి పంటల పై ఆధారపడి రైతులు అందరు జీవనోపాధి జరుపుకోవడం జరుగుతుంది కాబట్టి ప్రభుత్వం దయతలచి మా భూములు మాకు ఇపించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రంగయ్య, మాజీ సర్పంచ్ భీమయ్య, మాజీ సర్పంచ్ బాలరాజు గౌడ్, కర్ణకార్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి మాజీ డిప్యూటీ రాంరెడ్డి, వెంకటరెడ్డి, కృష్ణ రెడ్డి, బుచ్చి రెడ్డి, బాలయ్య,శివకుమార్, సుజీవాన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్రయ్య గౌడ్, కల్వాకోలు తిరుపతి, నరేష్, కుమార్, శ్రీను, శేఖర్, శ్రీశైలం, పల్గొనడం జరిగింది

# జర్నలిస్టుల కు సన్మానం.

## వాసవిక్లబ్ అధ్యక్షులు చిదిరాల.నవీన్ కుమార్




తొర్రూరు (లోకల్ గైడ్)తొర్రూరు వాసవి క్లబ్ ఆధ్వర్యం లో శనివారం వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో తొర్రూరు మండలం లోని వాసవిక్లబ్ ఆర్యవైశ్య జర్నలిస్టలకు సిఎన్ కే ఇన్ఫ్రా డెవలపర్స్ వారి ఆధ్వర్యంలో సన్మానం చేసినారు.కార్యక్రమ లో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు కోశాధికారి గోపారపు నిరంజన్,ఉపాధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సన్మానం పొందిన వాసవియన్ జర్నలిస్టుల తాటికొండ సదాశివ, బిజ్జల వెంకట రమణ,ఇమ్మడి రాంబాబు, చౌడవరపు రాము,మహంకాళి.వెంకటేశ్వర్లు ,కేశెట్టి శ్రీనివాస్ , వల్లపు మధు,నాళం.శ్రీనివాస్ ,దాస సాయి తేజ ,వజినపల్లి వినయ్ ,సన్మానం పొందినారు.

# త్రిపుల్ ఆర్ పై కొనసాగుతున్న రైతుల ఆందోళనలు

## ప్రాణాలను అడ్డు పెట్టుకోనైన మా భూములను కాపాడుకుంటాం



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 08 (కల్వకుర్తి) ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో సంకటోనిపల్లి, వెంకట్రావుపేట, గౌరిపల్లి, జంగారెడ్డిపల్లి, చంద్రధనకు చెందిన సుమారు 50 మంది రైతులు నిరసన వ్యక్తం చేశారు. సన్నకారు రైతులకు నష్టం కలిగించేలా త్రిపుల్ ఆర్ అలైన్మెంట్ను ప్రభుత్వం మార్చిందని, పెద్దల భూములు కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని వారు ఆరోపించారు.స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మాకు ఉన్న రెండు మూడు ఎకరాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటే మా పిల్లల భవిష్యత్తు ఏమవుతుందో అని ప్రశ్నించారు. చావనైనా చస్తాం కానీ త్రిపుల్ ఆర్ నిర్మాణానికి మా భూములను ఇవ్వం అని ముక్త కంఠంగా తెలిపారు. తర్వాత రైతులు హైదరాబాద్, శ్రీశైలం జాతీయ రహదారి పై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రైతులను సముదాయించి పోలీస్ స్టేషన్కు తరలించారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు.

## సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా పోలీస్ శాఖ తరపున ధన్యవాదాలు.సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ .

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.:సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు, శోభాయాత్ర, నిమర్జనం కార్యక్రమాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగాయని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ఉత్సవం ఎలాంటిదైనా అన్ని వర్గాల ప్రజలు సోదరాభావంతో జరుపుకున్నారు, గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకున్న స్ఫూర్తి భవిష్యత్తులో కూడా చూపాలని కోరారు. ఉత్సవం ఏదైనా ప్రజలంతా సంతోషంగా నిర్వహించుకోవాలని జిల్లా పోలీస్ శాఖ తరపున పూర్తి భద్రత రక్షణ ఎల్లప్పుడు కల్పించడం జరుగుతుందని అన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి, జిల్లా పోలీస్ లకు సహకరించిన ప్రజలకు, ఉత్సవ కమిటీలకు, భక్తులకు, ముఖ్యంగా సమయ స్ఫూర్తి చూపిన యువతకు ఎస్పీ కే నరసింహ అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేసిన అన్ని శాఖల అధికారులకు, బందోబస్తు నిర్వహించిన పోలీసు సిబ్బందికి అందరికి అభినందనలు తెలిపారు.

# రాయికల్ లో పెన్షన్ దారుల చైతన్య సమావేశం.

**పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఉపేందర్**

**ఎమ్మార్పీఎస్ ఫరూక్నగర్ మండల ఇన్చార్జ్ జోగు నాగభూషణం ఆధ్వర్యంలో సమావేశం**



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫరూక్నగర్ మండలంలోని రాయికల్ గ్రామంలో పెన్షన్ దారుల చైతన్య సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి వృద్ధాప్య పింఛన్ 4వేలకు, వికలాంగుల పెన్షన్ 6 వేలకు పెంచాలని కోరుతూ జరుగుతున్న అన్యాయం గురించి పెన్షన్ దారులను చైతన్యం చేయడం జరిగింది.ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ ఫరూక్ నగర్ మండల ఇంచార్జి జోగు నాగభూషణం మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసారం శంకరరావు మాదిగలు పాల్గొని ప్రసంగించారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీ మండల నాయకులు కళ్లేపల్లి బాలరాజు మాదిగ, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బిజెపి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ హిందువుల మధ్య ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా వక్రీకరిస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి నైజాంని ప్రజలు తిప్పి కొట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సాగర్ గారు కార్యకర్తలకు పిలుపునిచ్చారుఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయం కార్యాలయంలో తెలంగాణ విలీనం వాస్తవాలు వక్రీకరణలు జరిగిన అంశంపై ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులని కానీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఏమాత్రం సంబంధం లేని బీజేపీ పోరాటంలో మేమున్నామంటూ వక్ర భాష్యాలు చెప్పడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వాములకు జమీందారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటమని కానీ బిజెపి మాత్రం హిందువుల మధ్య ముస్లింల మధ్య జరిగిన పోరాటం అని తప్పుడు సంకేతాలు పంపిస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆయన అన్నారు.. ఒకరు విద్రోహం అని ఒకరు విమోచన అని వాస్తవాలను వక్రీకరిస్తున్నారని ఆయన అన్నారు.. నిజంగా తెలంగాణ సాయుధ పోరాటం విలీనం అని ఆయన అన్నారు. ఇప్పటికైనా వక్ర భాష్యాలు చెబుతున్న బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు దేశ్య నాయక్ ఆంజనేయులు బి ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు నరసింహ పొదిల రామయ్య శంకర్ నాయక్ కొంపల్లి అశోక్ దశరథం తారా సింగ్ నాగరాజు నాయకులు మధు కురుమయ్య మల్లికార్జున్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ బహిరంగ సభ కై స్థల పరిశీలన



కామారెడ్డి,లోకల్ గైడ్ : బిసి డిక్లరేషన్ ను చాటుకోడానికి అధికార కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి పట్టణంలో భారీ బహిరంగ సభను నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది . ఈ మేరకు సభా స్థలాన్ని మంత్రుల బృందం ఆదివారం పరిశీలించారు . సుమారు లక్ష్యం మందిని తరలించాలని అంచనా . అందుకు అనుకూలంగా సభా స్థల వేదిక , విఐపి గ్యాలరి ,ఆయా నియోజక వర్గాల నుంచి వచ్చే ప్రజలు , కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు కూర్చొదానికి సరిపడు ఏర్పాట్ల నిమిత్తం సన్నాహాలు చేయాలని సమాలోచనలు చేస్తున్నారు . కామారెడ్డి లోని ఇందిరా గాంధీ క్రీడా మైదానం మిని స్టేడియం , డిగ్రీ కళాశాల గ్రౌడ్ తో పాటు వాహనాలు నిలుపుటకు విశాలమైన సిఎస్ఐ ఖాళీ స్థలాన్ని పరిశీలించారు . ఈనెల 15న కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న భారీ బహిరంగ సభకు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి ,ఎంపీ సురేష్ షెట్కార్ ,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ , పిసిసి అధ్యక్షులు బి . మహేష్ కుమార్ లతో కలిసి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు స్థల పరిశీలన చేసిన బృందంలో పాల్గొన్నారు . ఇదిలా ఉండగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ ఈనెల 15న కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న భారీ భహిరంగ సభను విజయవంతం చేయాలనీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు , నాయకులకు పిలుపునిచ్చారు.

# నేడు అందుబాటులో యూరియా

మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్ 7(లోకల్ గైడ్):నవాబుపేట్ : నేడు(సోమవారం)1900యూరియా బస్తాలు అందుబాటులో ఉంటుందని మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ మండల సింగిల్ విండో కార్యాలయంలో 600బస్తాలు,కొల్లూరులో 900బస్తాలు,చౌడూరులో 450బస్తాలు యూరియా,నేడు అందుబాటులో ఉంటుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వి్ని చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ఆత్మ రక్షణలో కరాటే ఇది చాలా కీలకపాత్ర



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్)ఆత్మ రక్షణలో కరాటే చాలా కీలక పాత్ర వహిస్తుందని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ సిహెచ్ పుల్లారావు అన్నారు.నాగార్జున కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండ వెంకటేశ్వర కాలనీలోని మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో బెల్టు గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి ,డాక్టర్ పుల్లారావు విచ్చేసి పిల్లలకు సర్టిఫికెట్స్ అందజేశారు. నేటి సమాజంలో చదువు మార్కులు అని పిల్లలకు శారీరక మానసిక క్రీడలకు దూరమవుతున్నారని అన్నా రు... ఒక యంత్రంలా ఉదయాన్నే స్కూల్ కి మళ్ళీ స్కూల్ నుంచి రాగానే టూషన్స్ అంటూ పిల్లలు శారీరకంగా మానసికంగా ఎంతగానో ఊగిపోతున్నారు, అంతేకాకుండా నేటి సమాజంలో చిన్నపిల్లల నుంచి పెద్ద వాళ్లదాకా ఎన్నో అగాత్యాలను చూస్తూనే ఉన్నా మనీ వారు చెప్పారు... కావున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కరాటేని నేర్చుకోవాలని కరాటే నేర్చుకునే విధంగా ప్రతి తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని , ఆదివారం ఇక్కడ కరాటే నేర్చుకుంటున్నటువంటి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో వైట్ బెల్ట్ నుండి బ్లాక్ బెల్ట్ వరకు ఎగ్జామ్స్ నిర్వహించడం జరిగింది. బ్లాక్ బెల్ట్ విభాగంలో పి అన్విత , జి అభిలాష సహస్ర బ్రౌన్ బెల్ట్ వన్ సాయి చరణ్ లో మౌనికఎల్ మౌనిక సచేతన్ బెల్టులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కరాటే జిల్లా అధ్యక్షులు నగేష్ , సెక్రటరీ నాగార్జున, మాస్టర్ సోములు తదితరులు పాల్గొన్నారు



# కొందుర్గు లో కరాటే స్పైరింగ్ క్యాంప్ విజయవంతం

న్యూ మాక్స్ కుంపు ఆధ్వర్యంలో స్పైరింగ్ క్యాంప్ నిర్వహణ

ముఖ్యఅతిథిగా పాల్గొని మాస్టర్ ఖాజా పాషా



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలోని జిఎం పటేల్ గార్డెన్ లో న్యూ మంక్స్ కుంగ్ ఫు ఆధ్వర్యంలో కరాటే స్పైరింగ్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపుకు వివిధ మండలాలకు చెందిన వివిధ గ్రామాల నుండి 100 పైగా విద్యార్థులు విద్యార్థినులు పాల్గొని వారి ప్రతిభను కనబరిచారు. ఇందులో భాగంగా 20 మంది విద్యార్థులు గ్రీన్ బెల్ట్ మరియు 10 మంది విద్యార్థులు ఆరంజ్ బెల్ట్ 10 మంది విద్యార్థులు ఎల్లో బెల్ట్ గ్రేడ్లను సాధించారు .ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫౌండర్ అండ్ టెక్ డైరెక్టర్ ఎంజెఎస్కెఏఐ ఖాజా పాష మాస్టర్ చేతుల మీదుగా బెల్టులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి రామ్, మాస్టర్ జడ్చర్ల సత్యం మాస్టర్ హైదరాబాద్ యోగేష్ యాదవ్ మాస్టర్ షాద్నగర్ మాస్టర్ బాలకృష్ణ స్థానిక మాస్టర్స్ బ్రూస్లి కుంపు మాస్టర్ నందు గిరి నరేష్ రామకృష్ణ రాజు ప్రభు అనిల్ గణేష్ నిర్మల్ గౌతమ్ గణేష్ పాల్గొన్నారని రంగారెడ్డి డిస్టిక్ అసిస్టెంట్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ జిల్లెల్ల రమేష్ మాస్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# రాజకీయ పార్టీల మండల స్థాయి ప్రతినిధులతో సమావేశం




తుర్కపల్లి, సెప్టెంబర్ 7 (లోకల్ గైడ్)జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా తుర్కపల్లి మండలం కు చెందిన ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్లలో అభ్యంతరాలు పరిశీలించిన విషయమై అన్ని రాజకీయ పార్టీల మండల స్థాయి ప్రతినిధులతో నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# వేయి స్తంభాల దేవాలయంలో గ్రహణ కిరణాలు పడకుండా మూసి వేత



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):ఆదివారం రోజు రాహు గ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా చారిత్రాత్మక వేయి స్తంభాల దేవాలయంలో గణపతి పూజ రుద్రేశ్వర స్వామి వారికి లఘున్యాస పూర్వక రుద్రాభిషేకము తదనంతరము మాధ్యాన్నిక సమయంలో మహా నివేదన మహా హారతిలో పూజలు నిర్వహించి పవిత్రమైనటువంటి దర్భతో స్వామివారికి ఎటువంటి గ్రహణ కిరణాలు పడకుండా ద్వారా బంధనంతో దేవాలయాన్ని మూసి వేయడం జరిగింది రేపటి రోజున బ్రాహ్మీ మొత్తంలో గణపతి పూజ సుప్రభాతం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము స్వస్తి పుణ్యాహవాచనము ఉదకశాంతి పారాయణం నిర్వహించి సామూహికంగా అభిషేకాలు నిర్వహించడం జరుగుతుంది. ఎవరైతే కుంభరాశి వారు గానీ లేదా ఏరాశి వారు కూడా గ్రహణ దోష నివారణకై మినములు బియ్యము నెయ్యి సర్ప చంద్రబింబము దానం చేస్తే మంచిది భక్తులు గమనించుకొని తగన జాగ్రత్తలు ఇంట్లో ఉన్న వృద్ధులని పిల్లలని గర్భిణీ స్త్రీలని గమనించుకుంటూ ఎవరు కూడా చంద్రగ్రహణం చూడకుండా ఉండాలని కోరుకుంటూ వేయి స్తంభాల దేవాలయ ప్రధాన అర్చకులు ఉపేంద్ర శర్మ కార్య నిర్వహణ అధికారి అనిల్ పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుంది అన్నారు

# జనజీవన ఫౌండేషన్ కమిటీ ఎన్నిక



నిర్మల్ : లోకల్ గైడ్ :భైంసా పట్టణంలో ఆదివారం ముధోల్ నియోజకవర్గం జనజీవన ఫౌండేషన్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ కి .గౌరవ అధ్యక్షుడు బర్ల రాజ్ కుమార్.అధ్యక్షులుగా కొత్తూర్ శంకర్. ఉపాధ్యక్షుడు.గాడేకర్ గంగాధర్.ప్రధానకార్యదర్శి అంబేకార్ గంగాధర్. కార్యదర్శి గాయక్వాడ్ సాయినాథ్. కోశాధికారిగా చిలింకార్ లక్ష్మన్. సలహాదారుడుగా. పూజారి లక్ష్మన్. శ్రవణ్.గోరేకర్ సంతోష్. సంజు. ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు కొత్తూర్ శంకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారికి కావలసిన అన్ని అవసరాలు సదుపాయాలను ఏర్పరుస్తూ సహాయ సహకారాలు అందించడం ఈ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు..

# మీలాద్ ర్యాలీ విజయవంతం చేయండి.




నిర్మల్ : లోకల్ గైడ్ :మీలాద్ ర్యాలీని విజయవంతం చేయాలని నిర్వాహకులు ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. 5 సెప్టెంబర్ మీలాద్ ఉన్ నబి ఉండెనని గణేష్ నిమజ్జనాలు ఉండడంతొ వాయిదా వేసుకున్నామని పేర్కొన్నారు. ఈ నిర్ణయం మత సామరస్యానికి ప్రతీకగా అంటూ అభిప్రాయపడ్డారు. సోమవారం పట్టణ ప్రియదర్శిని నగర్ నుండి ప్రారంభం కానుందని పట్టణ ప్రధాన విధుల గుండా వెళ్లి తిరిగి మస్జీద్ ఏ ఇక్బాల్ ఉన్నిసా వద్ద ముగుస్తుందని తెలిపారు. ఇందులో మీలాద్ కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షులు ఇసాక్ అలీ, మనజిర్ బుఖారి, అహ్మద్ ఇంతియాజ్ అలీ, సయ్యద్ మూర్తుజ అలీ, సయ్యద్ అన్వార్ పాషా తదితరులు ఉన్నారు

# వృద్ధులు వితంతువులు వికలాంగుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చలో కలెక్టరేట్ మహా ధర్నా

పి ఆనంద్ మాదిగ మహాజన

సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు వికారాబాద్ జిల్లా



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్: వికారాబాద్ కలెక్టర్ మందు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు వగైరా చేయుత పెన్షన్లను 2000 నుండి 4000కు పెంచాలని వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 కు పెంచాలని పూర్తి కండరాల క్షీణిత కలిగిన వారికి 15 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ(08-09-2025) రేపు ఉదయం 11.00 గంటలకి చేయుత పెన్షన్ దారులు మరియు వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళల చే వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వందలాదిమందిచే చలో కలెక్టర్ కార్యక్రమం విజయవంతం చేసుకోవడంలో భాగంగా స్థానిక వికారాబాద్ పట్టణంలో వివిధ వార్డులలో( రాజీవ్ నగర్ కాలనీ మరియు గంగారం ఆలంపల్లి కాలనీలో ) ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి ఆనంద్ మాదిగ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకంటే ముందు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు వికలాంగుల పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి 20 నెలలు గడిచిన వృద్ధులు వితంతువులు వికలాంగుల పెంచాల్సిన పెన్షన్ పెంచకుండా ఎన్నో కార్యక్రమాలకు నిధులు వెచ్చిస్తున్న రేవంత్ రెడ్డి గారికి పెన్షన్ దారుల పైన ఉన్నటువంటి బాధ్యత అనేది ఏ మాత్రం లేదనే విషయం అర్థమవుతుంది అందుకే గౌరవ శ్రీ మందకృష్ణ మాది గారు వేలాది మందితో మహాధర్నా కార్యక్రమాలకు పిలిపి ఇవ్వడం జరిగింది దాంట్లో భాగంగానే రేపు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ పెద్దలకు కనువిప్పు కలిగింపజేసి పెన్షన్లు సాధించుకుంటామని అప్పటికిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించుకుంటే ఈ నిరసన కార్యక్రమాలు ఉదృతం చేసి పెన్షన్లు పెంచే విధంగా మీ వైఖరి మారేవరకు పోరాటం ఆగదని భవిష్యత్తులో తీసుకునే ఉద్యమ కార్యచరణలో భాగంగా జరగనున్న పరిణామాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరిస్తూ తక్షణమే పెంచుతామన్న పెన్షన్లను పెంచి ఎన్నికలకు వెళ్లాల్సిందిగా గుర్తు చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్ మాదిగ చేత పెన్షన్దారులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ అమలయ్యాకనే స్థానిక సంస్థల ఎన్నికలు

పిసిసి అధ్యక్షుడు

బి . మహేష్ కుమార్ గౌడ్ వెల్లడి

కామారెడ్డి ,లోకల్ గైడ్ : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలయ్యాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామని పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్?కుమార్? గౌడ్? వెల్లడించారు .బీసీ బిల్లు ఆమోదంపై బీజేపీ నేతల భాగోతాన్ని బయటపెట్టేందుకే ఈ నెల 15 న కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ అమలు సభ నిర్వహిస్తున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని శుభం కన్వెన్షన్ హాలులో ఆదివారం నిర్వహించిన బీసీ బిల్లు సభ నిర్వహణ ఏర్పాట్ల పై ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కామారెడ్డి పట్టణం భారీవర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొందని, సీఎం రేవంత్?రెడ్డితో పాటు తాను కూడా ఏరియల్ సర్వేకు వచ్చానని, వాతావరణం అనుకూలించక ఇక్కడ దిగలేకపోయామన్నారు. నాడు కామారెడ్డి వస్తున్నప్పుడు సీఎం తనతో పీసీసీ చీఫ్ పదవి చేపట్టి ఎన్ని రోజులైందని అడిగారని, ఈనెల 15తో ఏడాది అవుతుందని చెప్పానన్నారు. దాంతో అదే రోజు కామారెడ్డిలో బీసీ రిజర్వేషన్ అమలుపై సంబరాలు జరిపేందుకు సభ నిర్వహిద్దామని నిర్ణయించారని గుర్తు చేశారు. బిసి డిక్లరేషన్ తో రాహుల్ గాంధీ ఈదేశ భవిష్యత్తు అని తెలిపారు. ఈ దేశ జనాభాలో ఏ వర్గం ఎంత శాతం ఉంటారో అంతే శాతం ఫలాలు వారికి అందాలని రాహుల్ గాంధీ చెప్పారన్నారు. ఇప్పుడు ఇదే విధానంపై దేశమంతా ఉద్యమం నడుస్తుందని , ఆ ఉద్యమానికి ఊపిరి పోసింది సీఎం రేవంత్ రెడ్డి అని తెలిపారు. 1930 తర్వాత కుల సర్వే జరిగింది తెలంగాణలో మాత్రమేనన్నారు. కులసర్వేలో బీసీలు 56.33 శాతం, ఎస్టీలు 15శాతం, ఎస్సీలు 10.20 శాతం, అగ్రవర్ణాలు 10-15 శాతం ఉన్నట్టు తేలిందన్నారు.

### కామారెడ్డిలోని డిక్లరేషన్?కు పునాది...

బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్ చేసింది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు . కాంగ్రెస్ పార్టీలో బీసీలు కాకుండా ఇతర నాయకులు ఉన్నా బీసీ రిజర్వేషన్?కు మద్దతు తెలిపారని, అది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని పేర్కొన్నారు. ఆ మాట నిలబెట్టుకునేలా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు విద్య, ఉపాధిలో 42 శాతం కల్పిస్తూ తీర్మానం చేసిందన్నారు.

### దేవుడి పేరుతో బీజేపీ ఓట్లు అడుక్కుంటోంది...

బీసీ బిల్లు చట్టం కాకుండా బీజేపీ నాయకులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. బీసీ బిల్లును అడ్డుకుంటున్న నాయకుల భరతం పట్టడానికి, వారి బాగోతం బయట పెట్టడానికే కామారెడ్డి సభ నిర్వహిస్తున్నామన్నారు. లక్షల మంది సభకు వచ్చి బండి సంజయ్, కిషన్ రెడ్డి బాగోతాలకు తెర దించుతారని తెలిపారు. బీజేపీ నాయకులంటే దేవుడి పేరుతో ఓట్లడుక్కునే బిచ్చగాళ్లని తాను గతంలోనే చెప్పినట్టు గుర్తు చేశారు. దేవుడి పేరు లేనిదే వాళ్లకు ఓట్లు రాలవన్నారు.ఏనాడైనా బండి సంజయ్ సికింద్రాబాద్?లో పరిశ్రమ పేరుతో అంబర్?పేట్?లో పనులు చేయించాననే పేరుతో ఓట్లు అడిగే దమ్ము ఉందా అని పీసీసీ చీఫ్? ప్రశ్నించారు. శ్రీరాముడు, శివుడు, ఆంజనేయుని పేర్లతో తప్ప ఓట్లడిగే పరిస్థితి లేదన్నారు. తెల్లారి లేస్తే కరీంనగర్ గుడుల చుట్టూ తిరిగి ఓట్లడుక్కుంటాడాని విమర్శించారు. తాము కూడా పూజలు చేస్తామని, ఏనాడు దేవుని పేరుతో ఓట్లడగలేదన్నారు.

### కాంగ్రెస్? సిద్ధాంతం మాటమీద నిలబడుతుంది

తమ సిద్ధాంతం చెప్పిన మాట మీద ఉండటం , చేసిన పని మీద ఓట్లడగడం అని బొమ్మ మహేశ్?కుమార్? గౌడ్? అన్నారు. అందుకే చొప్పదండి సభలో ఆరు గ్యారెంటీలపై హామీ ఇస్తే ప్రజలు గెలిపించారని తెలిపారు. “బండి సంజయ్ క్షేత్రస్థాయిలోకి రా.. ఇద్దరం కూడా సెక్యూరిటీ వదిలి జనాల్లో తిరుగుదాం. ప్రజలు ఎవరిని గుర్తిస్తారో చూద్దామని” సవాల్ విసిరారు. పనికిమాలిన మాటలు చెప్పి ఇంకా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.రెడ్డి వర్గానికి చెందిన సీఎం బీసీ రిజర్వేషన్ కోసం ఎంతగా తపిస్తున్నారో మంత్రివర్గ సభ్యులకు తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏమాట ఇచ్చినా అది అందరికీ శిరోధార్యమన్నారు. ఇవాళ మోదీని పట్టుకుని బిల్లు మరొక మూడేళ్లు ఆపుతారేమో, ఆ తర్వాత ప్రధాని రాహుల్?గాంధీ అని స్పష్టం చేశారు. తాత్కాలికంగా మాత్రమే బిల్లును ఆపగలరని పేర్కొన్నారు.

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం.....

బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామని, బీజేపీ వ్యవహారం, దొంగవైఖరిని 15న జరిగే కామారెడ్డి సభలో యావత్ తెలంగాణకు తెలియజేస్తామన్నారు. బండి సంజయ్, అర్వింద్?, ఈటల రాజేందర్? బిల్లు ఆమోదం కోసం ఎందుకు ప్రయత్నించడం లేదన్నారు. బండి సంజయ్?కి తాను ఛాలెంజ్ చేస్తున్నానని, నిజంగా బీసీ పౌరుషం ఉంటే తాము చేసిన తీర్మానాన్ని చట్టబద్ధం చేయాలన్నారు. బీజేపీ తలుచుకుంటే ఒకేరోజు బిల్లుకు చట్టబద్ధత వస్తుందన్నారు. ప్రధాని



మోదీ పుట్టుకతో బీసీ కాదని, అందుకే ఆయనకు బీసీలపై ప్రేమ లేదన్నారు. అందుకే కేంద్రంపై శంఖారావం పూరించేలా కామారెడ్డి సభలో సమరభేరి మోగిస్తామన్నారు.

### లిక్కర్? రాణిగా జిల్లాకు చెడ్డపేరు తెచ్చారు

నిజామాబాదు జిల్లాకు కోడలిగా కవితను అభిమానిస్తామని, కాని లిక్కర్?రాణిగా జిల్లాకు ఆమె చెడ్డపేరు తెచ్చారని పీసీసీ చీఫ్? పేర్కొన్నారు. కవిత స్వయంగా బీఆర్?ఎస్? అవినీతిని చెప్తుంటే ఆనందంగా ఉందన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆయన విమర్శించారు. కాళేశ్వరం, భూముల పేరిట దోచుకున్నారని పదేపదే తాము చెప్తూనే ఉన్నామని, కేసీఆర్ కూతురు కవితే తాము దోచుకున్నామని, పదేళ్లు లూటీ చేశామని చెప్పిందన్నారు.ఇన్నాళ్లుగా లేనిది ఇప్పుడు వాటాల్లో తేడా రావడంతోనే అవినీతి బయటపడిందన్నారు. దోచుకున్న దాంట్లో ఎక్కువ వాటా కవితకు ఆమె అన్నకే రావాలని, ఎక్కువ వాటా హరీష్ రావుకు, సంతోష్ రావుకు ఎట్లా వెళ్తుందని కవిత బాధ అని ఆయన ఎద్దేవా చేశారు. కవిత బీఆర్?ఎస్?నుంచి బయటకు రావడం కేసీఆర్? ఆడిస్తున్న నాటకమేనన్నారు. కాళేశ్వరంపై అవినీతి జరిగిందని 90 శాతం ప్రజలు నమ్ముతున్న సమయంలో ప్రజల దృష్టి మళ్లించడం కోసమే కుటుంబ తగాదాలను తెరపైకి తెచ్చి ఉంటారన్న అనుమానం వస్తోందని బొమ్మ మహేశ్?కుమార్? గౌడ్? స్పష్టం చేశారు.

### ఆ కుటుంబంలో అందరూ దొంగలే...

కుటుంబం అంతా దొంగలేనని, దొంగల ముఠా రాష్ట్రాన్ని దోచుకుందని, మరోసారి రాష్ట్రాన్ని ఏలుకుందామని ఆలోచన కల్వకుంట్ల కుటుంబానికి ఉందన్నారు. కేసీఆర్? పదేళ్లలో 40 ఏళ్ళు ముఖ్యమంత్రిగా చేసినంత దోచుకున్నారని ఆరోపించారు. అంతా దోచుకున్న పార్టీ ఇవాళ బజార్లో పడి కొట్టుకుంటే మళ్ళీ ఆదరిస్తామా అని ప్రశ్నించారు. ఏడాది కిందటే అన్నాచెల్లెళ్ల తగాదాలు, కుటుంబ గొడవలు లేనప్పుడే రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ ఉండదని తాను చెప్పానని, ఈరోజు నిజం అయిందన్నారు.

### కనీవినీ ఎరుగని రీతిలో కామారెడ్డి లో సభ

కామారెడ్డి పట్టణంలో ఈనెల 15 న నిర్వహించే సభ కనీవినీ ఎరుగని రీతిలో ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జనగణన, కులగణన శాస్త్రీయ బద్దంగా చేశామని తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని కారుకూతలు కూసినా, కుట్రలు చేసినా, గుడ్డ కాల్చి మీద వేసినా చిత్తశుద్ధితో బీసీ బిల్లు తీర్మానం చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా ముందుకు వెళ్తున్నామన్నారు. సభను విజయవంతం చేయడానికి లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని కోరారు.

### నిబద్ధతతో బీసీ రిజర్వేషన్ అమలు

నీతి, నిజాయితీతో, నిబద్ధతతో బీసీ రిజర్వేషన్ అమలు చేస్తున్నామని రాష్ట్ర మంత్రి సీతక్క తెలిపారు. రాష్ట్రం పంపిన బిల్లును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకుంటూ రాజకీయం చేస్తుందన్నారు. కులగణనలలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొనలేదన్నారు. సోషల్ ఇంజినీర్, సోషల్ జస్టిస్ జరగాలని బీసీలకు పదవుల పంపకం చేశామని, బీసీలంతా కంకనబద్ధులై సభకు తరలిరావాలని కోరారు.

### బీసీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

బీసీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదిస్తూ తీర్మానం చేశామన్నారు. తీర్మానాన్ని ఆమోదం కోసం రాష్ట్ర గవర్నర్ కు పంపిస్తే అక్కడినుంచి రాష్ట్రపతి ఆమోదం కోసం వెళ్ళిందని, బిల్లు ఆమోదం చేయకుండా కేంద్రం మోకాలడ్డు పెడుతోందని ఆరోపించారు.

### మేం హామీని నిలబెట్టుకున్నాం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని కామారెడ్డి ద్వారా ఎన్నికల్లో ప్రకటించామని, ఇచ్చిన హామీ ప్రకారం తీర్మానం చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. బిల్లు ఆమోదం కోసం జంతర్ మంతర్ వద్ద ధర్నా కూడా చేశామని, బీసీ బిల్లుకు ఇతర పార్టీలు మద్దతిచినా బీజేపీ అడ్డుపడుతోందన్నారు. బీసీల బిల్లుకు కేంద్రం చట్టం తేవాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లు పోరాటం కోసం సమరభేరి మోగించాలని కామారెడ్డిలో సభ నిర్వహిస్తున్నామని, ఈ సభ ద్వారా కేంద్రానికి సంకేతం పంపాలన్నారు.

### కామారెడ్డి లో బిసి సభ దద్దరిల్లాలి

కామారెడ్డిలో నిర్వహించే బీసీ సభ దద్దరిల్లిపోవాలని, దాంతో కేంద్రం గుండెల్లో రైళ్లు పరుగెత్తాలని మంత్రి వాకాటి శ్రీహరి అన్నారు. బీసీల ఐక్యత మరోసారి ఛాటి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు పి . సుదర్శన్ రెడ్డి, డా :ఆర్ . భూపతి రెడ్డి, మదన్ మోహన్ రావు, లక్ష్మీకాంతా రావు, ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాలరాజు, నుడా ఛైర్మన్? కేశ వేణు, సీనియర్? నాయకులు నరాల రత్నాకర్?, ఆకుల లలిత, అరికెల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్ )..నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినం సందర్భంగా మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరాన్ని నల్లగొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి కె. శివరాం రెడ్డి మాట్లాడుతూ ప్రవక్త కరుణ, మానవత్వం, సత్యనిష్ఠలను స్మరించారు...యువత ప్రవక్త అడుగుజాడల్లో నడిచి సమాజానికి సేవ చేయాలని కోరారు.మిలాద్ కమిటీ ప్రతి ఏడాది దాదాపు 15 సంవత్సరాలుగా రక్తదాన శిబిరాలు నిర్వహించి ఎన్నో ప్రమాదాల బారిన పడ్డ రోగులకు రక్తాన్ని అందించి రక్తదాతలుగా నిలుస్తున్నారని మిలాద్ కమిటీ పై ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ వన్ టౌన్ సిఐ ఎమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మరియు మిలాత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రశాంత్ కాలనీలో రూ. 43000 వేలకు వినాయకుడి లడ్డూను సొంతం చేసుకొన్న అల్లు మల్లారెడ్డి



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ): నవరాత్రులు పూజలు అందుకున్న విఘ్నేశ్వరుడి లడ్డు ( మహా ప్రసాదాన్ని ) సొంతం చేసుకునేందుకు భక్తులు పోటీ పడుతుంటారు. ఈ లడ్డును తీసుకొంటే తమకు అన్నింట్లో శుభం కలుగుతుందని భావించిన అల్లు మల్లారెడ్డి అనే భక్తుడు ప్రశాంత్ కాలనీలో జై హనుమాన్ గణేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుని లడ్డూను ఆయన వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ పోటీలో పలువురు భక్తులు వేలం పాటలో పాల్గొనగా తను ఏమాత్రం తగ్గకుండా వినాయకుడి లడ్డును 43 వేలకు కైవసం చేసుకున్నాడు. ఈ కార్యక్రమంలో జై హనుమాన్ గణేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు పోయిల లోకేష్, శ్రావణ్ గుప్తా, రోహిత్ మిశ్రా, ప్రణయ్ పట్వారి, ప్రశాంతి యాదవ్, కోయిల హరీష్, సాయి గుప్తా, నరేష్ లోహి, ఋషి, రాహుల్, సతీష్, రమేష్, బద్దం శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ ముదిరాజ్, ప్రవీణ్ ముదిరాజ్, సాయిబాబా ముదిరాజ్, ప్రశాంత్ ఠాకూర్ భక్తులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



లక్ష్మీదేవిపల్లి(లోకల్ గైడ్): పురుగుల మందు తాగి వ్యక్తి బలవన్మరణం పాల్పడిన సంఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసులు,బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని హేమచంద్రపురం గ్రామానికి చెందిన ఎల్లావుల యాదగిరి(46) ఆదివారం ఉదయం పురుగుల మందు తాగగా అది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం పోలీసులు కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. ఎస్సై రమణారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## వినాయక లడ్డూ విజేత ముస్లిం మహిళ. సర్వమతాలు ఒకటేనని చాటేందుకే: మహమ్మద్ అఫ్రీన్



నిర్మల్ : లోకల్ గైడ్ :జిల్లా కేంద్రంలో వినాయక సందర్భంగా జరిగిన లడ్డూ వేలం పాటలో అరుదైన ఘటన చోటు చేసుకుంది. ఒక ముస్లిం మహిళ నిర్భయంగా వేలంపాటలో పాల్గొని రూ. 1,88,888 కు పాట పాడి లడ్డూను దక్కించుకుంది. ఈ అరుదైన ఘటనకు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్ శివాజీ యూత్ వినాయక మండలి వేదిక అయింది. వృత్తిరీత్యా న్యాయవాది అయిన మహమ్మద్ అఫ్రీన్ నిర్మల్ పట్టణంలోనిఈద్గాం ప్రాంతంలో ఇంటర్నెట్ సర్వీసెస్ నడుపుతున్నది. సర్వ మతాలు ఒకటేనని చాటి చెప్పేందుకే లడ్డూ వేలంపాటలో పాల్గొన్నట్లు ఆమె తెలిపింది. లడ్డూ దక్కించుకున్న మహమ్మద్ అఫ్రీన్ కు వినాయక మండలి సభ్యులు ఘనంగా సత్కరించారు. నిర్మల్ జిల్లావాసులు ఆమెను అభినందించారు.

## మంత్రుల ఆకస్మిక తనిఖీ



కామారెడ్డి ,లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం జంగంపల్లిలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి , పొన్నం ప్రభాకర్ లు ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు . పాఠశాల నిర్వహణ తీరును పరిశీలించారు . విద్యార్థినులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు .విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని,విధిగా మెనూ పాటించాలని మంత్రులు సూచించారు .పాఠశాలలో బుష్ క్లియర్ చేయాలని సూచించారు. విద్యార్థులకు పాఠ్యప్రణాళిక ఎక్కడి వరకు పూర్తయింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని నిర్దేశించుకోనీ విజయం దిశగా సాగాలని సూచించారు. విద్యార్థినులు మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లో నైపుణ్యాలు నేర్చుకోవాలని ,క్రీడల్లో రాణించాలని అన్నారు .విద్యార్థులకు విధిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని మంత్రులు ఆదేశించారు.



## బీసీ కు న్యాయం చేస్తాం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మహబూబ్ నగర్ టౌన్ సెప్టెంబర్ 7(లోకల్ గైడ్): ముదిరాజ్ లో సమస్యలు తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముదిరాజ్ లకు బిసి డి నుంచి బిసి ఎ లోకి మార్చాలని స్థానిక అంబెద్కర్ కళాభవన్ లో తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా గర్జన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ముదిరాజ్ రిజర్వేషన్ సమస్యను గత ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించినది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నారాయణ పేట వేదిక గా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ లను బిసి డి నుంచి బిసి ఎ లోకి మార్చుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మీ సమస్య వీలైనంత త్వరగా సాకారం అవుతుందని ఆయన చెప్పారు. మన ముదిరాజ్ బిడ్డ వాకిటి శ్రీహరి ఇప్పుడు రాష్ట్ర మంత్రిగా ఉన్నారు. మంత్రి తో చర్చించి సూచనలు సలహాలు తీసుకొని ముందుకు పోతామన్నారు.మీ సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను , ఎమ్మెల్యేలను కలుపుకొనిపోయి వీలైనంత త్వరగా పరిష్కారించేందుకు నా బాధ్యత గా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు లో ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బోర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దోరెపల్లి లక్ష్మి రవీందర్, మైత్రి యాదయ్య, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గోనెల శ్రీను, ముదిరాజ్ సంఘం పట్టణ మహిళా అధ్యక్షురాలు సునీత, నాయకులు ఎన్ శ్రీనివాసులు, వెంకటయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు



## నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఉపాధి అవకాశాలు

రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ) : రంగారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశలను కల్పించేందుకు ఈనెల 9వ తేదీన ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2:30 వరకు రంగారెడ్డి జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఉద్యోగమేళను నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారిని జయశ్రీ ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ మల్లేపల్లి శాంతినగర్ లోని ఐటిఐ కార్యాలయంలో ఈ ఉద్యోగమేలను ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. రిటైల్, ఈ కామర్స్, బ్యాంకింగ్, వాయిస్ అండ్ నాన్ వాయిస్ ప్రాసెస్, నాన్ ఐటి, ఫార్మా, మ్యానిఫ్యాక్చరింగ్, రంగాలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ ఉద్యోగాలలో చేరేందుకు 10, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఐటిఐ అండ్ డిప్లొమా పూర్తిచేసిన 18 నుంచి 30 ఏళ్లలోపు వయసు గల నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఇతర వివరాల కోసం ఫోన్ 9063099306, 8977175394 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన జండా బాలాజీ జాతర



నిజామాబాదు ,లోకల్ గైడ్ :నిజామాబాదు నగరంలోని జెండా బాలజీ ఆలయంలో 15 రోజులుగా పాటు కొనసాగిన జాతర ఆదివారం తో ప్రశాంతంగా ముగిసింది. ప్రతి ఏటా ఈ జండా బాలాజీ జాతర నిర్వహణకు ఓ ప్రత్యేక ఉంది . ఇది ఆనవాయితీగా కొనసాగుతూ వస్తుంది . ఇక ఈసారి వంశపారంపర్య అర్చకులు అజయ్ సంగ్వాయి, సంజయ్ సంగ్వాయి, విజయ్ సంగ్వాయ్ నేతృత్వంలో బాలాజీ (వెంకటేశ్వర ) స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పౌర్ణమి రోజు సాయంత్రం జెండాతో పాటు ఉత్సవమూర్తులను శోభాయాత్రగా పూలాంగ్ సమీపంలోకి తరలించడం ఆనవాయితీ. కాగా ఈ సారి చంద్రగ్రహణం ఉండడంతో పౌర్ణమి రోజు ఆదివారం ఉదయాన్నే జెండాను ఊరేగించారు. ఆలయం నుంచి సిర్నాపల్లి గడి, గోల్ హనుమాన్ మీదుగా జెండాను తీసుకెళ్లి పూలాంగ్ బ్రిడ్జి సమీపంలో ప్రతిష్ఠించారు. ఆదివారం పౌర్ణమి కావడంతో దర్శనానికి అనుమతి లేదని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా సందర్శించి పూజలు నిర్వహించారు . జండా జాతర ఊరేగింపులో పాలుపంచుకున్నారు . ఎమ్మెల్యే వెంట ఆలయ కమిటీ ఛైర్మన్ ప్రమోద్, ఈవో వేణు తదితరులు పాల్గొన్నారు.దర్శించుకున్న పీసీసీ అధ్యక్షుడుపీసీసీ అధ్యక్షుడు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ ఆదివారం ఉదయం జెండా జాతరలో పాల్గొన్నారు. బాలాజీ ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, జెండాను దర్శించుకున్నారు. సంప్రదాయంగా వస్తున్న జాతరలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం ఆలయ పండితులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం ఇచ్చారు.



## తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకురాలికి చేయూత అందించిన రేగా కాంతారావు

### రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా సాయం

### నెల వారి మందుల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం



కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గత నెలలో తెలంగాణ విద్యార్థి, ఉద్యమ నాయకురాలు జాడి మంజుల అనారోగ్య పరిస్థితి తెలుసుకొని ఇంటికి వచ్చి పరామర్శించిన విషయం అందరికి తెలిసిందే...అయితే అనారోగ్య పరిస్థితికి మాట ఇచ్చిన ప్రకారం మంజులకు నెలకు మందులు పది వేల రూపాయలు ఖర్చు అవుతున్నాయని తెలుసుకొని పార్టీ కార్యాలయంలో మంజుల భర్త జంపన్న( జర్నలిస్ట్)కు రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా చెక్ అందజేశారు.మా పినపాక నియోజకవర్గం ఆడబిడ్డ కాబట్టి తప్పకుండా మా తరఫున, పార్టీ తరఫున సహకారం ఉంటుందని గుర్తు చేశారు.ఉద్యమ నాయకురాలు మంజులకి పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు మానవతా దృక్పథంతో అండగా ఉండాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యాలయం, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కర్నే మురళి, ఐజేయు జిల్లా అధ్యక్షులు ఈమంది ఉదయ్ కుమార్, ఆర్గనైజర్ కార్యదర్శి ఏర్పుల సుధాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## రైతు వేదికలో మెడికల్ క్యాంపు





కామారెడ్డి,లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లాలో అధిక వరదలు సంభవించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆహ్వానం మేరకు వరుసగా రెండవ రోజు ఆదివారం జిల్లాలో రామకృష్ణ మట్ ఆధ్వర్యంలో లింగంపేట మండలంలోని పోల్కంపేట్ రైతువేదికలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు . ఈ క్యాంపులో బల్కంపేట్, పోల్కంపేట్ తండా, కోమటిపల్లి పోతాయిపల్లి, కన్నాపూర్, సుమారు 252 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి దగ్గు, జలుబు,నొప్పులు, బిపి, షుగర్ తదితర వ్యాధులకు మెడిసిన్ అందించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మట్ ప్రతినిధులతో పాటు ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి, స్థానికత తాసిల్దార్ , ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డి పట్టణంలోని జి.ఆర్ కాలనీలో రామకృష్ణ మట్ వారు వైద్య శిబిరం నిర్వహించి జిఆర్ కాలనీకి చెందిన 63 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలందించారు. అలాగే రామారెడ్డి మండల కేంద్రంలో రామకృష్ణ మట్ వారు నిర్వహించిన వైద్య శిబిరంలో 125 మందికి వైద్య సేవలు అందించారు.

## అడవి వరాహం మాంసం అమ్ముతున్న 5గురి అరెస్టు....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని చర్లపల్లి గ్రామ సమీపంలో ఆదివారం కొంతమంది వ్యక్తులు అడవి వరాహం మాంసం అమ్ముతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎఫ్ ఆర్ ఓ పూర్ణ చందర్ తెలిపారు.గ్రామ సమీపంలో హేమంత్,ప్రవీణ్,వి కిరణ్,జి కిరణ్,అరుణ్ లు అడవి వరాహం మాంసం అమ్ముతుండగా వారిని పట్టుకొని విచారించగా వారి వద్ద అడవి వరాహం మాంసం లభించినట్లు ఎఫ్ ఆర్ ఓ తెలిపారు.దర్యాప్తు నిమిత్తం అడవి వరాహం మాంసం,నిందితులను రేంజ్ ఆఫీస్ కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ దాడిలో డిఆర్ఓ గౌరీ శంకర్,ఎఫ్ఎస్ఓలు శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారని ఎఫ్ ఆర్ ఓ తెలిపారు.

## సమ్మెబాట పట్టిన మిషన్ భగీరథ కార్మికులకు

### మద్దతుగా నిలిచిన సీపీఐ

### ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద డివిజన్ కార్యదర్శి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం : లోకల్ గైడ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం, పర్ణశాల త్రాగునీటి శుద్ధి కేంద్రం వద్ద 3 నెలల నుండి జీతాలు ఇవ్వక సమ్మెబాట పట్టిన మిషన్ భగీరథ కార్మికులకు మద్దతుగా సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద అనుబంధ సంఘం, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ వేతనాలు చెల్లించే వరకు సమ్మె విరమించ వద్దని కోరారు. కార్మికులకు తక్కువ జీతంతో గొడ్డు చాకిరి చేయించు కుంటుందని, ఈ ప్రభుత్వం జీతాలు సమయానికి ఇవ్వకపోతే వారి కుటుంబాలు బతకటం ఎట్లా అని, వెంటనే వారి జీతాలు వారికి ఇవ్వాలని, మిషన్ భగీరథ కార్మికులకు జీతాలు పెంచాలని, వారికి పని భారం తగ్గించాలని, కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు, పెండింగ్ లో ఉన్న వేతనాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు నాగేష్ సమ్మెకు నాయకత్వం వహించారు. సందీప్ తోటి కార్మికులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు పై స్థానిక హిందు ఉత్సవ సమితి,కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు.శనివారం హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వేదికపై మత విద్వేషాలను రెచ్చగొడుతు ప్రజల మధ్య అలజడి సృష్టించే వాతావరణం కలగజేస్తు స్థానిక శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు పై అసత్య ఆరోపణలు చేశారని ఆరోపించారు.మాజీ శాసనసభ్యులు,ఆయన అనుచరుల పై హిందుత్వవాదులు,చత్రపతి శివాజీ అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు.

# మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దు

కంటి సమస్యతో బాధపడుతున్న వారికి కార్పొరేట్ వైద్యం.
ఇప్పటికే 7 విడతల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 1116 మందికి ఆపరేషన్లు పూర్తి.
నియోజకవర్గంలో నిరంతర ప్రక్రియ గా కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ.
8 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో 8వ విడత ఉచిత వైద్య శిబిరాన్ని , మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదివారం జ్యోతి ప్రజలన చేసి ప్రారంభించారు.మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దనే ఆలోచనతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు భారీ స్పందన వస్తోంది.మునుగోడు నియోజకవర్గంలో ఇప్పటికే నిర్వహించిన 7 ఉచిత కంటి వైద్య శిబిరాలలో 4827 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 1116 మందికి కంటి ఆపరేషన్లు సక్సెస్ ఫుల్ గా పూర్తి చేశారు . సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన 8 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరానికి మండలంలోని 28 గ్రామ పంచాయతీల నుండి 50 సంవత్సరాల పైబడిన వారు పెద్ద సంఖ్యలో వచ్చి తమకండ్లను పరీక్షించుకున్నారు. కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆపరేషన్లకు ఎంపికైన వారిని వెంటనే బస్సులలో హైదరాబాద్ కు తరలించారు.కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫీనిక్స్ ఫౌండేషన్ మరియు శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.

# ఉమ్మడి జిల్లాలో ఆలయాల మూసివేత





నిజామాబాదు ,లోకల్ గైడ్ : పౌర్ణమి రోజు సంపూర్ణ చంద్రగ్రహణం నేపథ్యంలో ఆదివారం ఉదయం ఉమ్మడి నిజామాబాదు ,కామారెడ్డి జిల్లాలోని ఆలయాలను



మూసివేశారు. నిజామాబాదు జిల్లా కేంద్రంలోని నీలకంతేశ్వరాలయం , జెండా బాలాజీ ,గోల్ హనుమాన్ . ఖిల్లా రామాలయం , అయ్యప్ప దేవాలయం , శంభుని గుడి తో పాటు బోధన్ చక్రేశ్వరాలయం , బీర్కూర్ ఉత్తర వెంకటేశ్వరాలయం ,ఆర్మూర్ సిద్దులగుట్ట , సారంగాపూర్ హనుమాన్ తదితర ఆలయాలను ఉదయం పూజలు నిర్వహించిన అనంతరం మూసి వేశారు.తిరిగి సోమవారం సంప్రోక్షణ చేసిన అనంతరం నిత్య పూజలు చేయనున్నారు. రాత్రి 9 గంటల 30 నిమిషాలకు గ్రహణం ప్రారంభమవుతుందని వేద పండితులు తెలిపారు. సుమారు మూడు గంటల పాటు గ్రహణం పడుతుందని, సంపూర్ణ చంద్రగ్రహణం కనబడుతుందని పేర్కొన్నారు. ఆదివారం అర్ధరాత్రి ఒకటిన్నరకు గ్రహణం ముగిసిన తర్వాత దేవాలయాలను శుద్ధి చేస్తారని తెలిపారు . సోమవారం తెల్లవారు జాము నుండి ఎదావిదిగా నిత్య పూజలు కొనసాగనున్నాయి .

# షబ్బీర్ అలీ కారు కు ప్రమాదం




కామారెడ్డి ,లోకల్ గైడ్ : కామారెడ్డి లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ వాహనం (కారు ) ఆదివారం ప్రమాదానికి గురైంది . ఆ కారులో షబ్బీర్ అలీ లేకపోవడం గమనార్హం . కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో బీసీ సభ కోసం స్థలాన్ని ఆదివారం మంత్రుల బృందం పరిశీలించింది. అనంతరం మంత్రుల బృందానికి సంబంధించిన కాన్వాయి శుభం కన్వెన్షన్ హాలుకు బయలుదేరింది. అయితే కాన్వాయిలో ఓ కారు మరొక కారును ఓవర్?టేక్? చేసేక్రమంలో షబ్బీర్ అలీ కారు డివైడర్?ను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారుకు ఒకవైపు గీతలు పడ్డాయి. అయితే కారులో మంత్రులెవరు లేరని, పీఏలు, గన్?మెన్లు ప్రయాణిస్తున్నారు . కారు ఓ వైపు కొంత నొక్కులు , గీతలు పడ్డా ,అందులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలిపారు . కారు డ్రైవర్ అప్రమత్తతతో చాకచక్యంగా కారును అదుపు చేయడం వాల్ల పెను ప్రమాదం తప్పిందని కాంగ్రెస్ శ్రేణులు వెల్లడించారు .

# భూమికి రైతుకు మధ్య భావోద్వేగ అనుబంధం ఉంటుంది అది విడదీయలేనిది

**భూమి అంటే వ్యవసాయం ఒక్కటే కాదు,అది ఒక స్టేటస్.ఆర్ ఆర్.ఆర్ లో మునుగోడు నియోజకవర్గం రైతులే అత్యధికంగా భూములు కోల్పోతున్నారు. ఓ ఆర్ ఆర్ నుండి, ఆర్ ఆర్ ఆర్ మధ్య అన్ని చోట్ల సమానమైన పొడవు ఉండాలి. కానీ మునుగోడు నియోజకవర్గం వరకు వచ్చే సరికి పొడవు తగ్గింది .ఆర్ ఆర్ ఆర్ లో భూములు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా, కేంద్రమంత్రి ఘట్కరి తో మాట్లాడుతా. అవసరమైతే మీకు న్యాయం జరగడానికి మీతో కలిసి పోరాటం చేస్తా.ఆర్ ఆర్ ఆర్ భూనిర్వాసితులతో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). ఇటీవల ట్రిబుల్ ఆర్ దక్షిణ భాగం అలైన్మెంట్ ను ప్రభుత్వం సూత్రప్రాయంగా ప్రకటించిన నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ నుండి మొదలవుతున్న ట్రిబుల్ ఆర్ దక్షిణ భాగంలో భూములు కోల్పోతున్న రైతులు ఈరోజు స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని నారాయణపురం మండల కేంద్రంలో కలిశారు... ఓ ఆర్ ఆర్ నుండి ట్రిబుల్ ఆర్ మధ్యలో ఉండాల్సిన దూరము



కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని గుర్తు చేశారు... దక్షిణభాగం అలైన్మెంట్ ప్రకటించే సందర్భంలో ఈ అలైన్మెంట్లో భూములు కోల్పోతున్న సంబంధిత శాసనసభ్యుల కు సమాచారం అందించి వారి సలహాలు సూచనలు తీసుకుంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు... అలైన్మెంట్ ప్రకటన మీలాగే నేను కూడా పేపర్లో చూశానని చెప్పారు... నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంలో ఉన్న కేంద్ర మంత్రి గట్కరి గారితో కూడా మాట్లాడతానని హామీ ఇచ్చారు... మీకు న్యాయం జరిగేంతవరకు శాసన సభ్యునిగా మీతో పాటు కలిసి పోరాడుతానని తెలిపారు.. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో నారాయణపూర్ మండలానికి చెందిన పలు గ్రామాల రైతులు, గట్టుప్పల్ మండలానికి చెందిన పలు గ్రామాల రైతులు ఉన్నారు

ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా సెట్ చేశారని, చౌటుప్పల్ మునుగోడు నియోజకవర్గానికి వచ్చేసరికి ఆ రెండు రహదారుల మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి అలైన్మెంట్ ఫైనల్ చేస్తున్నారని... వేరే చోట ఎంత దూరమైతే ఉన్నదో ఇక్కడ కూడా అంత దూరంలోనే ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని రాజ్ గోపాల్ రెడ్డి కి విన్నవించారు... చౌటుప్పల్ పట్టణంలో ఉన్న ప్రముఖ పరిశ్రమలకు లాభం చేకూర్చడానికే అలైన్మెంట్ మార్చారని విమర్శించారు... పరిశ్రమల యాజమాన్యాలకు మేలు చేయడానికి వందల మంది రైతుల వ్యవసాయ భూములు కోల్పోతున్నమని ఆవేదన చెందారు... ఆర్ ఆర్ ఆర్ దక్షిణ భాగంలో మునుగోడు నియోజకవర్గం నుండి అత్యధికంగా రైతులు నిర్వాసితులవుతున్నారని , నేను కూడా రైతు కుటుంబం నుండి వచ్చానని రైతులు పడుతున్న కష్టాన్ని కనులారా చూశానని భూమికి రైతుకు మధ్య ఒక భావోద్వేగా అనుబంధం ఉంటుందని అన్నారు.. ఆర్ ఆర్ ఆర్ ఉత్తర భాగం అలైన్మెంట్ ను టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ఫైనల్ చేశారని.. ఉత్తర భాగంలో భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులు



# నైజాం రాజరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారీమణి చాకలి ఐలమ్మ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జై రుద్ర కుమార్

## రాజేంద్రనగర్ బుద్వేల్ చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ సభ



రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్): నైజాం రాజరిక వ్యవస్థకు వ్యతిరేకంగా విరోచితంగా పోరాటం చేసిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు జే. రుద్రకుమార్ అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ చౌరస్తాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సభ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1946 నుంచి 51 వరకు ప్రజలు చేసిన పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమన్నారు. భూమి కోసం భక్తి కోసం వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో జమీందారుల విధానం రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ పోరాటం వల్ల సుమారు రెండువేల పైచిలుకు గ్రామాలు విముక్తి అయ్యాయన్నారు. సంఘాలు పెట్టుకునే హక్కు లేదు సమావేశాలు నిర్వహించుకునే హక్కు లేదు పోలీసు వ్యవస్థ కోర్టులు చట్టాలు అమలు కాకుండా దుర్మార్గంగా పన్నులు చెల్లించాలంటూ బానిసత్వానికి గురి చేస్తున్న నిజాం నిరంకుశ పాలనపై పోరాటం నడిన దొడ్డి కొమరయ్య .చాకలి ఐలమ్మ ల ధైర్యసహసాలు నేటి సమాజానికి ఆదర్శం అన్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు చిత్రపటాలకు పూలమాల వేసే నివాళు లర్పించారు. అనేక మంది కమ్యూనిస్టు యోధులు పోరాట యోధులను అవమానపర్చే బీజేపీ మతోన్మాద శక్తుల కుట్రాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నేలకొరిగిన అమరవీరులను స్మరిస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ప్రజా ఉద్యమాలలోసీపీఎం ముందుకు పోతున్నాదని అన్నారు. నిజాం నిరంకుశ పాలను ఎదిరించి రజాకారులకు ముచ్చెమటలు పట్టించి నీ బాంచన్ కాల్మొక్త దొర అనే బానిసత్వాన్ని ఎదిరించి తిరగబడిన గొప్ప వీరులను కన్నా ప్రాంతమన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో నాలుగు వేల మంది అమరులైనరని ,10 లక్షల ఎకరాల భూమిని పంచి,పేదప్రజలకు పంచిన చరిత్ర ఎర్రజెండాది అన్నారు. ఇంతటి చరిత్రను వక్రీకరిస్తూ బిజెపి హిందువులకు ముస్లింలకు జరిగిన చరిత్ర అంటూ పక్కదారి పట్టిస్తున్నారని సాయుధ పోరాట చరిత్ర గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని వారు అన్నారు. కాబట్టి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను డివిజన్ . బస్తీర్లలో జరపాలని ఆయన పిలుపునిచ్చారు వీర తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎస్ రామ్మోహన్ రావు, బచ్చలకూర స్వామి, పార్టీ నాయకులు శ్రీపాల్ రెడ్డి .యాదయ్య. నర్సింగ్ .రంగస్వామి .పార్వతి .జుట్కూరు మన్యం .చంద్రశేఖర్. వెంకటేష్ నాయక్ శ్రీను. తిరుపతయ్య . శివమ్మ. దేవి. మీనా భాయ్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్
## విఘ్నేశ్వరుని లడ్డు వేలం 5,15001/- రూపాయలు..

మాదాపూర్ వార్త మిర్రర్ : ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి :మాదాపూర్ డివిజన్ హార్జిన్ భాస్తి లో నిఎస్సీ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి మొదటి పెద్ద లడ్డూ ను ఈరన్ గణేష్ 5,15001/- ల కు ఈరన్ గణేష్, సాయి దక్కించుకున్నారు. అదేవిధంగా కలశం చెంబును 1,20,001/- ల కు ఈరన్ రాజు,జ్ఞానేశ్వర్ కైవాసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహెరీత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.



## వేద పండితులచే ఈగ మల్లేశంకు ఘన సన్మానం



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ కళావైభవం కళాకారుల పురస్కారంలో భాగంగా తెలుగు ఉభయ రాష్ట్రాల కళాకారుల సంక్షేమ మండలి అధ్యక్షుడు కేంద్ర ఖాది చిన్న పరిశ్రమల మాజీ డైరెక్టర్ ఈగ మల్లేశంకు రామకోటయ్య,ప్రసిద్ధ వెయ్యి స్తంభాల గుడి ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ,శ్రీ గాయత్రి పీఠం పీఠాధిపతులు జగద్గురు డాక్టర్ శ్రీ కాతేంద్ర స్వామి చేత ఘనంగా ఆదివారం సన్మానించారు.ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ లిపిలేని కళాకారులకు పెన్షన్ ఇస్తానని మ్యానిఫెస్టోలో పెట్టి గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు.ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం స్పందించి సంచార కులాలు కళాకారులను,లిపిలేని వారికి చేయూతనిచ్చి పెన్షన్ సౌకర్యం కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శాంతి కృష్ణ,శాసన మండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్, ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ సాంబార్ సమ్మా రావు,సినీ కళాకారుడు సీతాల రఘువెందర్,కళాకారిణి పద్మజా దేవి,పొగాకు రాజేశ్వర్ రావు,కళాకారులు ప్రజలు పాల్గొన్నారు.

## కాళోజి కళాక్షేత్రంలో కళాకారులకు పురస్కారాలు..
## గిన్నిస్ బుక్ అవార్డు గ్రహీత శాంతి కృష్ణ వెల్లడి

ఆర్యవైశ్య సంఘం నాయకులు గట్టు మహేష్ బాబు,



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ కాకతీయ కళా వైభవం పేరిట శాంతి కృష్ణ ఆధ్వర్యంలో వరంగల్లో ఉన్నటువంటి 108 మంది కళాకారులకు పురస్కారాలు అందించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు,గిన్నిస్ బుక్ అకార్డు గ్రహీత డాక్టర్ శాంతి కృష్ణ మాట్లాడుతూ, ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 54 దేశాల్లో 1112 మహెూన్నతమైనటువంటి అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాల్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక ప్రోగ్రాంలు చేసినటువంటి సంస్థగా శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందడమే కాకుండా, ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డును కూడా సాధించిందన్నారు.అటు తెలంగాణ రాష్ట్రానికి,ఇటు మన ఓరుగల్లు కీర్తిని ప్రపంచ స్థాయిలో నిలిపినటువంటి సంస్థగా శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి ఈరోజు ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. కాళోజి కళాక్షేత్రంలో కళాకారులకు కార్యక్రమ నిర్వహణలో ఫీజులో మినహాయింపు కలిగించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కళాకారులు కలలను బ్రతికించడం కోసమే బ్రతుకుతున్నారు,కావున అలాంటి కళాకారులను గుర్తించి ప్రభుత్వం తరపునుంచి ప్రోత్సహించి ఆదుకోవాలన్నారు.ఇక్కడ ఉన్నటువంటి కళాకారులకు ప్రోత్సాహాన్ని గనక అందిస్తే తనలాంటి వేలాదిమంది ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ రికార్డులు సాధిస్తారు అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత పురాతనమైనటువంటి సంస్కృతి మన సనాతన ధర్మం అని ఈ సనాతన ధర్మంతోటే ప్రపంచంలో ఉన్నటువంటి అనేక మతాలు గాని,అనేక జాతులుగాని,అనేక దేశాల సాంప్రదాయాలు గాని, మన సనాతన ధర్మంతో ప్రారంభం అయ్యాయన్నారు.కాబట్టి సనాతన ధర్మం చాలా గొప్పది. ధర్మాన్ని ప్రపంచవ్యాప్తీకరణం చేయాలంటే కేవలం కళాకారులతోటి మాత్రమే సాధ్యమైతుందని తాను నమ్ముతానన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్, రామకోటయ్య , శ్రీ గాయత్రీ పీఠం పీఠాధిపతులు జగద్గురు డాక్టర్ శ్రీకాంతేంద్ర స్వామి,ఆర్యవైశ్య సంఘం నాయకులు గట్టు మహేష్ బాబు,వెయ్యి స్తంభాల గుడి ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ,మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు,సినీ కళాకారుడు రఘు, రిటైర్డ్ ప్రొఫెసర్ తిరుపతయ్య, పొడిశెట్టి విష్ణువర్ధన్, పద్మజా రాణి, వెంపటి శ్రావణి, సన్మాన గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు

## కాళోజి కళాక్షేత్రంలో కళాకారులకు పురస్కారాలు.
## గిన్నిస్ బుక్ అవార్డు గ్రహీత శాంతి కృష్ణ వెల్లడి

ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ కాకతీయ కళా వైభవం పేరిట శాంతి కృష్ణ ఆధ్వర్యంలో వరంగల్లో ఉన్నటువంటి 108 మంది కళాకారులకు పురస్కారాలు అందించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు,గిన్నిస్ బుక్ అకార్డు గ్రహీత డాక్టర్ శాంతి కృష్ణ మాట్లాడుతూ, ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 54 దేశాల్లో 1112 మహెూన్నతమైనటువంటి అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాల్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక ప్రోగ్రాంలు చేసినటువంటి సంస్థగా శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందడమే కాకుండా, ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డును కూడా సాధించిందన్నారు.అటు తెలంగాణ రాష్ట్రానికి,ఇటు మన ఓరుగల్లు కీర్తిని ప్రపంచ స్థాయిలో నిలిపినటువంటి సంస్థగా శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి ఈరోజు ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. కాళోజి కళాక్షేత్రంలో కళాకారులకు కార్యక్రమ నిర్వహణలో ఫీజులో మినహాయింపు కలిగించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కళాకారులు కలలను బ్రతికించడం కోసమే బ్రతుకుతున్నారు,కావున అలాంటి కళాకారులను గుర్తించి ప్రభుత్వం తరపునుంచి ప్రోత్సహించి ఆదుకోవాలన్నారు.ఇక్కడ ఉన్నటువంటి కళాకారులకు ప్రోత్సాహాన్ని గనక అందిస్తే తనలాంటి వేలాదిమంది ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ రికార్డులు సాధిస్తారు అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత పురాతనమైనటువంటి సంస్కృతి మన సనాతన ధర్మం అని ఈ సనాతన ధర్మంతోటే ప్రపంచంలో ఉన్నటువంటి అనేక మతాలు గాని,అనేక జాతులుగాని,అనేక దేశాల సాంప్రదాయాలు గాని, మన సనాతన ధర్మంతో ప్రారంభం అయ్యాయన్నారు.కాబట్టి సనాతన ధర్మం చాలా గొప్పది. ధర్మాన్ని ప్రపంచవ్యాప్తీకరణం చేయాలంటే కేవలం కళాకారులతోటి మాత్రమే సాధ్యమైతుందని తాను నమ్ముతానన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్, రామకోటయ్య , శ్రీ గాయత్రీ పీఠం పీఠాధిపతులు జగద్గురు డాక్టర్ శ్రీకాంతేంద్ర స్వామి,ఆర్యవైశ్య సంఘం నాయకులు గట్టు మహేష్ బాబు,వెయ్యి స్తంభాల గుడి ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ,మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు,సినీ కళాకారుడు రఘు, రిటైర్డ్ ప్రొఫెసర్ తిరుపతయ్య, పొడిశెట్టి విష్ణువర్ధన్, పద్మజా రాణి, వెంపటి శ్రావణి, సన్మాన గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

గాంధారి:గాంధారి మండల కేంద్రానికి చెందిన పత్తి వెంకట్ నాలుగు రోజుల క్రితం మృతి చెందడంతో వారి కుటుంబానికి 1996-97 చెందిన మిత్రులు 25వేల నగదును వారి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. వృత్తిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 1996-97 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు మమ్మాయి సంజీవ్ యాదవ్ , ఆకుల బాల్ కిషన్, ముస్తఫా, నీల రవి, రాజు, రమేష్, కృష్ణ గౌడ్, శివ, శివకుమార్, శీను తదితరులు ఉన్నారు

## హలో వికలాంగులు చేయూత పెన్షన్ దారులారా

ఛలో హన్మకొండ జిల్లా కలెక్టరేట్

:ఈ నెల 8 సోమవారం రోజున పెన్షన్ల పెంపు కోసం కలెక్టర్ కార్యాలయం ముట్టడికి విహెచ్ పిఎస్,సిపిహెచ్ పిఎస్, ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి, ఎంఎస్ఎఫ్,మరియు అనుబంధ సంఘాల నాయకుల పిలుపు.2007వ సంవత్సరంలో వికలాంగుల హక్కుల సాధన కోసం పద్మశ్రీ ముంద కృష్ణ మాదిగ విహెచ్ పి ఎస్, ఏర్పాటు చేసి వికలాంగుల హక్కుల కోసం శ్రమించిన విషయం తెలిసిందే.అప్పటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఉన్నప్పుడు 225 రూపాయల పెన్షన్ ఉన్నపుడు,200 మాత్రమే ఇచ్చేది. అప్పుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఉద్యమాల ద్వారా 200 రూపాయలు ఉన్న పెన్షన్ ను అపుడు 500 చేసినారు నేటికి 500 పెన్షన్ను 4000 వరకు వచ్చింది నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంతరెడ్డి, చేయూత పెన్షన్ దారులకు అధికారంలోకి రాగానే పెన్షన్ వికలాంగులకు 4000 నుంచి 6000,వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు గీత నేత బీడీ కార్మికులకు 2000 నుంచి 4000 రూపాయలు పెంచుతామని ఎలక్షన్ సందర్భంగా బహిరంగ సభలలో హామీ ఇవ్వడం జరిగింది నేటికి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి 20 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీని అమలు పర్చలేదు ఇట్టి సందర్భంలో వికలాంగుల సంఘం ప్రతినిధులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న దృష్టికి తీసుకుపోగా,పద్మశ్రీ కృష్ణ మాదిగ మానవతా దృక్పధంతో మరోసారి వి హెచ్ పిఎస్, ఆధ్వర్యంలో మలి దశ ఉద్యమం ప్రారంభించి, రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలు, నియోజకవర్గాలలో గత 2 నెలలకు పైగా దాదావు 100 కు పైగా సభల ద్వారా వికలాంగులు,చేయూత పెన్షన్ దారులకు పెంచాలని ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారు అందులో భాగంగా ప్రభుత్వం దిగి వచ్చి హామీలు అమలు చేయాలని పోరాటంలోభాగస్వామ్యులమైఈ నెల 8 న జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉంటుంది కావున జిల్లాలోని వికలాంగులు,వృద్దులు, వితంతువులు,ఒంటరి మహిళలు,కళ్ళుగీత,చేనేత, బీడీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ నెల 8 న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల ఐక్యత వర్ధిల్లాలి అని తెలియజేశారు,ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ తెలిపారు

## పాత్రికేయుడుని పరామర్శించిన ముప్పన కేశవ్

గత నాలుగు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయలపాలై కోలుకొని జడ్డంగి గ్రామంలోనిఇంటి వద్దే ఉండి విశ్రాంతి తీసుకొంటున్న పాత్రికేయుడు ముదుసు విజయ్ కుమార్ ను ఆదివారం రాజవొమ్మంగి తెలుగుదేశం పార్టీప్రధాన కార్యదర్శి , మండల సొసైటీ అధ్యక్షుడు ముప్పన కేశవ్ పాత్రికేయుడి ఇంటికెళ్లి పరామర్శించారు. ఆరోగ్యపరిస్థితిని తెలుసుకొన్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మండల టీడీపీ తెలుగు యువత అధ్యక్షుడు బారింగి అనుదీప్, బూత్ ఇంచార్జి చవల కుమార్ బాబు ఉన్నారు.

## ఇరువురు ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఉపాధ్యాయ దినోత్సవం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి సంబంధించిన పాన్ ఇండియా సోసియో కల్చర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లాలో పనిచేస్తున్నటువంటి రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్, జూనియర్ కళాశాలలో పనిచేయుచున్న పిజిటి తెలుగు అధ్యాపకులు తీగల బొజ్జియ్యకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లవరం నందు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ మాష్టారు గా పని చేస్తున్న సారపు చినబాబు దొర లను వారి సేవలను గుర్తించి, గత 12 సంవత్సరాల నుండి ఎంతో మంది బడి మానేసిన( డ్రాప్ ఔట్స్) ఎంతో మంది విద్యార్థులకు వయోజన సార్వత్రిక విద్య ద్వారా పరీక్షలు నిర్వహించి విద్యావంతులుగా తయారుచేసారు ప్రస్తుతం ఈ విద్య ద్వారా ఎంతో మంది ఉద్యోగ ఉపాధి కూడా పొందుతూ ఉన్నారని తెలుపుతూ, వారి యొక్క సేవలను గుర్తించి ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి, మాజీ పార్లమెంటు సభ్యులు ఉండవల్లి అరుణ కుమార్, స్పెషల్ కలెక్టర్ కాకినాడ, రాజమండ్రి లోని ప్రముఖులు, పాన్ ఇండియా సోషియో అసోసియేషన్ వ్యవస్థాపకులు అద్దంకి రాజా యోన, రంపచోడవరం జిల్లా విద్యాశాఖ అధికారి వారి ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ మెమొంటో, ప్రశంసా పత్రంతో వారిని సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## గణేష్ ఉత్సవాల అన్నదానానికి ఆయుర్వేద వైద్యులు
## జమాల్ ఖాన్ 1,085 కేజీల బియ్యం వితరణ.

:అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని తన వంతు సాయంగా విలీన ముంపు మండలాలలో గణేష్ ఉత్సవాలకు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ 1,0 85 కేజీల బియ్యాన్ని(25. కేజీల బియ్యం బ్యాగులు. 74) నాలుగు మండలాల్లో జరుగుతున్న వినాయక ఉత్సవాల అన్నదానానికి అందజేశారు. భాష ఏదైనా భావం ఒక్కటేనని కుల మతాలకు అతీతంగా భావించి అడిగిన వారికి లేదనకుండా అన్ని విధాల సాయం చేస్తూ అందరి మనోభావాలను గౌరవిస్తూ సమస్త జనుల శాంతికి ప్రయోజన కారిగా ఉండే ఎటువంటి పనిలోనైనా తాను ముందు ఉంటానని జమాల్ ఖాన్ అనేక సందర్భాల్లో రుజువు చేశారు. చింతూరు మండల కేంద్రంలోని బిసి కాలనీలో 25 కిలోల 8 బ్యాగులు. సినిమా హాల్ సెంటర్లో 8 బ్యాగులు. గొల్ల బజార్ లో 4 బ్యాగులు. కుమ్మూరు గ్రామంలో 2, కొత్తపల్లి 4. చట్టి ఆటో స్టాండ్ 3. పేగ పంచాయతీలో 4, శబరి ఒడ్డు 6, ఏడుగురాళ్లపల్లి 2, చూటూరు 1, ఎర్రంపేట 5, కల్లేరు 2, బొడ్డుగూడెం 2, ఏజీ కోడేరు 2, గూడూరు 2, ఎస్టీ కాలనీ 6, నిమ్మలగూడెం 6, విఆర్ పురం మండలం మెయిన్ రోడ్డు 2, హైస్కూల్ రోడ్డు 1, రాజుపేట కాలనీ 1, ధర్మ తల్లి గూడెం 1, వడ్డీ గూడెం 2, ఎటపాక మండలం గుండాల ఎటపాకలో 6 బ్యాగులను అందజేశారు. మొత్తం 74 బ్యాగులను గణేష్ ఉత్సవానికి గాను అన్నదానానికి భక్తులకు సమకూ రేలా అందజేశారు.

## అమరచింతలో అయ్యప్ప స్వామి దేవాలయం మూసివేత

:అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయాన్ని ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు మూసివేశారు. చంద్రగ్రహణం నేపథ్యంలో ఆలయాన్ని మూసివేసినట్లు అర్చకులు గురుస్వామి తెలిపారు. గ్రహాలు ఏర్పడినప్పుడు సూర్యచంద్ర ల నుండి విడుదలయ్యే ప్రతికూల శక్తి వల్ల విగ్రహాలు శక్తిని కోల్పోతాయని హిందూ ధర్మ శాస్త్రంలో ఉందన్నారు. ఆలయంలోకి నెగిటివ్ ఎనర్జీ వెళ్లకుండా దేవాలయాల మూసి వేయడం జరుగుతుందన్నారు. తిరిగి సోమవారం ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు శుద్ధి చేసి దేవాలయ తలుపులు చేరుస్తామని భక్తులు సహకరించాలని కోరారు.

## చిన్నారులే భవిష్యత్ నిర్మాతలు

చిట్టి చేతులు గొప్ప మార్పులో భాగం అయ్యాయి దాస్యం వినయ్ భాస్కర్

:హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మడిపెల్లి కి చెందిన చిన్నారులు మట్టి వినాయక విగ్రహాన్ని సొంతంగా తయారు చేసి గణేష్ నవరాత్రుల్లో భాగంగా ప్రతిష్ఠించారు.విద్యార్థుల్లోని పర్యావరణ పరిరక్షణ స్ఫూర్తిని మెచ్చిన బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభుత్వ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆ చిన్నారుల మండపాన్ని ఇటీవల నిర్వహించిన గణేష్ నవరాత్రుల్లో భాగంగా సందర్శించారు.కాగా ఆ చిన్నారులను ఆదివారం రోజున వడ్డేపల్లి ఇంటికి పిలిపించి వారిని అభినందించారు ఆ చిన్నారులతో ముచ్చటించారు చిన్నారుల్లోని సామాజిక స్పృహ ను మెచ్చుకున్నారు చిన్నారులకు బహుమతిగా జామెట్రీ బాక్స్ లు,బిస్కెట్ ప్యాకెట్,చాకొలెట్స్ అందించారు.అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు విద్యార్థి దశలోనే చిన్నారులకు సామాజిక బాధ్యత విషయాలపై అవగాహనా కల్పించాలని తెలిపారు కార్యక్రమంలో చిన్నారులు అక్షిత, వశిష్ట, అనుశ్వి, విశ్వాన్, ఆదిత్య, శ్రీహర్ష్, కీర్తి, రోహిత్, సాయి శరణ్య, మనస్వి, భవ్యశ్రీ, శ్రీనిత్య, సాత్విక్, రుత్విక్, సాయిదీప్, సహస్ర, నాయకులు రఘు, ప్రవీణ్, నవీన్, రంజిత్, అనిల్, తదితరులు పాల్గొన్నారు

## రైతులకు అవసరానికి సరిపడే యూరియా అందించడంలో కేంద్రం విఫలం

నేడు జిల్లా కేంద్రంలో ఏఐయుకేఎస్ ధర్నా

:రైతులకు సరిపడా యూనియన్ అందించడం కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజన్న ఆరోపించారు. ఈ సందర్భంగా ఆదివారం కే రాజన్న మాట్లాడుతూ కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన 9.80 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 5.50 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చిందని ఆరోపించారు. యూరియా కొరత వల్ల రైతులు వేసుకున్న చాలా పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లినట్లు ఆయన కేంద్రంపై మండిపడ్డారు. ఇటీవల కురిసిన అధిక వర్షాలకు చాలామంది రైతుల పంట పొలాలు దెబ్బతిన్నాయని వారికి వెంటనే నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రం తీరును నిరసిస్తూ నేడు ఏఐయు కె ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ధర్నా చేపటట్లు ఆయన తెలిపారు.

## లాగరాయి పిహెచ్సికి ప్రత్యేక వైద్య బృందాలు పంపాలి

మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, ఎంపిపి గోము వెంకటలక్ష్మి

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లాగరాయి పిహెచ్సి పరిధిలోని పలు గ్రామాల్లో జ్వరాల తీవ్రత అధికంగా ఉందని కీళ్ళ నొప్పుల బారిన పడి మంచాలకే పరిమితం అవుతున్నారని గోము వెంకటలక్ష్మి అన్నారు దీనిపై మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పసుపులేటి బాలరాజు ఆదివారం ఆమెను ఫోన్ ద్వారా అడిగినట్లు ఆమె తెలిపారు. పత్రికల్లో వచ్చిన కథనాలను చూసి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రికి ఎక్స్ లో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు పోస్ట్ చేసారని ఆమె తెలిపారు దీనిపై ఎంపిపి మాట్లాడుతూ రాజవొమ్మంగి మండలంలో లాగరాయి పిహెచ్సి పరిధిలోని లాగరాయి, లబ్బర్తి, కింద్ర తదితర గ్రామాల్లో గత 3 నెలలు నుండి జ్వరాలతో రోగులు పిహెచ్సి కి వెళ్ళి మందులు వాడిన తగ్గని వైనంపై ఆగస్టు 25న పాడేరు జరిగిన దిశ మీటింగ్లో ఉన్నతాధికారులకు తెలిపినట్లు చెప్పారు దీనిపై జిల్లా కలెక్టర్ డిఎం అండ్ హెచ్ ఒని పంపినట్లు తెలిపారు రక్త నమూనాలు సేకరణ చేసినట్లు తెలిపారు ఈ పిహెచ్సి పరిధిలో జ్వరాలు, కీళ్ల వాపు నొప్పులు వచ్చి మంచనా పడుతున్నారని దానివల్ల పనులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలియజేశారు ప్రభుత్వంవెంటనే స్పందించాలని ఆమె కోరారు.

## కృష్ణా మిల్క్ పాడిరైతుకు ఎప్పుడు అండగా ఉంటుంది....

ఏలూరు జిల్లా చాట్రాయి మండలం తిరువూరు క్లస్టర్ పరిధిలో చాట్రాయి మండలం పర్వతాపురం పాల సంఘం నందు పాడి రైతు అయిన మిద్దె కోటేశ్వరమ్మ మరణించగా వారికీ కృష్ణా మిల్క్ యూనియన్ అందించే క్షిర బందు పథకంనకు అర్హలు అయినందున వారి కుమారుడు అయిన మిద్దె కిషోర్ కి 50,000/-చెక్కును జిల్లా పాలకవర్గ సభ్యులు బొట్టు రామచంద్ర రావు, తిరువూరు క్లస్టర్ అసిస్టెంట్ మేనేజర్ కే.అనుదీప్ సంఘ అధ్యక్షులు మతి మిద్దె శైలజ చేతుల మీదగా చెక్కను అందిచడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపద సమయంలో బాధలో ఉండగా మాకు కృష్ణా మిల్క్ యూనియన్ వారు 50,000 ఇచ్చినందుకు కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, పాలక వర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ పాలకవర్గ సభ్యులు,రూట్ సూపర్వైజర్ బి.నరసింహారావు, వేతన కార్యదర్శి పి.నారాయణరావు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ హెూప్స్ ఫౌండేషన్ చేతుల మీదుగా నిత్యావసర సరుకుల అందజేత

దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న "మేము సైతం" కార్యక్రమం ద్వారా నిరుపేదలు, వృద్ధులు కోసం ప్రతిరోజూ భోజన సేవలు అందిస్తున్నాము.ఈ సేవా కార్యక్రమాన్ని గమనించి, ప్రతి నెలా భోజనానికి కావాల్సిన నిత్యావసర సరుకులను అందజేయాలని హెూప్స్ ఫౌండేషన్ వారు గతంలో మాట ఇచ్చారు. ఆ వాగ్దానం ప్రకారం, ఆగస్టు నెల తరువాత సెప్టెంబర్ నెలకు కావాల్సిన నిత్యావసర సరుకులు కూడా అందజేయడం జరిగింది.డొనేషన్ లేని ఈ క్లిష్ట సమయంలో, నిరుపేదల ఆకలి తీర్చడానికి ముందుకు వచ్చి సహాయం చేస్తున్న హెూప్స్ ఫౌండేషన్ వారి సేవా భావం నిజంగా అపూర్వం.దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి సహాయం మరెన్నో నిరుపేదలకు ఆశాకిరణం అవుతుందని ఆశిస్తున్నాము.సహాయం అంటే కేవలం వస్తువులు కాదు అది ఒక ఆశ, ఒక ఆనందం, ఒక తృప్తి.

## హెూప్స్ ఫౌండేషన్ అమ్మ దీవెన ఫౌండేషన్‌కు నిత్యావసర సరుకుల అందజేత

:అమ్మ దీవెన ఫౌండేషన్ ప్రారంభమైన నాటి నుండి, హెూప్స్ ఫౌండేషన్ తన అండదండలను అందిస్తూ వస్తోంది. సేవా మార్గంలో ముందుకు సాగుతున్న ఈ ప్రయాణంలో, భోజన కార్యక్రమాలకు కావలసిన నిత్యావసర సరుకులను ప్రతి నెలా అందించడం ద్వారా నిజమైన భాగస్వాములుగా నిలుస్తున్నారు.ఆ వాగ్దానం ప్రకారం, ఆగస్టు నెల తరువాత సెప్టెంబర్ నెలకు కావాల్సిన నిత్యావసర వస్తువులు కూడా హెూప్స్ ఫౌండేషన్ వారు అందజేయడం జరిగింది.డొనేషన్ లేని ఈ సమయంలో, ఎన్నో నిరుపేదల ఆకలి తీర్చేందుకు ముందుకు వచ్చిన ఈ సహాయం అమ్మ దీవెన ఫౌండేషన్ సేవా యాత్రలో అమూల్యమైన మద్దతుగా నిలిచింది.అమ్మ దీవెన ఫౌండేషన్ తరపున, హెూప్స్ ఫౌండేషన్ కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి సహాయం మరెన్నో నిరుపేదలకు ఆశాకిరణం కావాలని మనసారా కోరుకుంటున్నాము.

## ఆర్గనైజేషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ ఓబీసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరాలు

ఓబిసి అధ్యక్షులు సుందర్ రాజ్ యాదవ్

:ఆదివారం భీమారంలోని ప్రభుత్వ బీసీ కళాశాల హాస్టల్ లో ఓబీసీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహణ పాల్గొన్న కుడా మాజీ చైర్మన్, ఓబీసీ అధ్యక్షులు సుందర్ రాజ్ యాదవ్ హనుమకొండ జిల్లా భీమారంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఆర్గనైజేషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్నినిర్వహించారుఉపాధ్యక్షులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్, డాక్టర్ టి.విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత-వెంకన్న లతో కలిసి కుడా మాజీ చైర్మన్, ఓబీసీ అధ్యక్షులు సుందర్ రాజ్ యాదవ్, ఉచిత వైద్య శిబిరాన్నిప్రారంభించారు భీమారంలోని బిసి వసతి గృహంలో ఉన్న 130 మంది విద్యార్థినిలకు ఉచితంగా గైనిక్,థైరాయిడ్,దంత, జనరల్ పరీక్షలు చేసి వారికి సరిపడా మందులను పంపిణీ చేసారు.అనంతరం సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ నిరుపేద బీసీల కుటుంబాలకు చెందినటువంటివిద్యార్థునిలకు ఓబీసీ ఉచితవైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.బీసీ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నటువంటి బాలికలకు కార్పొరేట్ స్థాయి డాక్టర్ లతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు దేశానికి స్వాతంత్రం వచ్చి 70 ఏళ్ళు అవుతున్న ఇంకా బీసీ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు వెనకబడే ఉన్నారని అన్నారు.బీసీ పిల్లలు విద్యా, ఉపాధి కోసం ఎంత వరకు అయినా పోరాటం చేస్తామని చెప్పారు చదువు ప్రతిభ ఉన్న బీసీ విద్యార్థినిలకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.బీసీ హాస్టల్ చదువుకుంటున్న బాలికలకు ఎలాంటి సమస్యలు ఉన్న నాదృష్టికీ తీసుకొని వస్తే నావంతుగా సమస్య లను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో జిల్లాలో మరిన్ని బీసీ హాస్టల్ లలో మెగా హెల్త్ క్యాంప్ లు నిర్వహిస్తామని పేర్కొన్నారు ఒక చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని సందేశం ఇచ్చారు ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం

## సూపర్ సిక్స్ సూపర్ హిట్
## విజయోత్సవ సభను పరిశీలించిన ఎంపీ అంబికా



: అనంతపురం జి ఎం ఆర్ గ్రౌండ్ నందు జరగబోయే సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం ఏర్పాట్లను ప్రత్యక్షంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పరిశీలించారు. సత్యసాయి నుంచి వచ్చే బస్సుల నిలుపు స్థలాలు, రోడ్లు,క్యూ లైన్లు,స్టేజ్,క్లీనింగ్ తదితర అన్ని ఏర్పాట్లు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం



కలగకుండా సమగ్రంగా జరుగుతున్నాయా లేదా అని ఏర్పాట్లు చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తో పాటు గుంతకల్ మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్,అనంతపురం అండ్ సత్యసాయి జిల్లా పార్టీ అధ్యక్షులు,కూటమి నాయకులు, స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు ఘనవిజయం చేయాలని ఆయన కోరారు.

## శ్రీ ఋష్యశృంగ మహాముని స్వామి భక్తాదులు సేదతీరే ఆశ్రమం శిధిలావస్థకు చేరుతోంది

### ఆశ్రమం పునరుద్ధరించాలనీ కోరుతున్న స్వామివారి భక్తాదులు





శింగనమల మండల కేంద్రంలోని హైస్కూల్ ఏదురుగా ప్రధాన రహదారి ప్రక్కనే శ్రీ ఋష్యశృంగ మహాముని స్వామి వారి భక్తాదులు గ్రామ ప్రజలు సేదతీరే ఓంనమఃశివాయ ఆశ్రమం శిధిలావస్థకు చేరుతోందని ఆ అశ్రమంను పునరుద్ధరిస్తే ఏంతో ఉపయోగకరంగా వుంటుందని స్వామివారి భక్తాదులు,పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.గతంలో ఇక్కడ శ్రీఋషింగమయ్య కొండపైకి వెళ్ళలేని వారు ఈ అశ్రమంలో నిద్రించే వారని పెద్దలు చెబుతున్నారు.ఈ అశ్రమంలో శ్రీ ఋషింగమయ్య స్వామి విగ్రహం, ఓంనమఃశివాయ శివుడి విగ్రహం, శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాలు వుండేవని పలువురు తెలియజేస్తున్నారు.ఇప్పటికైనా స్పందించి అశ్రమంను శుభ్రం చేయించి భక్తాదులకు అనుగుణంగా తీసుక రావాలని పలువురు కోరుతున్నారు.

## పల్లె నివాసానికి విచ్చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలకు సాదర స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన పల్లె కుటుంబ సభ్యులు

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నివాసంలో అల్పాహారం ,టీ తీసుకొన్న మంత్రులు ఎమ్మెల్యేలు.



ఈ నెల 10 న అనంతపురం జిల్లాలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ సక్సెస్ మీట్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తోపాటు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు హాజరవుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి సభ ప్రాంగణాన్ని,వేదిక , వీఐపీ పార్కింగ్, భారీగా తరలివచ్చే జన సమీకరణ ,భోజన సౌకర్యం, వాహనాల ఏర్పాట్లు, ట్రాఫిక్ పై మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీలతో మంత్రి అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, రాంప్రసాద్ రెడ్డి,మంతెన సత్యనారాయణ రాజు స్థానిక ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా చర్చించారు. నియోజకవర్గాల వారీగా జన సమీకరణ వాహనాలు ఏర్పాట్లపై సంబంధిత ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా మాట్లాడారు. రాయలసీమ జిల్లాలోని అనంతపురంలో జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు కూటమి పార్టీల మంత్రులు ఎమ్మెల్యేలతో నిర్వహించే సూపర్ సక్సెస్ సభ ను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించి విజయవంతం చేయాలని మంత్రులు అనగాని సత్యప్రసాద్ గొట్టిపాటి రవికుమార్ రాంప్రసాద్ రెడ్డి మంతెన సత్యనారాయణ రాజు ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా ప్రస్తావించారు. అక్కడే ఉన్న మాజీ మంత్రి డాక్టర్



పల్లె రఘునాథ్ రెడ్డి తో మంత్రులు ప్రత్యేకంగా మాట్లాడారు.రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్ గొట్టిపాటి రవికుమార్ రాంప్రసాద్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ కోవెలమూడి రవీంద్ర సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్య నారాయణ రాజు , ఎమ్మెల్యేలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు పల్లె కుటుంబ సభ్యులైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పి వి కె కె ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి,తో కలసి అల్పాహారం తీసుకున్నారు. అనంతరం పల్లె నివాసం ఎంతో అద్భుతంగా ఉందని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి కి ఉర్లగడ్డ కు తేడా తెలియని జగన్
## యూరియా గురించి జగన్ తప్పుడు ప్రచారం

### ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే

### అసెంబ్లీలో వచ్చి చర్చించాలి జగన్ పై మంత్రి సవిత ఫైర్



రాష్ట్రాన్ని అదోగతి పాలు పట్టించి నేడు శ్రీరంగ నీతులు చెబుతున్నాడు జగన్ అంటు మండి పడ్డారు మంత్రి మంత్రి సవిత .శ్రీ సత్యసాయిజిల్లా సోమందేపల్లి తేదేపా కార్యాలయంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం పై కూటమి నాయకులతో కలిసి సమీక్ష నిర్వహించారు,ఈ సందర్భంగా పెనుకోండ నియోజకవర్గ పరిశీలకులు ప్రభుత్వ చీఫ్ జీవి ఆంజనేయులు,నరసింగరావు,రాష్ట్ర మార్క్ ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజు తో కలిసి నాయకులకు దిశా నిర్దేశం చేసారు,అనంతరం మంత్రి సవిత మాట్లాడుతు తన తండ్రి శవం ప్రక్కన కూర్చోని సంతకాలు పెట్టించుకున్న ఘనత రంగులరెడ్డి జగన్ ది అని,నాడు బాబాయ్ గొడ్డలి పోటు ని గుండెపోటుగ చెప్పిన ఘనత ఈ జగన్ ది అన్నారు,నేడు రాష్ట్ర వ్యాప్తంగా



రైతులకు యూరియా,డిఏపి పుష్కలంగా అందిస్తుంటే దానిని యూరియా లేదు అంటు అసత్య ప్రచారాలు చేస్తున్నారు,రైతులను అయోమయానికి గురి చేసి ప్రజలను మోసం చేస్తే వైసిపి శ్రేణులను వదిలే సమస్యే లేదన్నారు,జగన్ కు నిజంగా ప్రజల గురించి మాట్లాడాలనిపిస్తే ఈ నెల 18 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని,రాష్ట్రం లేదా కనీసం నీ పులివెందుల గురించి మాట్లాడటానికైనా దమ్ముంటే అసెంబ్లీకి రావాలని,నీకు సుదీర్ఘంగా మాట్లాడేందుకు మైకు ఇస్తామని,నీలాగ మేము మీ తల్లి గురించి,మీ భార్య గురించి అనుచితంగా మాట్లాడం అన్నారు,ఉల్లికి ,ఉర్లగడ్డకు తేడా తెలీయని నీవు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధిని,పెన్షన్ దారులకు అందిస్తున్న 4000 వేల పెన్షన్ ను ప్రపంచం అంతా చూస్తోం దని,భారతదేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని పథకాలు చంద్రబాబునాయుడు అమలు చేస్తు అందరి నోటా ఔరా అనిపించుకుంటున్నారని,ఈ నెల 10 న అనంతపురం జిల్లా కేంద్రంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు 164 మంది ఎమ్మెల్యేలు వస్తున్నారని,ఈ సభ విజయవంతం చేసి వైసిపికి బుద్ధి చెప్పి,రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం పై మరింత నమ్మకం కలిగేలా చేద్దామని చంద్రబాబు చేపడుతున్న చర్యలను సభలో విపులంగా వెల్లడించనున్నట్లు తెలిపారు. పెనుకొండ నియోజకవర్గం నుండి భారీగా ప్రజలు సభకు తరలివెళ్లేలా ప్రతీ ఒక్కరు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు, నాయకులు, సభ విజయానికి తమ వంతు కృషి చేయాలని తెలిపారు.

## యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### యూరియా కొనుగోలులో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులు కొరకు కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ కు ఫోన్ 8500292992 కు ఫోన్ కు ఫోన్ చేయవచ్చుజిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. ఆదివారం రాప్తాడు మండలంలోని ప్రసన్నాయనపల్లి పంచాయతీ పరిధిలోని అయ్యవారిపల్లి రోడ్ లో ఉన్న మార్క్ఫెడ్ స్టాక్ స్టోర్ చేసే అవేజ్ గౌడౌన్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోడౌన్ కు ఇంతవరకు ఎంత యూరియా వచ్చింది, రైతు సేవా కేంద్రాలకు, పిఏసీఎస్, డిసిఎమ్ఎస్ లకు ఎంత యూరియా పంపించారు, గతేడాదికన్నా ఎక్కువ వచ్చిందా, తక్కువ వచ్చిందా, ఎంత నిల్వ ఉంది, యూరియా పంపిణీలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవేజ్ గౌడౌన్ నుంచి రైతు సేవా కేంద్రాలకు, పిఏసీఎస్, డిసిఎమ్ఎస్ లకు యూరియా పంపించడంపై దృష్టి సారించాలన్నారు. సీఎంఏఐడి యాప్ ద్వారా యూరియా డిస్పోజ్ సజావుగా చేపట్టల న్నారు. యూరియా కొనుగోలు లో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే లేదా అధిక ధరల అమ్మకాలుకు సంబంధించిన ఫిర్యాదులు కొరకు జిల్లా కలెక్టరు వారి కార్యాలయము నందు ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8500292992 కు ఫోన్ చేసి సమస్యను తెలియజేయ వచ్చున్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ పై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అవేజ్ గౌడౌన్ కు ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు రెండు వేల టన్నుల యూరియా రావడం



జరిగిందని, ఈరోజు కోరమండల్ యూరియా 300 మెట్రిక్ టన్నులు, పిపిఎల్ యూరియా 200 మెట్రిక్ టన్నులు వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, గౌడౌన్ మేనేజర్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీ ప్రణాళిక ప్రకారం యూరియా పంపిణీ చేపట్టాలి

### వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



పకడ్బందీ ప్రణాళిక ప్రకారం యూరియా పంపిణీ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. ఆదివారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి యూరియా పంపిణీపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, మార్క్ ఫెడ్ డిఎం, ఏపీఎమ్ఐపి పిడి, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ప్రైమరీ సెక్టార్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, విలేజ్ అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా పంపిణీ ప్రణాళిక రూపొందించాలని, దాని ప్రకారం యూరియా పంపిణీ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. యూరియా కోసం జిల్లాలో ఎక్కడా పెద్ద క్యూలైన్ ఉంది అనేది రాకూడదన్నారు. ఏ మండలానికి ఆ మండలానికి యూరియాను ఖచ్చితంగా పంపించాలని, సంబంధిత మండల రైతులు ఆ మండలంలోనే యూరియా తీసుకొనేలా చూడాలని, వేరే మండలానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రైతు సేవా కేంద్రాలకు యూరియా పంపిణీ ప్రణాళిక ప్రకారం జరగాలన్నారు. యూరియా పంపిణీలో మండల అధికారులు 100 శాతం జాగ్రత్తగా, పద్ధతిగా, సీరియస్ గా పని చేయాలన్నారు. ఆయా మండలాల్లో సాగు విస్తీర్ణం ప్రకారం వచ్చే సోమవారం నుంచి ఆదివారం దాకా రైతు సేవా కేంద్రాలకు, ప్రైవేట్ వారికి ఈ వారంలో ఎన్ని మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుంది అనేది చూసుకొని, ఎంత స్టాక్ కావాలో తెలియజేయాలన్నారు. ఆయా కేంద్రాలకు విఆర్వోలను నియమించాలన్నారు. ఈ సీజన్లో ఈ పంట నమోదును పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి మైదానంలో క్రికెట్ జోష్
## 19వ రోజు పోటీలు హొరాహొరీగా



: ధర్మవరం పట్టణంలోని ఆర్డిటి మైదానంలో ఆదివారం 19వ రోజు అటల్ బిహారి వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 పోటీలు ఉత్కంఠభరితంగా, హొరాహొరీగా కొనసాగాయి. ఆదివారం నిర్వహించిన మూడు ఆసక్తికరమైన మ్యాచుల్లో ఆరు జట్లు తమ ప్రతిభను చాటుకున్నాయి.మొదటి మ్యాచ్‌లో గొట్లూరు జట్టు మరియు ఎగ్ రైస్ జట్టు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన గొట్లూరు జట్టు 20 ఓవర్లలో 133 పరుగులు 5 వికెట్లు కోల్పోయి ఘనత సాధించగా, ప్రతిగా బరిలోకి దిగిన ఎగ్ రైస్ జట్టు 85 పరుగులకే పరిమితమైంది. ఈ పోరులో 48 పరుగుల తేడాతో గొట్లూరు జట్టు విజయాన్ని సొంతం చేసుకుంది. రెండవ మ్యాచ్‌లో మేడాపురం ఫ్రెండ్స్ జట్టు మరియు సోమేందపల్లి లెవెన్స్ జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన మేడాపురం ఫ్రెండ్స్ జట్టు 70 పరుగులు మాత్రమే సాధించగా, అనంతరం లక్ష్యాన్ని సులువుగా ఛేధించిన సోమేందపల్లి లెవెన్స్ జట్టు కేవలం రెండు వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. ఈ పోరులో 8 వికెట్ల తేడాతో సోమేందపల్లి - లెవెన్స్ జట్టు ఘనవిజయం నమోదు చేసుకుంది. తదుపరి మూడవ మ్యాచ్‌లో పీ.కే.డి థండర్స్ జట్టు మరియు ఇండియన్ ఆర్మీ సోల్జర్స్ జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన పీ.కే.డి థండర్స్ జట్టు 122 పరుగులు 4 వికెట్లు కోల్పోయి రాణించగా, అనంతరం లక్ష్యాన్ని ఛేధించేందుకు బరిలోకి దిగిన ఇండియన్ ఆర్మీ సోల్జర్స్ జట్టు 83 పరుగులకే పరిమితమైంది. ఫలితంగా 39 పరుగుల తేడాతో పీ.కే.డి థండర్స్ జట్టు ఘనవిజయం సాధించింది.రోజంతా జరిగిన ఈ మూడు ఉత్కంఠభరితమైన పోటీల్లో చైతన్య కుమార్ (గొట్లూరు), జై (సోమేందపల్లి లెవెన్స్), గుండు (పీ.కే.డి థండర్స్) అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతిని అందుకున్నారు. విజేతలకు బీజేపీ నాయకులు, సీనియర్ క్రికెట్ ప్లేయర్లు జ్ఞాపికలు అందజేస్తూ ఆటగాళ్లను అభినందించారు.అటల్ బిహారి వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 ప్రతీ రోజు మరింత ఉత్సాహాన్ని, ఆసక్తిని రేకెత్తిస్తుండగా, ధర్మవరం పట్టణం క్రీడాస్ఫూర్తితో నిండిపోతోంది. అభిమానుల హర్షధ్వానాలు, ఆటగాళ్ల ఉత్సాహం, పోటీల ఉత్కంఠ వాతావరణాన్ని మరింత ఉల్లాసభరితం చేస్తోంది.

# మహానాడుకు మించి సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ ఉండబోతోంది

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు,

### ఎమ్మెల్యే దగ్గుపాటి

### అనంతపురం ఆతిథ్యం ఇవ్వడం౼ర్వకారణంగా ఉంది

### ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం,సెప్టెంబర్ 7,అనంత వరల్డ్ : కడపలో జరిగిన మహానాడుకు మించి అనంతపురంలో సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభ ఉంటుందని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక



ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లు తెలిపారు. ఈనెల 10న నగరంలోని జిఎంఆర్ గ్రౌండ్స్ లో



జరుగునున్న సభకు సంబంధించిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు, ఎంఎస్ రాజు, బండారు శ్రావణి, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు అంజినప్ప, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, ఇతర ముఖ్య టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు. సభ నిర్వహణకు సంబంధించి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కొన్ని సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, బిజెపి, జనసేన కలిసికట్టుగా ఎన్నికల ముందు ప్రచారం చేశామని ప్రజలకు నిర్దిష్టమైన హామీలు ఇచ్చామ న్నారు. ఆ హామీలన్నీ ఇప్పుడు ఆ హామీల్లో కీలకమైనవన్నీ నెరవేర్చా మన్నారు. సహజంగా ఎన్నికల ముందు హామీలు అమలు చేసి తాము అన్ని చేసినట్టుగా చెప్పుకుంటారని కానీ అధికారంలోకి వచ్చిన 14 నెలల లోపే 100శాతం హామీలు నెరవేర్చడం అన్నది గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. మరీ ముఖ్యంగా తల్లికి వందనం, ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం పై ప్రతి మహిళ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. అందుకే ఈ భారీ బహిరంగ సభ ద్వారా ప్రజలకు తామిచ్చిన హామీలు ఏ విధంగా అమలు చేశామన్నది చెప్పబోతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తో పాటు మొత్తం ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కూటమి పార్టీల నాయకులందరూ హాజరవుతారన్నారు. కడపలో మహానాడు తరహాలోని ఈ సభ కూడా విజయవంతం అవుతుందని పల్లా శ్రీనివాసరావు అన్నారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఈ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉంటుందని స్పష్టం చేశారు. సుమారుగా మూడున్నర లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉందని అందుకు తగిన విధంగా ఇక్కడ సభ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడ ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. మొత్తం 164 మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమంలోపాల్గొంటారని మూడు పార్టీల నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలుపై ప్రతి ఇంటా సంతోషం కనిపిస్తోందని..ప్రజలు కూడా స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సంసిద్ధతతో ఉన్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## ప్రధాని మోడీకి సవాలు విసిరిన కేజ్రీవాల్




గాంధీనగర్ : ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ ప్రధాని మోడీకి సవాలు విసిరారు. ట్రంప్ టారిఫ్‌లకు ప్రతిస్పందనగా ప్రధాని మోడీ ధైర్యముంటే.. అమెరికా దిగుమతులపై 75 శాతం టారిఫ్ విధించాలని పేర్కొన్నారు. సురేంద్రనగర్ జిల్లా చోటిలాలో జరగాల్సిన 'కిసాన్ మహాపంచాయిత్'లో పాల్గనేందుకు కేజ్రీవాల్ ఆదివారం గుజరాత్‌కు చేరుకున్నారు. అయితే భారీ వర్షం కారణంగా ఈకార్యక్రమం వాయిదా పడింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అమెరికా నుండి పత్తి దిగుమతులపై ఈ ఏడాది డిసెంబర్ వరకు 11 శాతం సుంకాన్ని మినహాయించాలంటూ కేంద్రం తీసుకున్న నిర్ణయం భారత పత్తి రైతులను దెబ్బతీస్తుందని అన్నారు. ఇది అమెరికా రైతులను ధనవంతులుగా మరియు గుజరాత్ సాగుదారులను పేదలుగా మారుస్తుందని అన్నారు. ప్రధాని ధైర్యం చూపాలని కోరుకుంటున్నామని, దేశం మొత్తం మీ వెనుక ఉందని అన్నారు. భారతదేశ ఎగుమతులపై ట్రంప్ విధించిన 50శాతం సుంకానికి ప్రతిస్పందనగా అమెరికా నుండి వచ్చే దిగుమతులపై మీరు 75శాతం సుంకాన్ని విధించాలని, దేశ ప్రజలు ఆ భారాన్ని భరించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అప్పుడు ట్రంప్ తలవంచుతారో లేదో చూడండి అని కేజ్రీవాల్ అన్నారు. అమెరికా నుండి దిగుమతి చేసుకునే పత్తిపై 11శాతం సుంకం విధించాలని డిమాండ్ చేశారు. అలాగే పత్తికి కనీస మద్దతుధర నిర్ణయించాలని, 20 కిలోలకు రూ.2,100 చొప్పున పత్తిని కొనుగోలు చేయాలని, ఎరువులు, విత్తనాలపై సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమెరికా భారత్‌పై విధించిన 50శాతం సుంకాలతో వజ్రాల కార్మికులను తీవ్రంగా ప్రభావితం చేసిందని, కానీ మోడీ ప్రభుత్వం ట్రంప్ ముందు మోకరిల్లిందని కేజ్రీవాల్ మండిపడ్డారు.

## ఓట్ల చోరీకి పాల్పడిన నిందితులను కాపాడుతున్న ఇసి



న్యూఢిల్లీ : ఓట్ల చోరీ కుట్రకి పాల్పడిన నిందితులను భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) కాపాడుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. కీలక సమాచారాన్ని బయటపెట్టకుండా ఇసి కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ముందు, నకిలీ ఫారమ్ 7 ద్వారా ఓటర్లను తొలగించే ప్రయత్నం చేసిన నివేదికను ఖర్గే ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ నివేదిక నిందితులను పట్టుకునేందుకు కీలకమైన ఆధారమని.. కానీ ఇసి ఇప్పటికీ వెల్లడించలేదని అన్నారు. ఓట్లు చోరీ చేసేందుకు ఇసి బిజెపికి బ్యాక్ ఆఫీస్‌లా మారిందా అని ప్రశ్నించారు. "2023 మేలో కర్ణాటక ఎన్నికలకు ముందు, కాంగ్రెస్ ఆలంద్ నియోజకవర్గంలో భారీగా ఓటర్ల తొలగింపును బహిర్గతం చేసింది. ఫారమ్ 7 దరఖాస్తులను నకిలీవిగా మార్చడంతో వేలాది మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయారు" అని పేర్కొన్నారు. 2023 ఫిబ్రవరిలో ఒక కేసు నమోదైందని, దర్యాప్తులో 5,994 నకిలీ దరఖాస్తులు లభించాయని, ఇది ఓటర్లను మోసం చేయడానికి భారీ కుట్ర జరిగిందనడానికి స్పష్టమైన రుజువని అన్నారు. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సిఐడి దర్యాప్తుకు కూడా ఆదేశించిందని గుర్తు చేశారు. ఈ ఫోర్జరీని వెల్లడించేందుకు అవసరమైన పత్రాల్లో కొంత భాగాన్ని ఇసి గతంలో పంచుకుందని, కానీ ఇప్పుడు ఇసి కీలక సమాచారాన్ని బహిర్గతం చేయకుండా ఓట్ల చోరీ వెనుక ఉన్న వారిని సమర్థవంతంగా రక్షిస్తోందన్నారు. ఓట్ల చోరీకి పాల్పడిన వారిని రక్షించడమే లక్ష్యంగా ఇసి పదేళ్లుగా పనిచేస్తోందన్నారు. అందుకు అవసరమైతే చట్టాలను కూడా మార్చేందుకు వెనకాడట్లేదన్నారు. కర్ణాటకలో మాదిరిగా బీహార్‌లోనూ ఓట్లను చోరీ చేసేందుకు ఇసి, బిజెపి కుట్ర పన్నుతున్నాయని అన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడాలని, తద్వారా భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

## రేవంత్ హామీలు గాలిమాటలే



**హైదరాబాద్, :** రాష్ట్రంలోని గురుకుల విద్యావ్యవస్థపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్ రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గురుకులాల్లో పరిస్థితి రోజురోజుకూ అధ్వాన్నంగా మారిందని ఆయన ఆరోపించారు. హరీశ్ రావు ప్రకారం, గురుకులాల్లో విద్యార్థులు విషజ్వరాలు, పాముకాట్లు, ఎలుక కాట్లు, కుక్కకాట్లు, ఫుడ్ పాయిజనింగ్ వంటి కారణాలతో ఆసుపత్రుల పాలవడం, ప్రాణాలు కోల్పోవడం వంటి దుర్ఘటనలు చోటుచేసుకుంటున్నాయని విమర్శించారు. అదేవిధంగా, గురుకులాల్లో పనిచేస్తున్న 2,500 మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి రెండు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం దారుణమని ఆయన పేర్కొన్నారు. "ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఆడంబర ప్రకటనలు చేసే ముందు, వారికి సకాలంలో జీతాలు చెల్లించాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన హామీలు వాస్తవంలో నీటి మూటలయ్యాయని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. "కల్తీ ఆహారం పెడితే జైలుకే పంపిస్తామని ఇచ్చిన ప్రకటనలు కూడా అమలు కావడంలేదు" అని ఆయన విమర్శించారు. కేసీఆర్ హయాంలో గురుకుల విద్యావ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ఆ సమయంలో 294 గురుకులాలను 1,024కి పెంచిన ఘనత కేసీఆర్ ది అని హరీశ్ రావు గుర్తుచేశారు. అలాగే, విద్యార్థుల సంఖ్యను 1.90 లక్షల నుంచి 6.5 లక్షలకు పెంచి నాణ్యమైన విద్యను అందించారని చెప్పారు. "కానీ కాంగ్రెస్ పాలనలో 22 నెలల్లోనే గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి దిగజారింది" అని ఆయన విమర్శించారు. రేవంత్ రెడ్డి గురుకులాలపై చిన్న చూపు చూపడం ఆపాలని, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని, గురుకుల విద్యా వ్యవస్థకు శ్రద్ధ వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం

తాడేపల్లి: స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేదని ప్రధానితో లేదా ఉక్కు మంత్రితో కూటమి ప్రభుత్వం చెప్పించాలని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ నిలదీశారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఈనెల 12న రౌండ్ టేబుల్ సమావేశంలో తాను పాల్గొంటున్నానని పేర్కొన్నారు. టిడిపి నేతలు కూడా వచ్చి ప్రైవేటీకరణ జరగదని చెప్పాలని తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆలోచనను చంద్రబాబు సర్కార్ విరమించుకోవాలన్నారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ%ా% "దోపిడీ కోసం ప్రభుత్వ వైద్యాన్ని ప్రైవేటు వారికి కట్టబెట్టడం దుర్మార్గం. చంద్రబాబు ఎప్పుడూ ప్రైవేట్ మనిషే.. గతంలో కూడా ఇలాంటి నిర్ణయాలు చేశారు. కట్టిన కాలేజీలను కూడా ప్రైవేట్‌కు ఇవ్వడం.. మెడికల్ సీట్లు తిరస్కరించిన ప్రభుత్వం ఇదే. ఈ ప్రభుత్వం వచ్చాక ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. యూరియా అడిగితే సిఎం చంద్రబాబు బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం అవినీతి కారణంగానే యూరియా కొరత వచ్చిందని ఆయన అన్నారు. దేశంలోని బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎక్కడైనా యూరియా సమస్య ఉందా?. ఇక్కడే ఎందుకు వస్తుంది..? అని ప్రశ్నించారు. 9న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆర్డీఓ కార్యాలయాల వద్ద నిరసన తెలిపి వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.

# సివిల్స్‌పై సర్వే తప్పనిసరి!

**యూపీఎస్సీ సివిల్స్ పరీక్షలో 0.1 శాతమే సక్సెస్ రేటు**

**తొలి ప్రయత్నంలోనే సత్తా చాటేవారు 7 శాతమే**

**ఒకటి కంటే ఎక్కువ ప్రయత్నాల్లోనే 93 శాతం మంది విజయం... లక్షల్లో అభ్యర్థులు**

**పెరుగుతున్నా ఖాళీల సంఖ్య స్వల్పమే**

**ఏటా 1,000కి మించి పెరగని పోస్టులు**

**ప్రిపరేషన్‌కు సుదీర్ఘకాలం వెచ్చించాలి**



(మహేశ్వర్ పెరి, ఫౌండర్ చైర్మన్ కెరీర్స్ 360) : దేశంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ పరీక్షలను 'మదర్ ఆఫ్ ఆల్ ఎగ్జామ్స్'గా భావిస్తారు. సివిల్ సర్వీస్ పరీక్షల ద్వారానే ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్), ఇండియన్ ఫారెన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్), తదితర సర్వీసుల్లో పోస్టులను భర్తీ చేస్తారు. దేశంలోనే అత్యున్నత సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ లక్ష్యంగా ఏటా లక్షలాది మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ఏటా దాదాపు వెయ్యి ఖాళీలు మాత్రమే అందుబాటులో ఉంటున్నా సుమారు 11 లక్షల మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అంతటి పోటీపరీక్షలో నెగ్గాలంటే పట్టుదల, అకుంఠిత దీక్ష, కఠోర శ్రమ, జనరల్ స్టడీస్, సంబంధిత సబ్జెక్టులపైన పట్టు తప్పనిసరి. చాలా తక్కువ సక్సెస్ రేటు మాత్రమే ఉన్న ఈ పరీక్షల్లో విజయం కోసం ఏళ్ల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. మొదటి ప్రయత్నంలోనే ఏదో ఒక సర్వీసును దక్కించుకుంటున్నవారు కేవలం 7 శాతం మాత్రమే ఉంటున్నారు. మిగతా 93 శాతం మందికి ఒకటి కంటే ఎక్కువ ప్రయత్నాలు అవసరమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సుదీర్ఘ కాలం కొనసాగే ఈ పరీక్షల ప్రిపరేషన్ యువతపై అధిక భారాన్ని మోపుతూ వారు నేర్చుకునే సామర్థ్యాలపై ప్రతికూల ప్రభావం చూపుతోందన్న ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. 'యూపీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమయ్యే లక్షలాది మంది యువత కృషి, సమయం వృథా అవుతోంది. వారిపై ఒత్తిడి, వ్యయప్రయాసలు పెరుగుతున్నాయి. ఏళ్ల తరబడి సుదీర్ఘ ప్రిపరేషన్ యువత నేర్చుకునే సామర్థ్యాన్ని, వారి విమర్శనాత్మక ఆలోచనను హరించివేసే ప్రమాదముంది. దరఖాస్తులు పెరుగుతున్నప్పటికీ ఆ మేర పెరగని ఖాళీలు యూపీఎస్సీని ప్రెషర్ కుక్కర్‌గా మార్చాయి. అంతిమంగా ఈ స్థితి కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లకు లాభం చేకూర్చుతోంది. యూపీఎస్సీ పరీక్ష విధానంపై దేశవ్యాప్తంగా తప్పనిసరిగా చర్చ జరగాలి. దేశంలో యువతతోపాటు అన్ని వైపుల నుంచి అభిప్రాయాలు స్వీకరించాలి. దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించాలి' అని నిపుణులు, విద్యావేత్తలు కోరుతున్నారు.




### ఖాళీలు కొన్నే.. అభ్యర్థులు లక్షల్లో..

ఐఏఎస్, ఐపీఎస్ తదితర సర్వీసుల్లో చేరి ప్రజాసేవ చేయాలనుకునే అభ్యర్థులు సివిల్స్‌ను ఒకప్పుడు కఠినమైన పరీక్షగా భావించేవారు. కానీ ఇప్పుడు ఈ పరీక్షలు యుద్ధాన్ని తలపిస్తున్నాయి. కేవలం కొన్ని ఖాళీల కోసం ఏటా లక్షలాది మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. 2000 సంవత్సరంలో ఒక్కో ఖాళీకి 365 మంది పోటీపడేవారు. ఇటీవల ఈ పోటీ మరింత అధికమైంది. 2020-23 మధ్య ఏటా దాదాపు 11.3 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఖాళీలు మాత్రం ఏటా దాదాపు వెయ్యి మాత్రమే ఉన్నాయి.

### చాలా తక్కువ విజయశాతం

అత్యంత కఠినమైన పరీక్ష అయిన యూపీఎస్సీ సివిల్స్ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు విజయం కోసం కొన్నేళ్లపాటు వేచిఉండాల్సి వస్తోంది. 2013కు ముందు ప్రతి 365 మంది అభ్యర్థులకు ఒకరిగా ఉన్న సక్సెస్ రేటు ఆ తర్వాత ప్రతి 1,215 మంది అభ్యర్థులకు ఒకరికి పడిపోయింది. అంటే.. సివిల్స్ సర్వీస్ పరీక్షల్లో విజయ శాతం 0.1%, వైఫల్య శాతం 99.9%. ఇదంతా ఒక దశాబ్దంలో జరిగింది.

### సుదీర్ఘ ప్రిపరేషన్..

సివిల్స్ పరీక్షల్లో ప్రయత్నాల పెంపు అభ్యర్థులకు మేలు చేయడానికి బదులుగా వారిని సుదీర్ఘ కాలం పాటు పరీక్షల ప్రిపరేషన్‌కే పరిమితమయ్యేలా చేసింది. 2014కు ముందు చాలామంది 2 లేదా 3వ ప్రయత్నంలోనే యూపీఎస్సీ పరీక్షలో ఉత్తీర్ణులయ్యేవారు. ప్రయత్నాల సంఖ్య పెంచాక ఈ సగటు 3-4కు పెరిగింది. సివిల్స్‌లో విజయం సాధించడానికి 93% మంది విద్యార్థులు ఒకుటి కంటే ఎక్కువ ప్రయత్నాలు తీసుకుంటుండటం గమనార్హం. తొలి ప్రయత్నంలో విజయం సాధించేవారు 7 శాతమే ఉంటున్నారు. అభ్యర్థులు తమ తొలి ప్రయత్నానికి ముందు రెండేళ్ల ప్రిపరేషన్ కాలాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే.. ఈ పరీక్షల కోసం అభ్యర్థులు ఆరేళ్లకు పైగా తమ విలువైన సమయాన్ని కేటాయించాల్సి వస్తోంది. దీంతో సివిల్స్ ప్రతిభ పరీక్షగా కంటే ఓర్పు పరీక్షగా మారిందని చెప్పొచ్చు. అభ్యర్థులు ఎంత ఎక్కువ సమయం, డబ్బు, మానసిక బలాన్ని పెట్టుబడిగా పెట్టగలిగితేనే పరీక్షలో అంతగా అవకాశాలు మెరుగయ్యే పరిస్థితి ఏర్పడింది.

### టాప్ ర్యాంకర్లు సైతం..

సివిల్స్‌లో టాప్ ర్యాంకర్లు సైతం 3 నుంచి 5 ప్రయత్నాల్లోనే విజయాన్ని అందుకుంటున్నారు. మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించాలనేది చాలామందికి కలగానే మిగులుతోంది. 2024లో టాపర్‌గా నిలిచిన శక్తి దూబే మొదటి మూడు ప్రయత్నాల్లో ప్రిలిమ్స్‌ను కూడా దాటలేకపోయింది. నాలుగో ప్రయత్నంలో మెయిన్స్ దాటినా ఇంటర్వ్యూలో విఫలమైంది. 5వ ప్రయత్నంలో ఆమె టాపర్‌గా నిలిచి సత్తా చాటింది. ఆమె 2018 నుంచి సివిల్స్‌కు సిద్ధమైతే 2025లో ఐఏఎస్ అధికారిణి అయ్యారు. అంటే.. శక్తి దూబేకు ఐఏఎస్ అధికారిణి కావడానికి ఏకంగా ఏడేళ్లు పట్టింది. అలాగే 2024లో రెండో ర్యాంకు సాధించిన హర్షిత గోయల్ 3 ప్రయత్నాల్లో, మూడో ర్యాంకు సాధించిన డోంగ్రే అర్చిత్ పరాగ్ 2, నాలుగో ర్యాంకు సాధించిన షా మార్గి చిరాగ్ 5, ఐదో ర్యాంకు సాధించిన ఆకాశ్ గార్గ్ 2, ఆరో ర్యాంకు సాధించిన కోమల్ పునియా 3, ఏడో ర్యాంకు సాధించిన ఆయుషి బన్సాల్ 3, ఎనిమిదో ర్యాంకు సాధించిన రాజ్ కృష్ణ ఝా 5, తొమ్మిదో ర్యాంకు సాధించిన ఆదిత్య విక్రమ్ అగర్వాల్ 5, పదో ర్యాంకు సాధించిన మయాంక్ త్రిపాఠి 3 ప్రయత్నాల్లో విజయం సాధించారు. అంటే.. టాప్ పది మందిలో 8 మంది సివిల్స్ సాధించడానికి 3-5 ప్రయత్నాలు చేయాల్సి వచ్చింది. మొత్తం మీద దాదాపు 93% మంది విజయవంతమైన అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువసార్లు సివిల్స్ కోసం ప్రయత్నించారు. తొలిసారి పరీక్షలకు హాజరైనవారిలో దాదాపు 7% మంది మాత్రమే విజయం సాధిస్తున్నారు.

### పునఃపరిశీలించాల్సిన సమయం ఆసన్నమైందా?

ఏమీ నేర్చుకోకుండా పరీక్షకు సిద్ధమవుతున్న వారి ప్రాథమిక సంవత్సరాలను వృథా చేసుకోకుండా ఉండటానికి సివిల్స్ ప్రయత్నాల సంఖ్య, గరిష్ట వయసును పునఃపరిశీలించాల్సిన సమయం ఆసన్నమైందా? 6వ ప్రయత్నంలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థి మొదటి ప్రయత్నంలోనే ఫెయిలైన అభ్యర్థి కంటే మెరుగైనవాడా? మనం మెరిట్‌ను ఎలా అంచనా వేస్తాం? ప్రయత్నాలు, తీసుకున్న సంవత్సరాల ఆధారంగా విజయానికి వెయిటేజ్ ఇవ్వబడిందా?.. వీటిపైన దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించాలి.

### పరీక్ష విధానం మార్పుతో మలుపు

యూపీఎస్సీ చరిత్రలో 2013 ఒక ప్రధాన మలుపుగా నిలిచింది. ఆ ఏడాది పరీక్షకు కొన్ని నెలల ముందు యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్ పరీక్ష విధానాన్ని మార్చింది. జనరల్ స్టడీస్ పేపర్లను పెంచి వెయిటేజీలో మార్పులు తెచ్చింది. దీంతో ఏళ్ల తరబడి పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఆందోళనలు చేశారు. అదనపు ప్రయత్నాలు, వయోపరిమితి సడలింపు రూపంలో ఉపశమనం కోరుతూ దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తం చేశారు. దాంతో ప్రభుత్వం 2014 నుంచి పరీక్షలకు సన్నద్ధమయ్యేవారికి మరో రెండు అటెంప్ట్ అదనంగా అవకాశం కల్పించింది.

| కేటగిరీ | వయో పరిమితి | ప్రయత్నాల సంఖ్య |
|---|---|---|
| జనరల్/ఈడబ్ల్యూఎస్ | 32 | 6 |
| ఓబీసీ | 35 | 9 |
| ఎస్సీ/ఎస్టీ | 37 | పరిమితి లేదు |
| పీడబ్ల్యూబీడీ | 42 | ఓబీసీ/జనరల్‌కు 9 ఎస్సీ/ఎస్టీకి పరిమితి లేదు |

# 'కారు'లో తకరారు!







తెలంగాణ రాజకీయాల్లో బిఆర్ఎస్ పార్టీలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. పార్టీ వ్యవస్థాపకుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుమార్తె, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత పార్టీ నుంచి సస్పెన్షన్, ఆపై ఆమె చేసిన సంచలన ఆరోపణలు, తదుపరి రాజీనామా.. ఇవన్నీ బిఆర్ఎస్‌లోని అంతర్గత కలహాలను బట్టబయలు చేశాయి. ఈ వివాదం కేవలం కుటుంబ రాజకీయాలకు పరిమితమా? లేక పార్టీ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే సమస్యలా? ముందుగా, ఈ ఘటనల నేపథ్యాన్ని చూస్తే, బిఆర్ఎస్ పార్టీలో కవిత సస్పెన్షన్‌కు ముందు నుంచి అంతర్గత విభేదాలు ఉన్నాయి. 'తెలంగాణ జాగృతి' సంస్థ వ్యవస్థాపకురాలిగా, మాజీ ఎంపిగా కవిత పార్టీలో కీలక పాత్ర పోషించారు. అయితే, ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆమె అరెస్ట్ అయి, ఆరునెలలు జైలు శిక్ష అనుభవించిన తర్వాత పార్టీలో ఆమె స్థానం ప్రశ్నార్థకమైంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 2న బిఆర్ఎస్ పార్టీ ఆమెను సస్పెండ్ చేసింది. కారణం.. ఆమె పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పార్టీ చాలా కాలంగా ఓపిక పట్టి, ఆమె శృతిమించి పార్టీ పై, ఇతర పార్టీ నేతలపై చేసిన ఆరోపణల ప్రభావంతో ఆమెను బిఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేశారు. ఇది కవితకు షాక్‌గా మారింది. దీనితో ఆమె వెంటనే ప్రెస్‌మీట్ పెట్టి మరికొన్ని సంచలన ఆరోపణలు చేశారు. కవిత ముఖ్య ఆరోపణలు హరీశ్ రావు, సంతోష్ రావుపైనే ఎక్కువగా సాగాయి. వీరిద్దరూ బిఆర్ఎస్ పార్టీని హస్తగతం చేసుకోవాలని కుట్రలు పన్నుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి వీరే కారకులు. నా తండ్రి కెసిఆర్‌ను బలి పశువుగా చేస్తున్నారు అని ఆమె అన్నారు. మరో వైపు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో హరీశ్ రావు కుమ్మక్కై తన సస్పెన్షన్‌కు కారణమయ్యారని ఆరోపించారు. 'నాన్నా, (కెసిఆర్) రామన్నా (కెటిఆర్) జాగ్రత్త' అంటూ ఆమె వారిని హెచ్చరించడం విశేషం. ఇంకా, పార్టీని బిజెపిలో విలీనం చేయాలని వీరు ప్రయత్నిస్తున్నారు. నేను జైలులో ఉన్నప్పుడు ఇలాంటి ప్రతిపాదనలు వచ్చాయి అని ఆమె వెల్లడించారు. ఈ ఆరోపణలు బిఆర్ఎస్‌లో మాత్రమే కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లోనూ పెద్ద చర్చకు దారితీశాయి. ఈ ప్రెస్‌మీట్ తర్వాత కవిత బిఆర్ఎస్ పార్టీకి, ఎంఎల్‌సి పదవికి రాజీనామా చేశారు. నేను వేరే పార్టీలో చేరడం లేదు, కానీ పార్టీలోని కుట్రదారులు నన్ను బయటకు తోసేశారు' అని అన్నారు. ఇది బిఆర్ఎస్‌కు పెద్ద దెబ్బగా చెప్పవచ్చు. ఎందుకంటే, కవిత తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఆమె నిజామాబాద్ ఎంపిగా, జాగృతి సంస్థ ద్వారా మహిళలు, బిసిల హక్కుల కోసం పోరాడారు. అలాంటి నేతను పార్టీ నుంచి తొలగించడం పార్టీ ఐక్యతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇక, బిఆర్ఎస్ పార్టీ స్పందన చూస్తే, కవిత ఆరోపణలను తోసిపుచ్చారు. పార్టీ అధికారికంగా ఆమె పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారు అని ప్రకటించింది. కెసిఆర్ మాత్రం రిలాక్స్‌గా ఉన్నారని, ఆయన ఫామ్‌హౌస్‌లో రెస్ట్ తీసుకుంటున్నారని మీడియా వర్గాలు చెబుతున్నాయి. అయితే, పార్టీలోని కొందరు నేతలు కవితకు మద్దతుగా మాట్లాడుతున్నారు. మరోవైపు, సోషల్ మీడియాలో బిఆర్ఎస్ కేడర్ విభజితమైంది. కొందరు కవితను 'పార్టీ ద్రోహి' అంటుంటే, మరికొందరు 'ఆమె ఆరోపణల్లో నిజం ఉంది' అని అంటున్నారు. 'ఎక్స్' (ట్విట్టర్)లో ట్రెండింగ్ అయింది. అక్కడ కవిత మాటలను ఉటంకిస్తూ వీడియోలు వైరల్ అయ్యాయి. కాంగ్రెస్ పార్టీ నుంచి స్పందనలు కూడా వచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఇది మీ కుటుంబ పంచాయతీ, నన్ను ఎందుకు మధ్యలో లాగుతారు?' అని స్పందించారు. అయితే, కవిత ఆరోపణలు కాళేశ్వరం అవినీతి విషయాన్ని మళ్లీ తెరమీదకు తెచ్చాయి. ఈ ప్రాజెక్టు విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వంపై ఇప్పటికే విమర్శలున్నాయి. కవిత హరీశ్ రావు ధన దాహం అపారం అని అనడం ద్వారా పార్టీలోని అవినీతిని ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్‌కు ప్రత్యక్షంగా రాజకీయ లబ్ధి చేకూర్చవచ్చు. ఎందుకంటే వారు ఇప్పటికే కాళేశ్వరం విచారణకు సిబిఐకి ఆదేశాలు ఇచ్చారు. విశ్లేషణాత్మకంగా చూస్తే, ఈ వివాదం బిఆర్ఎస్‌కు పెద్ద సవాల్. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఇది పార్టీలో అతిపెద్ద చీలిక. కెసిఆర్ కుటుంబం ఆధిపత్యంలో ఉన్న పార్టీలో కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు పార్టీ కేడర్‌ను డీమోరలైజ్ చేయవచ్చు. కవిత 'కొత్త పార్టీ పెట్టే అవకాశం లేదు, కానీ భవిష్యత్తులో ఏమైనా జరగవచ్చు' అని అనడం ఆసక్తికరం. ఆమె తెలంగాణ జాగృతిని రాజకీయ పార్టీగా మార్చ వచ్చని ఊహాగానాలు ఉన్నాయి. అయితే, విశ్లేషకులు 'కవిత సొంత పార్టీ పెట్టినా, కేడర్ వెంట రావడం కష్టం' అంటున్నారు. బిఆర్ఎస్ ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి, లోక్‌సభలో ఎన్నికల్లో కూడా బలహీనమైంది. ఈ చీలిక పార్టీని మరింత బలహీనపరుస్తుంది. విమర్శనాత్మకంగా చూస్తే, కవిత ఆరోపణలు ఎంతవరకు నిజమో అన్న ప్రశ్న. ఆమె 'కాళేశ్వరంలో అవినీతి హరీశ్ రావు చేతి పని' అని అన్నారు కానీ, ప్రాజెక్టు నిర్మాణం కెసిఆర్ హయాంలోనిది. ఇది పార్టీపైనే బురద జల్లడమా? మరోవైపు, పార్టీలో మహిళా నేతలకు సరైన అవకాశాలు లేకపోవడం కవిత సస్పెన్షన్‌కు కారణమా? సోషల్ మీడియాలో కొందరు 'కవితను లక్ష్యం చేసుకోవడం గ్రీక్‌వీరుల చర్య' అని విమర్శిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ ట్విట్టర్ ట్రెండ్‌లు, ప్రెస్‌మీట్ వీడియోలు ఈ వివాదాన్ని మరింత రెచ్చగొట్టాయి. మొత్తంగా, ఈ ఘటన తెలంగాణ రాజకీయాల్లో కుటుంబ రాజకీయాల ప్రమాదాలను బయటపెడుతోంది. బిఆర్ఎస్ ఐక్యత కాపాడుకోకపోతే, కాంగ్రెస్, బిజెపిలకు లాభం చేకూరవచ్చు. కవిత భవిష్యత్ నిర్ణయాలు, పార్టీ పునర్నిర్మాణం ఇవి రాబోయే రోజుల్లో కీలకం. ఈ వివాదం పార్టీలో సంస్కరణలకు దారి తీస్తుందా? లేక మరిన్ని చీలికలకా? అనేది కాలమే చెప్పాలి.

## జాతి ఘర్షణల తర్వాత, తొలిసారి మణిపూర్‌కు ప్రధాని మోడీ.!



**న్యూఢిల్లీ,:** 2023లో మణిపూర్‌లో కుకీలు, మైయితీలకు మధ్య జాతి ఘర్షణలు ప్రారంభయ్యాయి. అప్పటి నుంచి ఆ రాష్ట్రం రావణకాష్టంలా రగులుతూనే ఉంది. ఇప్పుడిప్పుడే శాంతి నెలకొంటోంది. ఘర్షణలు ప్రారంభమైన రెండేళ్ల తర్వాత తొలిసారి ప్రధాని నరేంద్రమోడీ మణిపూర్ పర్యటనకు వెళ్లుతున్నట్లు తెలుస్తోంది. ప్రధాని మోడీ సెప్టెంబర్ 13న ఇంఫాల్‌కు చేరుకుని, చారిత్రాత్మక కాంగ్లా కోట లోపల జరిగే సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఆ తర్వాత చురచంద్‌పూర్‌కు వెళ్లనున్నారు. ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో, ఇంఫాల్ అంతర్జాతీయ విమానాశ్రయం లోపల సుందరీకరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. రోడ్లకు మరమ్మతులు చేస్తున్నారు. డివైడర్లకు పెయింట్ వేస్తున్నారు. రోడ్డు పక్కల ఉన్న పొదల్ని కత్తిరిస్తున్నారు. భద్రత పెంచడం వల్ల ప్రయాణికులు ముందుగానే ఎయిర్ పోర్టుకు చేరుకోవాలని అధికారులు ప్రయాణ సలహా కూడా జారీ చేశారు. ఇంఫాల్ విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో కాంగ్లా కోటకు చేరుకుని, 15000 మంది ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించనునన్నారు. ఇప్పటికే వేదిక వద్ద ఉన్న హెలిప్యాడ్‌ను పునరుద్ధరించే పనిలో అధికారులు వేగంగా పనిచేస్తున్నారు. భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. 24 గంటలు నిఘా పెడుతున్నారు. అనధికారికంగా ఫోటోలు తీయడం నిషేధించబడింది. ఈ కార్యక్రమం తర్వాత, చూరచంద్‌పూర్‌లోని పీస్ గ్రౌండ్‌లో జరిగే సమావేశంలో ప్రధాని ప్రసంగించనున్నారు. మైదానంలో 9000 మంది హాజరయ్యే అవకాశం ఉంది. ప్రధాని మణిపూర్ పర్యటన నుంచి అక్కడి ప్రజలు చాలా ప్రకటనలు ఆశిస్తున్నారు. చురాచంద్‌పూర్‌లోని ప్రజలు ప్రధానికి వ్యక్తిగతంలో మెమోరాండం ఇవ్వాలని యోచిస్తున్నారు.

## తిరుమల వెళ్లే భక్తులకు షాక్.. ఆలయం మూసివేత



**అమరావతి,:** తిరుమల వెళ్లే వారికి బిగ్ షాక్. సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయాన్ని టీటీడీ మూసివేసింది. ఆలయ ద్వారాలు తిరిగి రేపు తెల్లవారు జామున 3 గంటలకు తెరవనున్నట్లు అధికారులు తెలిపారు. ద్వారాలు తెరవగానే ఆలయంలో శుద్ధి కార్యక్రమాలు, పూజా కైంకర్యాలను అర్చకులు నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 6 గంటల నుంచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తామని టీటీడీ వెల్లడించింది. అయితే, అన్నప్రసాద సముదాయాన్ని రేపు ఉదయం 8:30 గంటల వరకు మూసి వేయనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు అధికారులు తెలిపారు. ఈ సమయంలో భక్తులకు పంపిణీ చేయడానికి 30 వేల ఆహార ప్యాకెట్లను రెడీ చేసినట్లు వెల్లడించారు. అలాగే, రేపు సిఫార్సు లేఖలపై జారీ చేసే వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది. చంద్రగ్రహణం కారణంగా ఆలయంలో జరిగే ఈ మార్పులను భక్తులు గమనించాలని సూచనలు జారీ చేసింది.

## కామారెడ్డి బీసీ సభతో రాష్ట్ర రాజకీయాలకు మలుపు




**హైదరాబాద్, :** కామారెడ్డి జిల్లాలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ సభ ఘనంగా జరిగింది. ఈ సభ బీజేపీకి కనువిప్పు కలిగించేలా, రాష్ట్ర రాజకీయాలకు మలుపు తిప్పేలా నిలుస్తుందని బీజేపీ నేత మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల బారిన పడింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో భారీ దోపిడి జరిగింది. ఈ విషయాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె కవిత స్వయంగా ఒప్పుకోవడం చాలా ఆశ్చర్యకరం. వాటా లో తేడా కారణంగానే కవిత నిజం చెబుతున్నట్లు అర్థమవుతోంది" అన్నారు. అలాగే మహేష్ కుమార్ గౌడ్ మరింత తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ, "బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కవిత దోపిడీ గురించి చెప్పి ఉంటే సన్మానించేవాళ్లం. కానీ ఇప్పుడు ఆమె వ్యాఖ్యలు అనుమానాస్పదంగా ఉన్నాయి. కాళేశ్వరం కేసులో సీబీఐ దర్యాప్తును తప్పుదారి పట్టించేందుకు కేసీఆర్ – కవిత డ్రామా ఆడుతున్నారు" అని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు రాష్ట్ర రాజకీయాల్లో లేదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. "ఈ విషయాన్ని నేను ముందే చెప్పాను. బీజేపీ నాయకుల బండారం బయట పెట్టేందుకు సగం క్యాబినెట్‌నే కామారెడ్డికి తీసుకువచ్చారు. ఈ సభ ద్వారా కేంద్రంపై సమర భేరి మోగిస్తాం. బండి సంజయ్, కిషన్ రెడ్డి బండారాన్ని బయట పెడతాం" అని ఆయన హెచ్చరించారు.

## 2 లక్షల కోట్లు అప్పు తెచ్చిన ప్రభుత్వం.. ప్రజారోగ్యం కోసం 6 వేల కోట్లు ఖర్చు చేయదా?

ఆరోగ్యశ్రీని రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని వైసీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు నిధులు విడుదల కాని కారణంగా పేదలకు వైద్యం అందడం లేదన్నారు. రెండు లక్షల కోట్లు అప్పు చేసిన ప్రభుత్వం ప్రజారోగ్యం కోసం 6 వేల కోట్లు ఖర్చు చేయదా? అని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీల ప్రైవేట్ విధానంపై ప్రభుత్వం పునఃసమీక్షించాలని కోరారు. యూరియా కోసం అడిగితే సీఎం చంద్రబాబు బెదిరిస్తున్నారని, ప్రభుత్వం అవినీతి కారణంగానే యూరియా కొరత వచ్చిందని బొత్స సత్యనారాయణ ఫైర్ అయ్యారు. 'వైద్య రంగాన్ని ప్రైవేట్ పరం చేసిన దాఖలాలు దేశంలో ఎక్కడా లేవు. దోపిడీ, స్వార్థం, సొంతం కోసం ప్రైవేట్ పరం చేయాలని చూడటం దారుణం. సీఎం చంద్రబాబు వరల్డ్ బ్యాంక్ జీతగాడని ఉన్న ప్రచారం గుర్తు చేసుకోవాలి. పులివెందుల వంటి కాలేజీలో అడ్మిషన్లకు మెడికల్ కౌన్సిల్ అనుమతి ఇచ్చినా వద్దని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంది. మెడికల్ కాలేజీలపై గత ప్రభుత్వం రెండు వేల కోట్లు ఖర్చుపెట్టింది. కోవిడ్ కారణంగా పనులు ఆలస్యం అయ్యాయి. ఆరోగ్యశ్రీని రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. నెట్‌వర్క్ ఆసుపత్రులకు నిధులు విడుదల కాని కారణంగా పేదలకు వైద్యం అందడం లేదు. రెండు లక్షల కోట్లు అప్పు తెచ్చిన ప్రభుత్వం 6 వేల కోట్లు ప్రజారోగ్యం కోసం ఖర్చు చేయలేరా?. కమిషన్ల కోసం ఆసుపత్రులను ఇబ్బందులు పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు హర్షించరు. జగన్మోహన్ రెడ్డి మీద కోపం ఉంటే వేరే విధంగా తీర్చుకోండి. అంతేతప్ప ప్రజారోగ్యంపై దుష్ట చర్యలు చేయడం కరెక్ట్ కాదు. మెడికల్ కాలేజీల ప్రైవేట్ విధానం పునఃసమీక్షించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని బొత్స సత్యనారాయణ చెప్పారు. 'యూరియా కోసం అడిగితే సీఎం చంద్రబాబు బెదిరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, సమస్య ఎందుకు ఉత్పన్నమైందనే విశ్లేషణ ఎందుకు చేయడం లేదు. ప్రభుత్వం అవినీతి కారణంగానే యూరియా కొరత వచ్చింది. రికార్డుల అధారంగా నిరూపిస్తాం రండి. ఏసీ రూముల్లో కూర్చుని సన్నాయి నొక్కులు, ఏసీ రూముల్లో కూర్చుని కబుర్లు చెబితే సరిపోదు. యూరియా కోసం రైతుల పడుతున్న బాధలను మంత్రులు వ్యంగ్యంగా మాట్లాడటాన్ని ప్రజలు గమనిస్తున్నారు. యూరియా కొరతపై మేం మొదటి నుంచి చెబుతున్నాం. రైతు చేయి ఎప్పుడూ పైనే ఉండాలనేది మా ప్రభుత్వం నమ్మింది. అందుకే రైతు భరోసా కేంద్రాల ద్వారా ఆన్ టైంలో ఇచ్చాం. అన్నీ బ్యాక్ డోర్ విధానాలనే ప్రభుత్వం అవలంబిస్తోంది. 9వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా రైతుల తో కలిసి ఆర్డీఓలకు వినతి పత్రాలు ఇచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని వస్తాం' అని బొత్స సత్యనారాయణ తెలిపారు. 'మాట్లాడితే జైల్లో పెడతాం అంటే ఇవాళ పోతే రేపు రాదా. అధికారంలో ఉన్న వాళ్లకు భాష మీద పట్టుండాలి. రుషికొండ మీద పెచ్చు ఊడిందో.. ఊడ గొట్టారో అనే అంశాల జోలికి నేను వెళ్ళను. ఊడిపోయి ఉంటే నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. రుషికొండ కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించింది ఈ ప్రభుత్వమే. రుషికొండ రిసార్ట్స్ ను ఏం చేయాలో తెలియడం లేదంటున్నారు. రెవెన్యూ రావడం లేదన్నప్పుడు టూరిజం కేంద్రం కనుక పబ్లిక్ ఆక్షన్ చేయవచ్చు కదా, ఇది నా ఉచిత సలహా. ఈ ఏడాదిన్నరలో ప్రైవేట్ హోటళ్లకు ఎంత కట్టారో చూడండి. భూముల్ని నామమాత్రం ధరలకు కేటాయించినప్పుడు రుషికొండ మీద ఎందుకు తాత్సారం. బీజేపీ పాలిత రాష్ట్రాలలో లేని యూరియా సమస్య ఏపీలో ఎందుకు వస్తోంది. బీజేపీ పాలిత రాష్ట్రాలకు యూరియా డైవర్ట్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఉన్న ఏపీ రైతులు ఏం పాపం చేశారని ఇబ్బందులు పెడుతున్నారు. మెడికల్ కాలేజీలను ఎవరికి కేటాయించాలో ముందుగానే నిర్ణయించుకుని ప్రైవేట్ పరం చేస్తున్నారు. త్వరలో వాళ్ళ పేర్లన్నీ బయటపెడతాను' అని బొత్స సత్యనారాయణ చెప్పుకొచ్చారు.

# వర్కింగ్ మదర్.. ఎంతో ప్రెజర్!

### ఇంటా, బయటా నలిగిపోతున్న మహిళలు.. ఇల్లు, పిల్లలు ఉద్యోగంతో తీవ్రమైన ఒత్తిడి

### 'మగాళ్లు అర్థం చేసుకుంటే అదే పదివేలు'.. గుర్తింపు, గౌరవం ఇస్తే చాలంటున్న అతివలు

### ఒక భానుతేజ...



'మెటర్నిటీ లీవ్ తర్వాత పాలు తాగే పాపను ఇంట్లో వదిలి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆఫీస్‌కి వెళ్తుంటే అనుభవించిన బాధ ఎవరికీ అర్థంకాదు. లిఫ్ట్‌దాకా పాపను ఎత్తుకుని లిఫ్ట్ లోకి ఎక్కుతున్నప్పుడు పాపను అత్తయ్య తీసుకుంటుంటే అది నా చున్నీ పట్టుకుని వెళ్లకుండా మొండికేస్తుంటే ఏడుపొ చ్చేది. బలవంతంగా పాపను అత్తయ్య చేతిలో పెట్టి వచ్చేసేదాన్ని' అంటూ గుర్తుచేసుకుంది భానుతేజ. ఆమె ఒక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. ఇప్పుడు ఆమె కూతురికి మూడేళ్లు. ఆ పాపను డే కేర్ సెంటర్‌లో చేర్పింది. అయినా భానుతేజ బాధ, భయం పోలేదు. ఉదయం తొమ్మిదింటికి తాను ఆఫీస్‌కి వెళ్లేప్పుడు పాపను డే కేర్‌లో దింపితే.. సాయంత్రం ఏడింటికి తాను ఇంటికి వస్తూ పాపను తీసుకెళ్తుంది. పాపకు కావల్సిన పాలు, భోజనం, స్నాక్స్, డైపర్స్ అన్నీ ఇస్తుంది. అయినా ఏదో తెలియని ఆందోళన. ఆఫీసులో ఉన్నా పాప గురించే ఆలోచన! ఏ ఉద్యోగికైనా నిర్దిష్టమైన పనిగంటలు ఉంటాయి. అలాంటి వెసులుబాటు లేని అలుపెరుగని సేవ అమ్మది! ఆమె ఉద్యోగి కూడా అయితే.. ఆకష్టం మామూలుది కాదు! ఇల్లు, పిల్లలు, కెరీర్.. వీటన్నింటితో వర్కింగ్ మదర్స్ నలిగిపోతుంటారు. మరి, అలాంటి మహిళలకు పరిష్కారం ఏమిటి? కుటుంబం.. ముఖ్యంగా భర్తలు లేదా ఇంట్లోని మగవాళ్లు వాళ్లకు చేదోడుగా ఎలా ఉండొచ్చు? ఎన్నో ఆశలు.. ఆశయాలతో చదువులు చదివి, ఉద్యోగాలు చేసే అతివలు కొందరు. తమకు నచ్చిన లేదా ప్రావీణ్యం ఉన్న పనిని చేయాలన్న లక్ష్యంతో కెరీర్ ఎంచుకునే మహిళామణులు మరికొందరు. రోజురోజుకీ ఖర్చులు పెరిగిపోతున్న నేపథ్యంలో.. వేణ్నీళ్లకు చన్నీల్లలా ఇంటి బండి నడవడానికి సాయపడదామని ఏదో ఒక పనిచేసే పడతులు ఇంకొందరు. వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, శాస్త్రవేత్తలు, బ్యాంకు ఉద్యోగులు, టీచర్లు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు.. ఇలా విభిన్న రంగాల్లో ఇంటా బయటా రెండు అవతారాలు ఎత్తి పనిచేసే మహిళలు ఎందరో.

#### శత సహస్రావధానం

అమ్మాయిల చదువు, ఉద్యోగాల విషయంలో ఇంటి నుంచి ఎంత ప్రోత్సాహం దొరుకుతున్నా.. పిల్లలు పుట్టగానే 'పిల్లలా.. కెరీరా?' అనే డైలమా. రెండిట్లో ఏదో ఒకదాన్నే ఎంచుకోవాల్సిన పరిస్థితి. మొండిగా రెండిటినీ ఎంచుకుంటే.. ఇంటా బయటా చాలా సందర్భాల్లో మద్దతు లేమి లాంటి ఒత్తిళ్లు! 'కానీ, మగవాళ్ల విషయంలో అలా కాదు. భార్య ఉద్యోగం ఎంత గొప్పదైనా.. ఆమె తనకన్నా రెట్టింపు జీతం తీసుకుంటున్నా సరే.. పిల్లల కోసం కొలువుకి సంబంధించి నో కాంప్రమైజ్. వర్కింగ్ మదర్‌కి మాత్రం సర్దుబాట్లు తప్పవు' అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మహిళలు. ఇలా ఇల్లు, పిల్లలు, ఉద్యోగం మధ్య సమన్వయ మనే అష్టావధానం.. కాదు కాదు, శత సహస్రావధానం, ఒక్క భానుతేజదే కాదు.. కడుపులో చల్ల కదలకుండా చేసుకునే టీచర్ ఉద్యోగం నుంచి 24/7 ఆన్‌టాస్క్ ఉండే ఆంత్రొ ప్రెన్యూర్ వరకు వర్కింగ్ మదర్స్ అందరిదీ!

#### పోనీ పిల్లల్ని వాయిదా వేసుకుంటే..

ఇదివరకటిలా పిల్లల కోసం ఇప్పుడు బయ లాజికల్ క్లాక్‌ను ఫాలో కావాల్సిన అవసరం లేదు. ఎగ్ ఫ్రీజింగ్, ఆంబ్రియో ఫ్రీజింగ్, సరోగసీ లాంటి.. సౌకర్యాలు ఎన్నో ఉన్నాయి. ఆ సహాయంతో కెరీర్‌లోనే కాదు.. ఆర్థికంగానే స్థిరపడ్డాకే పిల్లల్ని కనే వెసులుబాటు ఉంది. కానీ ఆ ప్రక్రియల్లో సక్సెస్ రేట్ లెక్కేసుకోవాలి. అంతవరకు, జీవనశైలి జబ్బులు రాకుండా జాగ్రత్త పడాలి. 'ఆ తలనొప్పి కంటే.. వయసులో పిల్లలను కనడమే బెటర్' అంటున్నారు చాలామంది వర్కింగ్ ఉమన్.

#### మరి పరిష్కారం?

వర్కింగ్ మదర్స్‌కి ఇటు ఉద్యోగం.. అటు పిల్లల పెంపకం మధ్య నలగకుండా.. అపరాధ భావానికి గురవకుండా రెండిటినీ వీలయినంత వరకు సమన్వ యం చేసుకోగల సహకారం కావాలి. నెలల వయసు నుంచి స్కూల్ ఈడు వచ్చేవరకు పిల్లల సంరక్షణ కోసం అన్ని సంస్థలు క్రెషెస్, డే కేర్ సెంటర్స్‌ను ఏర్పాటు చేయాలి. దీనివల్ల వర్కింగ్ మదర్స్‌కు మాన సిక ప్రశాంతత, రిలీఫ్ ఉండటమే కాక పిల్లల కోసం సెలవులు, ముందస్తు అనుమ తులు లాంటి పనివేళల వృథా తగ్గుతుంది అంటున్నారు భిన్నరంగాల్లోని వర్కింగ్ మదర్స్. చాలా సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఇలాంటి కన్వీనియెన్స్ ఉన్నప్పటికీ ప్రభుత్వ సంస్థలు సహా మిగిలిన అన్ని రంగాల్లోనూ ఏర్పాటైతే బాగుంటుందనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

#### 'మగాళ్లూ.. కాస్త ఆలోచించండి'

'ఉద్యోగం పురుష లక్షణమే. కానీ, మారుతున్న పరిస్థితుల్లో ఉద్యోగాలు చేస్తున్న మమ్మల్ని కూడా గుర్తించండి, గౌరవించండి' అని కోరుతున్నారు మహిళలు. 'చిన్నచూపు చూడటం, సూటిపోటి మాటలు లేకపోతే మా పని మేం హాయిగా చేసుకుంటాం. కుటుంబంలోనూ సంతోషం వెల్లివిరుస్తుంది' అంటున్నారు. 'పిల్లల చదువులు, ఇంటి పనులు, తమపై ఆధారపడినవారు ఉంటే వారి కష్టసుఖాలు, సింగిల్ మదర్ అయితే అదనపు బాధ్యతలు.. ఇలా పది చేతులున్నా సరిపోనన్ని పనులు. మీరు ఇవన్నీ అర్థం చేసుకుంటే మాకు పదివేలు' అని కోరుతున్నారు.

# 'షాంఘై'లో భారత్ సాధించిందేమిటి?



చైనాలోని తియాన్‌జిన్‌లో జరిగిన షాంఘై సహకార సదస్సు ప్రపంచ దేశాలను విశేషంగా ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో ఈ సదస్సు ఫోటోలు వెల్లువలా వైరల్ అయ్యాయి. అమెరికాకు, అధ్యక్షుడు ట్రంప్‌కు గట్టి సందేశం పంపడమే ఈ సదస్సు లక్ష్యం. కానీ ఈ ప్రతీకవాదానికి అతీతంగా భారత దేశానికి సంబంధించి ఏదైనా నిజమైన ప్రాముఖ్యతను కలిగి ఉందా? భారతదేశం తన లక్షాలను ఏవైనా సదస్సులో ప్రస్తావించగలిగిందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అంతర్జాతీయ సంస్థలు చాలా తక్కువగా పాల్గొనే సదస్సుల్లో షాంఘై ఒకటి. అమెరికా టారిఫ్‌ల షాక్‌కు గురవుతున్న భారత్‌కు ఈ పరిస్థితుల్లో అనుకూల ప్రత్యామ్నాయ అవకాశం చైనా అనిపించింది. చైనా ఆతిథ్యంలో షాంఘై సదస్సులో భారత్ అమితాసక్తితో పాల్గొనడం భారత్‌కు ఇతర అవకాశాలు ఉన్నాయని అమెరికాకు గట్టి సందేశం ఇచ్చినట్టయింది. భారత దేశ వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తికి పర్యాయ వేదికలుగా షాంఘై, బ్రిక్స్ సదస్సులు ఉంటున్నాయి. కొంతమందికి అవి భారత సార్వభౌమత్వాన్ని, ఆత్మాభిమానాన్ని నొక్కి చెబుతాయి. భారత దేశం రష్యా, చైనా వంటి గొప్పశక్తుల వైపు మొగ్గు చూపుతోందనే సందేశం అందిస్తోంది. భారత్ భౌగోళిక రాజకీయ, ఆర్థిక భవిష్యత్ అవసరాల దృష్ట్యా షాంఘై సదస్సు ప్రయోజనాన్ని ప్రశ్నించడానికి ఇదే సరైన సమయం. షాంఘై సదస్సు యురేసియా దేశాల కూటమి. ఇందులో రష్యా, చైనా, ఇరాన్, మధ్య ఆసియా దేశాల భాగస్వామ్యం ఉంటోంది. ఈ కూటమిలో భారత్, పాక్ కూడా ఉన్నాయి. భారత్ వలె కాకుండా ఈ దేశాలన్నీ అప్రజాస్వామికమైనవి. మానవ హక్కులపై ప్రశ్నించే రికార్డు వీటికి ఉంది. ఇవి తమ విదేశీ విధానంలో పశ్చిమదేశాలపై వ్యతిరేకత ప్రతిబింబిస్తుంది. పశ్చిమదేశాలపై ఇవి తిరుగుబాటు సభ్యదేశాలుగా ప్రచారం పొందాయి. ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం ఈ మూడు దేశాలను మరింత సన్నిహితం చేశాయి. భారత్ మాత్రం పశ్చిమదేశాలకు వ్యతిరేకం కాదు కానీ, పశ్చిమేతర దేశం. ఈ విషయాన్ని స్పష్టం చేయడానికి భారత్ చాలా కష్టపడుతోంది. అయితే షాంఘై సదస్సు తన వైఖరిలో పశ్చిమదేశాలపై వ్యతిరేకతను స్పష్టంగా చూపిస్తోంది. ప్రపంచ దేశాల వ్యవహారాల్లో అమెరికా ఆధిపత్యం పెరిగిపోతున్న కాలం లోనే ఈ షాంఘై సదస్సు ఆవిర్భవించింది. అమెరికా విధానంలో మార్పులపై భారత్ ఆందోళన చెందుతున్నప్పటికీ, టెహ్రాన్, మాస్కో, బీజింగ్ దేశాల వారితో భారత్ సహజంగా పొత్తు పెట్టుకోలేదు. చైనా తప్ప ఈ దేశాలేవీ భారత్‌కు ప్రధాన ఆర్థిక భాగస్వాములు కావు. 2022లో ఉక్రెయిన్‌పై దాడి తరువాత రష్యా ఒక్కటే భారత్‌కు మిత్రదేశంగా నిలిచింది. భారత్ రష్యా ద్వైపాక్షిక వాణిజ్యం ద్వారా రష్యా నుంచి మనం చమురు తీసుకుంటున్నా మొత్తం వాణిజ్యం గణాంకాలు చాలా సూక్ష్మమైనవే. యురేసియన్ ఎకనామిక్ యూనియన్‌లో భారత ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ బ్రిటన్, దక్షిణ కొరియా, వంటి ప్రధాన ఆర్థిక దేశాల స్వేచ్ఛా వాణిజ్యంతో సరిపోల్చలేం. అందువల్ల షాంఘై సహకార సదస్సు వినియోగం ఆర్థిక రంగంలో పరిమితమే. ఇది ప్రధానంగా రాజకీయ భద్రతా కూటమిగా కొనసాగుతుంది. ఆ కోణంలో చూసినా భారత్ ఏం పొందగలుగుతుంది? భద్రతాపరంగా చైనా, పాకిస్తాన్ దేశాల నుంచే సవాళ్లను భారత్ ఎదుర్కొంటోంది. ఈ దేశాల సవాళ్లలో ఏదైనా పరిష్కరించడానికి షాంఘై సదస్సు సహకరిస్తుందా? అన్నది ప్రశ్నార్థకం. తూర్పు లద్దాఖ్ సరిహద్దు ప్రతిష్టంభన లేదా ఆపరేషన్ సిందూర్‌లో కానీ చైనా నుంచి భారత్‌కు మద్దతు లేదా సానుభూతి ఏదీ లభించడం లేదు. ప్రస్తుతం భారత్ చైనా సంబంధాలు మళ్లీ పెనవేసుకుంటున్నప్పటికీ భారత్‌కు వ్యతిరేకంగా తమ విధానాలను అనుసరించడమే చైనా, పాకిస్థాన్ లక్షాలుగా గత కొన్నేళ్లుగా కొనసాగుతున్నాయి. షాంఘై సదస్సు నుంచి పహల్గాం ఉగ్రదాడిపై నిరసన ప్రకటన వెలువడినప్పటికీ, అలాంటి సంయుక్త ప్రకటన పాకిస్థాన్ లోని జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై దాడి విషయంలోనూ వెలువడిన విషయం గుర్తుంచుకోవాలి. అందువల్ల పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై సదస్సులో ప్రతీకాత్మక ప్రస్తావన ఒక స్వల్ప ఎత్తుగడ మాత్రమే. ఈ సదస్సు రాజకీయంగా భారీ సంకేతాలు అందించినా, అసలు వాస్తవ విషయాల ప్రస్తావన మాత్రం కంటితుడుపుగా మిగిలాయి. పశ్చిమ దేశాల నుంచి పెట్టుబడులు రాబట్టడం, సాంకేతిక సహకారం పొందడం, వాణిజ్యాభివృద్ధి ఇవే భారతదేశ పరివర్తనకు కీలకం. ఇవి సాధించాలంటే అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా, తూర్పు ఆసియా దేశాలతో సంబంధాలు పెంపొందించుకోవడం తప్పనిసరి. ఈ దేశాలతో షాంఘై సదస్సు సభ్యదేశాలకు పోలిక ఏమాత్రం లేదు. టారిఫ్‌ల అస్తవ్యవస్త ప్రపంచంలో భారత్ ఐరోపా యూనియన్ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య బంధాలను వేగంగా పెంపొందించుకోవడమే ప్రత్యామ్నాయం. అలాగే ఆగ్నేయాసియా, తూర్పు ఆసియా దేశాలతో ఆర్థిక మైత్రీ బంధాలు పటిష్టం కావలసి ఉంది. చైనాపాకిస్థాన్ సంబంధాలు మరింత గాఢంగా బలపడడం, అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యంలో పాకిస్థాన్‌కు చోటు కల్పించడం భారత్‌కు మంచి పరిణామాలు కావు. అయినప్పటికీ అమెరికా నుంచి భారత్ దూరం కావాలనుకోవడం సరైన వ్యూహం కాదు. అలాగే భారత్ ఎదుర్కొంటున భౌగోళిక రాజకీయ, ఆర్థిక సమస్యల విషయంలో షాంఘై సదస్సు ఉపయోగపడుతుందని భావించడం ఎండమావి వంటిది. కానీ షాంఘై సదస్సులో పాల్గొనడానికి చైనా వెళ్లడం ఉత్పాదక ప్రయోజనం కలిగించిందని భారత ప్రధాని మోడీ అభివర్ణిస్తున్నారు. కానీ మోడీ పర్యటన కొన్ని అవకాశాలను కోల్పోయిందన్న వ్యాఖ్యలు వస్తున్నాయి.

# ఎరువులకు ఎందుకీ కరవు?




భూమి మీద మానవుని జీవనం సాగుతో ముడిపడి ఉంది, సాగుకు సారవంతమైన నేలలు కీలక పాత్రపోషిస్తాయి. కావున భూమిపై సాగుకు సారవంతమైన నేలలు ఇంధనం లాటివి. సాధారణంగా ఒక సెంటిమీటర్ సారవంతమైన నేలల తయారీకి వివిధ రకాల వాతావరణ పరిస్థితులలో అనేక వందల సంవత్సరాలు పడుతుంది. మన దేశంలో వివిధ ప్రాంతాలలో వివిధ రకాల నేలలు ఉన్నాయి. భారత వ్యవసాయ పరిశోధన మండలి(ఐసిఏఆర్) ప్రకారం మన దేశంలో ఉండే ముఖ్యమైన నేలలు ఒండ్రు, నలుపు, ఎరుపు, లాటరైట్, శుష్క/ఎడారి, అడవి/పర్వత, పీటీ/చిత్తడి, లవణ/ఆల్కలీన్ లాంటి నేలలు ఉన్నాయి. తెలంగాణలో ఎర్రనేలలు, నల్ల నేలలు, ఒండ్రు నేలలు, లాటరైట్ నేలలు ప్రధానమైనవి. మొక్కలు వృద్ధి చెందడానికి అనేక పోషకాలు అవసరం అందులో నత్రజని (ఎన్), భాస్వరం (పి), పొటాషియం(కె) లు మొక్కల ఎదుగుదలకు ముఖ్యమైన పోషకాలు. అయితే నేటికీ దేశ నేలలలో మొక్కలకు అవసరమైన ప్రధాన పోషకాల లోపం వుంది. నేలల సారవంతాన్ని నిర్ధారించడానికి నేలల ఆరోగ్య పట్టి (ఎస్‌హెచ్‌సి) పథకం కింద సేకరించిన (2015–2019) నేల నమూనాల పరిశీలించగా వెలువడ్డ ఫలితాల ప్రకారం మన దేశ నేలల్లో చాలా రాష్ట్రాల్లో నత్రజని స్థాయి చాలా తక్కువగా ఉంటుంది, భాస్వరం స్థాయి అనేక రాష్ట్రాలలో తక్కువగా లేదా మధ్యస్థంగా ఉంది. పొటాషియం స్థాయి వివిధ రాష్ట్రాల్లో మధ్యస్థంగా ఉంది. సాధారణంగా నేలలు వాటి ఉత్పాదకతలో విభిన్నంగా ఉంటాయి. పెరుగుతున్న దేశ జనాభాకు సరిపడా ఆహారం ఉత్పత్తి చేయాలంటే సాగు దిగుబడి పెరగాలి. అందుకు ఆరోగ్యకరమైన పంటలకు సరిపడా ఎరువులు ముఖ్యం. అయితే, గత కొన్ని సంవత్సరాలనుండి ఎరువుల కొరత గమనిస్తున్నాం. ప్రపంచంలో ఎక్కడ చిన్న ఘర్షణలు జరిగినా దేశ ఎరువుల ఉత్పత్తి, సరఫరాపై ప్రతికూలంగా ప్రభావితమవుతున్నాయి. తెలంగాణలో మళ్లీ ఎరువుల గందరగోళం కొనసాగుతున్నది. ఎరువుల కోసం రైతులు రేయింబగళు వరసలో చెప్పులు, పాసు పుస్తకాలు లేదా స్వయంగా రైతులే మండుటెండలో నిల్చొని పడిగాపులు గాస్తున్నారు. ఇక రాష్ట్రంలో ఎరువుల అమ్మకాల్లో అక్రమాలు కొనసాగుతున్నాయి. రైతుల అవసరాలను ఆసరా చేసుకొని కొందరు డీలర్లు షరతులతో కూడిన యూరియా అమ్మకాలను కొనసాగిస్తున్నారు. యూరియా కొనుగోలు చేస్తున్న రైతులకు గడువు ముగిసిన, నకిలీ పురుగు మందులను అంటగట్టుతున్నారు. మరోవైపు రాయితీ మీద సాగుకై రైతులకు ప్రభుత్వం కేటాయించిన యూరియాను రాజకీయ నాయకులు పారిశ్రామికవేత్తలకు సంబంధించిన రెసిన్ తయారీ, ఫెవికాల్, పశువుల దాణా లాంటి పరిశ్రమలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఎరువుల నియంత్రణ ఉత్తర్వు–1985, ఎరువుల (అక్రమ రవాణా నియంత్రణ) ఉత్తర్వు–1973 ప్రకారం వ్యవసాయేతర ప్రయోజనాల కోసం ఎరువుల మళ్లింపును, నిబంధనలను ఉల్లంఘించి ఎరువులను బ్లాక్ మార్కెటింగ్/ అక్రమ రవాణాలో పాల్గొన్న ఏ వ్యక్తి / ఎరువుల కంపెనీపైనా శిక్షార్హమైన చర్యలు తీసుకోవడానికి ఎఫ్‌సిఓ కింద రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన అధికారం ఉంది. ఎరువుల సరఫరాలో అక్రమాలను అరికట్టడానికి పోలీసుల, వ్యవసాయ అధికారుల సమక్షంలో ఫర్టిలైజర్ ఫ్లయింగ్ స్క్వాడ్ల ద్వారా అక్రమ యూరియా అమ్మకాలు, రవాణా, నిల్వలను కొంతమేరకు అడ్డుకుంటున్నప్పటికీ, ఇంకా ఆశించిన లేదా అవసరమైన స్థాయిలో తనిఖీలు జేరగట్లేదు దానికి తోడు రాజకీయ వత్తిళ్లు వల్ల పూర్తి స్థాయిలో అడ్డుకోలేకపోతున్నారు. దేశంలో ఎరువుల వినియోగం గత కొన్ని సంవత్సరాలనుండి పెరిగింది. దేశంలో ఎరువుల వినియోగం చూసినట్లైతే భారత ఎరువుల సంఘం, ప్రకారం 202324లో ప్రధాన ఎరువుల (ఎన్‌పికె) వినియోగం 30.64 మిలియన్ మెట్రిక్ టన్నులు కాగా, మన దేశంలో ఉత్పత్తి అయిన ఎరువులు సుమారుగా 50.50 మిలియన్ మెట్రిక్ టన్నులతో ప్రపంచంలోనే ఎరువుల వినియోగంలో రెండవ స్థానంలో, ఉత్పత్తిలో మూడవ స్థానంలో కొనసాగుతోంది. 2022– 23 తో పోలిస్తే వినియోగంలో 2.7% పెరుగగా, ఉత్పత్తి కూడా 3% పెరిగింది. అయినప్పటికీ తెలంగాణలో ఎరువుల కొరతతో రైతులు అల్లాడుతున్నారు. మన రాష్ట్రంలో ఎరువులు సరైన సమయంలో అందడంలేదు. అందుకు కేంద్ర ప్రభుత్వం చెప్తున్నా కారణాలు రాష్ట్రంలో రైతులు ఎరువులు ఎక్కువగా వినియోగం చేస్తున్నారని, అది నేలల సారవంతతకు ప్రమాదమని, ప్రపంచంలో కొనసాగుతున్న ఘర్షణలవల్ల కూడా ఎరువుల సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని వివరణ ఇస్తున్నారు. వాస్తవానికి రాష్ట్రంలో ఎరువుల వినియోగం పెరిగిన మాట వాస్తవమే. అయితే, అందుకు ప్రధాన కారణం రాష్ట్రంలో వరిసాగు పెరగడం. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, తెలంగాణ రైతాంగం కష్టం వల్ల 2023–24లో దేశంలో మొత్తం బియ్యం ఉత్పత్తిలో సుమారు 16.87 మిలియన్ టన్నుల బియ్యం ఉత్పత్తి చేసి తెలంగాణ అగ్రగామిగా ఉంది. రాష్ట్ర సాగు, రాష్ట్రం ఏర్పడిన ప్రారంభం నుండి వరి సాగు మొగ్గు చూపించి అందుకనుగుణంగా అధికార రాష్ట్ర ప్రభుత్వాలు సాగు సంక్షేమ పథకాలను రూపొందించబడ్డాయి. అందుకు తగు ఫలితాలు కూడా ఆశించదగ్గ లభించాయి. దానికి నిదర్శనం రాష్ట్ర వరిసాగు విస్తీర్ణం, ఉత్పత్తిలో రెండు కూడా ఉమ్మడి రాష్ట్రంలో కంటే పెరిగాయి. ఈ విధంగా సాగు సస్యశ్యామలంగా సాగుతున్న తెలంగాణ రైతాంగంపై ఎరువుల కొరత, కోతలు భవిష్యత్ సాగుకు భయాందోళనకు గురిచేస్తున్నాయి. దానికి తోడు మరోవైపు సాగు ప్రారంభంలోనే వరిసాగుకు కనీసం మద్దతు ధరలు తెలంగాణ రైతులు ఆశించినంత పెంచకపోవడంతోపాటు అరకొరకు ఎరువులతో రైతులు భయాందోళనకు గురి అవుతున్నారు. దేశంలో ఎరువుల ఉత్పత్తి పెరిగింది. కాని అది రైతులకు సరిపడినంత లేదా సరైన సమయానికి తగినంతకు చేరలేదు. దేశంలో ప్రైవేట్ పెట్టుబడులు సమాచార, సాంకేతికత, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, తయారీ, టెలికమ్యూనికేషన్లు, వినియోగ వస్తువులు, ఆరోగ్య సంరక్షణ రంగాలకే పరిమితమవుతున్నాయి. కానీ నేటికీ ఎరువుల ఉత్పత్తిలో ప్రైవేట్ సంస్థలు పెట్టుబడులు చాలా తక్కువగా వున్నాయి. దేశంలో ఎరువుల ఉత్పత్తిలో ప్రభుత్వ రంగం వాటా దాదాపు 17.43 %, సహకార రంగం వాటా 24.81%, ప్రైవేట్ రంగం వాటా కేవలం 57.77 శాతంగా ఉంది. ఇక ప్రస్తుతం నెలకొన్న ఎరువుల సమస్యలకు మూల కారణాలను పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన దేశంలో ఎరువుల వినియోగం, ఉత్పత్తి, ఎరువుల రాయితీలు, పంటల సాగు విధానం లాంటి అనేక అంశాలతో ముడిపడివున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రధాన ఎరువుల (ఎన్‌పికె) వినియోగం 1950– 51 లో 69.8 వేల టన్నులు మాత్రమే ఉండగా, 2023 –24 నాటికి 30.64 మిలియన్ టన్నులు చేరుకుంది. అయితే వినియోగానికి అనుగుణంగా ఎరువుల ఉత్పత్తి కుడా పెరిగింది. మొత్తం అన్ని రకాల ఎరువుల ఉత్పత్తి 1950 –51లో 201. 6. వేల టన్నుల ఉండగా, 2023 –24 లో 50.50 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరుకుంది. దేశంలో ఎరువుల వినియోగం అధికమవడానికి ప్రధాన కారణాల్లో సాగు వంగడాల్లు కూడా కారణమవుతున్నాయి. దేశంలో హరిత విప్లవం తర్వాత స్వదేశీ సాగు రకాలను స్థానంలో హరిత విప్లవంలో భాగంగా రూపొందించిన సంకర సాగు రకాలు సాగు చెయ్యడం అధికమైంది. ఈ నూతన వంగడాలు మారిన వాతావరణ పరిస్థితులను తట్టుకొని అధిక దిగుబడులు సాధించాలంటే ఎరువుల వినియోగం తప్పనిసరైంది. అదే విధంగా ఎరువులపై రాయితీ ప్రకటించడం వల్ల కూడా ఎరువుల వినియోగం పెరిగింది. ఈ నేపథ్యంలో దేశంలో ఎరువుల వినియోగం తగ్గించేందుకు ప్రభుత్వం అనేక విధాలుగా ప్రయత్నిస్తుంది.అందులో భాగంగానే అధికంగా ఎరువులు వినియోగిస్తున్న రాష్ట్రాలపై ఎరువుల సరఫరాలో కోత పెడుతుంది. ఈ తరుణంలో ప్రస్తుత ఎరువుల గందరగోళాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే రైతుల అవసరాలను రాజకీయాలు చేయకుండా అర్హులైన ప్రతిరైతుకు ఎరువులు అందించాలి. ఉత్పత్తిలో ముందున్న రాష్ట్రాలకు అధికంగా వినియోగిస్తున్నారు అన్న కారణంతో ఎరువుల కోత ఆయా రాష్ట్రాల రైతులను నిరుత్సాహపరిచినట్లే. అక్రమ ఎరువుల సరఫరా, నిల్వను అడ్డుకొని సాగుకై కేటాయించిన ప్రతి ఎరువు బ్యాగ్ రైతుకే చేరేటట్లు చేస్తే ఎరువుల కొరత అనేది ఉండదు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499